

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ f : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

13-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 42 పేజీలు: 10+4 వెల: 6.50



హర్యానా సిఎం ఖట్టర్ రాజీనామా: కొత్త సిఎంగా నాయిబ్ సింగ్ 5లో

బాండ్ల వివరాల జాబితా సుప్రీంకు ఇచ్చిన ఎస్‌బిఐ 7లో



Government of India

మోదీ ప్రభుత్వ గ్యారంటీ

అంటే సులభతర జీవనానికి గ్యారంటీ

మన సంకల్పం వికసిత భారత్

ఉజ్వల యోజనతో 10 కోట్ల వంట గదులకు పొగ నుంచి విముక్తి

మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి




## రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్‌తో

# కాళేశ్వరం విచారణ

**రిటైర్డ్ జడ్జితో కమిటీకి ప్రభుత్వం నిర్ణయం**

**విద్యుత్ ప్రాజెక్టులపై రిటైర్డ్ జడ్జి ఎల్. నరసింహారెడ్డితో విచారణ**





### బిసి, ఎస్సీ, ఎస్టీల కోసం 16 కార్పొరేషన్లు

2008 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల ఉద్యోగాలకు ఓకే

### అర్హులకు రేషన్ కార్డులు మంజూరు

**ఔటర్ చుట్టూ 25 ఎకరాల్లో మహిళా రైతు బజార్లు ఏర్పాటు**

### కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు

### పొంగులేటి, పొన్నం, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి12:** లోక్‌సభ ఎన్నికల సమీపిస్తున్న వేళ మంగళవారం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది.సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్ష తన జరిగిన కేబినెట్‌లో సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కాళేశ్వరం సహా భద్రాద్రి,యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టులపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీలు వేసింది. అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. 2008 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర కేబినెట్‌లో తీసుకున్న పలు కీలకనిర్ణయాల వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాకు వివరించారు. వారు వెల్లడించిన వివరాల మేరకు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పీసీ చంద్రఘోష్ నేతృత్వంలో కాళేశ్వరంతో పాటు నీటిపారుదల శాఖలో జరిగిన అవకతవకలపై విచారణ కమిటీని వేసేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి, యాదాద్రి తదితర విద్యుత్‌ప్రాజెక్టుల అక్రమాలపై విచారణకు నిర్ణయం తీసుకున్న మంత్రివర్గం....

>>2





మంగళవారం హైదరాబాద్‌లో బూత్‌స్థాయి అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# మళ్లీ మోడీయే

**400 ఎంపి సీట్లు కానుకగా ఇద్దాం**

**కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లిస్ ఒక్కటే..**

**కాంగ్రెస్ పాలన కుంభకోణాలమయం**

### బూత్‌స్థాయి అధ్యక్షుల విజయసంకల్ప సమ్మేళనంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**హైదరాబాద్, మార్చి 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలన అంతా కుంభకోణాలమయమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లీస్‌లు వారసత్వపార్టీలంటూ దూయబట్టారు. మంగళవారం ఎల్‌బి స్టేడియంలో బిజెపి బూత్ స్థాయి అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉత్తేజపరిస్తూ ప్రసంగాన్ని కొనసాగించారు. తెలంగాణ ప్రజల ఉత్సాహం చూస్తుంటే మోడి మూడోసారి ప్రధాని కావడం ఖాయమని అని పిస్తుందన్నారు. మోడిని మూడోసారి ప్రధానిని చేద్దామా.. 400 ఎంపి సీట్లను

>>2

## కోటి మంది మహిళలు

# కోటీశ్వరులు

ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామం పక్కన వంద స్టాల్స్

పది లక్షల మంది మహిళలతో హైదరాబాద్‌లో కవాతు

**మోడీతో కెసిఆర్ చీకటి ఒప్పందాలు, వారికి ఎందుకు ఓటేయాలి?**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతా అనే వాళ్లకు వాతలు పెట్టండి**

### మహాలక్ష్మి-స్వశక్తి మహిళా సదస్సులో సిఎం రేవంత్



మహాలక్ష్మి-స్వశక్తి మహిళా సదస్సులో మాట్లాడుతున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి12:** రానున్న అయిదేళ్లలో రాష్ట్రంలో కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయించే బాధ్యత తాను తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల్లో 63 లక్షల మంది మహిళలు ఉన్నారని, ఆ సంఖ్యను కోటికి పెంచి వారందరినీ కోటీశ్వరులను చేస్తామని ఆయన తెలిపారు. పరేడ్‌గ్రౌండ్స్‌లో లక్ష మంది మహిళల సమక్షంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన మహాలక్ష్మి-స్వశక్తి మహిళా సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేస్తే తెలంగాణ బంగారు తెలంగాణ,ధనిక తెలంగాణ,అభివృద్ధి చెందిన తెలంగాణ అవుతుందని పేర్కొన్నారు. మహిళలు తమ పిల్లలను

>>2

## కోదండరాం, అమీర్ అలీఖాన్ పేర్లు మళ్లీ

# ఖరారు

**రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి12:** ఎమ్మెల్సీలుగా కోదండరాం,అమీర్ అలీఖాన్ పేర్లను ఖరారు చేస్తూ తెలంగాణ కేబినెట్ మంగళవారం తీర్మానం చేసింది. హైకోర్టు ఆదేశాలతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల అభ్యర్థుల పేర్లను మరోసారి తీర్మానం చేసింది. ఈ రెండు పేరన్లను తిరిగి గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నారు. కాగా, కోదండరామ్‌కు కేబినెట్‌లో చోటు దక్కవచ్చునని ప్రచారం సాగుతోంది. ఇటీవల గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో రేవంత్ ప్రభుత్వానికి చుక్కెదురైంది. అంతకు ముందు ప్రభుత్వం సిఫార్సు చేసిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పేర్లను తిరస్కరించే అధికారం గవర్నర్‌కు లేదని అభ్యంతరం ఉంటే రాష్ట్ర మంత్రివర్గానికి తిప్పి పంపాలని పేర్కొంది. ఈ క్రమంలో మళ్లీ కొత్తగా ఎమ్మెల్సీ నియామకం చేపట్టాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలను ఖరారు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.



మంగళవారం కరీంనగర్ బిఆర్ఎస్ కదనభేరి సభలో అభివాదం చేస్తున్న మాజీ సిఎం కెసిఆర్

## గులాబీ జెండా

# తెలంగాణకు రక్ష

### రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు బిఆర్ఎస్

### కేంద్రాన్ని, రాష్ట్రాన్ని ప్రశ్నించేది బిఆర్ఎస్సే

**తమాషాకి ప్రజలు ఓట్లు వేయొద్దు**

**మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండె చప్పుడు బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసీఆర్) స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు తమాషాకి ఓట్లు వెయ్యదని, రాష్ట్రాన్ని అదోగతి పాలు చెయ్యదని కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నత వరకు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని కేసీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీ మైదానంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ

>>7





ప్రోడక్ట్ యొక్క ముఖ్యమైన ప్రత్యేకతలు

- పాలసీ కాల వ్యవధి మొత్తానికి ఆకర్షణీయమైన గ్యారంటీడ్ ఎడిషన్.
- పాలసీ మెచ్యూరిటీ వయస్సు - 18 నుండి 25 ఏళ్ళ మధ్యలో.
- సింగిల్ /లిమిటెడ్ ప్రీమియం చెల్లింపులను ఎంచుకునే అవకాశం.

ఆన్‌లైన్‌లో కూడా ఈ ప్లాన్ అమ్మకం అందుబాటులో ఉంటుంది.

నాన్-లింక్డ్, నాన్- పార్టిసిపేటింగ్, ఇండివిజువల్, సేవింగ్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్.

LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా

LIC/R1/2023-24/25/TEL

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి/సందర్శించండి 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి. మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి

మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512



పోక్రాన్‌లో మంగళవారం నిర్వహించిన 'భారత్ శక్తి' కార్యక్రమంలో ఆర్మీ విన్యాసాలను వీక్షిస్తున్న ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్



'భారత్ శక్తి' కార్యక్రమంలో రక్షణదళాలు నిర్వహించిన బాంబు విస్ఫోటం దృశ్యం

# మహిళలు కోటీశ్వరులు

>> డాక్టర్లు, లాయర్లు, ఐఏఎస్, ఐపిఎస్‌లను చేసుకోగలరని సిఎం అన్నారు. సదస్సులో స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళల ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి, అక్కచెల్లెళ్లతో మాట్లిడిన తర్వాత ఆయా ఉత్పత్తులపై సరైన మార్కెటింగ్ సదుపాయం లేదనే విషయం స్పష్టమైందన్నారు. అందుకే ఎస్‌హెచ్‌జీల ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామం పక్కన రానున్న నెల రోజుల్లో వంద దుకాణాలు(స్టాల్స్) కట్టించి ఇస్తామని సిఎం హామీ ఇచ్చారు. అక్కడ విక్రయాలతో సంఘాల ఉత్పత్తులు టాటా, బిర్లాలు, ఆదానీలు, అంబానీల ఉత్పత్తులతో పోటీపడేలా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం జరుపుకునే అవకాశం కలుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఇందిరాగాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ అని, తాము ఓ మహిళ నాయకత్వంలో పనిచేయడానికి గర్విస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ కోసం యువకులు బలిదానం చేసుకుంటే, కుటుంబ సభ్యులను కోల్పోతే బాధ ఎలా ఉంటుందో అనుభవించిన సోనియాగాంధీ వాటిని ఆపేందుకు ఆంధ్రప్రదేశ్‌లో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారం కోల్పోతుందని తెలిసినా తెలంగాణ ఇచ్చారని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబర్ 17న సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామని, ఇప్పటికే 24 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని ఆయన తెలిపారు. సోనియాగాంధీ ఇచ్చిన హామీ మేరకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, కెసిఆర్ రాజీవ్ ఆరోగ్యశ్రీని గాలికి వదిలేస్తే తాము అధికారంలోకి రాగానే దానిని పునరుద్ధరించి దాని పరిమితిని రూ.10లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో కెసిఆర్ పదేళ్ల ప్రజలను మోసం చేశారని, తాము రాష్ట్రంలో పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు.

ఆడబిడ్డల అండతోనే అధికారంలోకి వచ్చామని, ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాము ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేశామని సిఎం అన్నారు. మీకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వాలా? వద్దా? చెప్పాలని సిఎం మహిళలను సభా ముఖంగా కోరగా, ఇవ్వాలని మహిళలు అన్నారు. తాము ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామంటుంటే కెసిఆర్,. కెటిఆర్, హరీశ్‌రావు.... రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని, తాను ఏవైనా వాళ్ల దోచుకున్న సొమ్ములో వాటా అడిగానా? జన్వాడ ఫాంహౌస్‌లో భూమి కోరానా? అని ప్రశ్నించారు. కెసిఆర్ తన మంత్రివర్గంలో మహిళలకు చోటు ఇవ్వలేదని, తాము ఇద్దరు మహిళలకు చోటు ఇచ్చి గౌరవించామని రేవంత్ తెలిపారు. కెసిఆర్ హయాంలో బతుకమ్మ ఆడాలన్నా ఆయన బిడ్డ కవితనే ఆడాలని, ఎంపీ కావాలన్నా, ఆమె ఓడిపోయిన తర్వాత ఎమ్మెల్సీ కావాలన్నా కవితనే కావాలన్నారు. ఆయనకు ఆయన బిడ్డపై ప్రేమ ఉన్నట్లే... తనకు తన అక్కాచెల్లెళ్లయిన రాష్ట్ర మహిళలపై ఉందని సిఎం రేవంత్ అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రస్తుతం లక్ష మంది సదస్సు పెట్టామని, రానున్న రోజుల్లో పది లక్షల మంది మహిళలతో హైదరాబాద్‌లో కవాతు చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతామనే వారికి వాతలు పెట్టాలని మహిళలకు పిలుపునిస్తూ వారికి గుణపాఠం చెబుతామని సిఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన అమిత్‌షా మరోసారి నరేంద్రమోడీని ప్రధానమంత్రిని చేయాలనంటున్నారని, పదేళ్లుగా ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్రమోడీ ఏం చేశారని సిఎం ప్రశ్నించారు. కనీస మద్దతు ధర అడిగిన రైతులపై తుపాకీ తూటాలు పేల్చారని, ఏడాదికి కోటీ ఉద్యోగాలు ఇస్తామని ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదని పేర్కొన్నారు. నరేంద్రమోడీతో కెసిఆర్ చీకటి ఒప్పందాలు చేసుకున్నారని, అందుకే బిజెపి ప్రకటించిన 9 సీట్లలో కెసిఆర్ అభ్యర్థులను ప్రకటించలేదని, కెసిఆర్ ప్రకటించిన నాలుగు సీట్లలో బిజెపి అభ్యర్థులను ప్రకటించలేదని సిఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 17 సీట్లలో 14 సీట్లను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతామనే వారు మీ ఇళ్ల వద్దకు వస్తే వారికి వాతలు పెట్టాలని మహిళలకు సిఎం రేవంత్ సూచించారు.

స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళల ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తుల స్టాళ్లను సిఎం రేవంత్‌రెడ్డి సదస్సుకు ముందు పరిశీలించారు. ఆయా సంఘాలు చేసిన ఉత్పత్తులను పరిశీలించి, ముడి సరుకుల సేకరణ, తయారీ, మార్కెటింగ్ అంశాల వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. రూ.లక్ష కోట్ల రుణాల అనుసంధానం, మహిళా శక్తి మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి విజన్ డాక్యుమెంట్‌ను సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సహచరులతో కలిసి ఆవిష్కరించారు. వచ్చే అయిదేళ్లలో మహిళలకు బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలను అనుసంధానించడం, సంఘాలకు వడ్డీలేని రుణాలు పునరుద్ధరించడం, సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, సంఘాలకు శిక్షణ, సంఘాల సభ్యులకురుణ బీమా, పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సంఘాలతో నిర్వహణ వంటి అంశాలు విజన్ డాక్యుమెంట్‌లో ఉన్నాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:12/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 612984
2nd Prize Rs.7000/- 85217
3rd Prize Rs.3500/-
22120 23344 34545 38477 46439
49660 81765 89606 95133 95163
4th Prize Rs.200/-
0096 2697 4229 4825 5362 6473 6856
7016 7899 9047
5th Prize Rs.100/-
0166 2093 2630 2814 3199 3364 3820
4445 6825 7440
6th Prize Rs.50/-
0062 1244 2382 3613 5624 7218 9130
0102 1273 2400 3707 5671 7223 9180
0187 1379 2516 3766 5701 7238 9511
0190 1417 2600 3784 5869 7506 9742
0263 1431 2649 3900 6227 7660 9820
0444 1469 2749 4128 6354 7732 9826
0463 1562 2867 4199 6377 7733 9857
0741 1614 2965 4324 6563 7824 9863
0781 1902 3001 4631 6759 8328 9934
0789 1959 3004 4852 6773 8334 9954
0877 2019 3032 4854 6905 8446
0976 2039 3209 5222 7008 8719
1078 2052 3341 5390 7048 8726
1098 2055 3377 5428 7100 8794
1194 2251 3400 5518 7177 9009

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 434147
2nd Prize Rs.7000/- 12140
3rd Prize Rs.3500/-
17108 17896 41389 47508 55245
67917 75762 76256 77638 97116
4th Prize Rs.200/-
1791 2901 2903 2995 3486 4432 4654
6473 6896 7021
5th Prize Rs.100/-
0126 0896 1173 1924 3584 4799 5545
5708 7197 9061
6th Prize Rs.50/-
0016 2343 3594 5121 6058 7478 9343
0061 2786 3625 5349 6087 7818 9443
0070 2801 3861 5472 6145 7981 9489
0274 2884 3873 5634 6398 8046 9517
0306 2921 4042 5658 6505 8067 9577
0352 3018 4182 5730 6512 8101 9651
0542 3081 4261 5736 6541 8208 9690
0807 3123 4265 5763 6672 8213 9736
0965 3169 4388 5835 6785 8442 9844
1322 3206 4499 5851 6835 8561 9947
1809 3312 4553 5897 7136 8657
1881 3354 4596 5941 7149 8706
2133 3416 4615 5955 7289 8871
2200 3543 4667 6048 7430 8885
2276 3558 4904 6053 7473 9022

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:12/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 186755
2nd Prize Rs.7000/- 06008
3rd Prize Rs.3500/-
04114 06750 16506 36011 43251
44057 50140 64848 69866 79343
4th Prize Rs.200/-
0338 1607 1619 6292 7400 7582 7713
8033 8635 9454
5th Prize Rs.100/-
0116 0888 2094 5692 5824 6465 6918
7839 9053 9913
6th Prize Rs.50/-
0114 2136 3574 5311 6763 8119 9485
0142 2180 3658 5323 7031 8184 9579
0154 2306 3848 5396 7117 8306 9613
0360 2393 4116 5469 7188 8316 9643
0394 2431 4393 5546 7258 8537 9645
0466 2563 4413 5708 7290 8751 9646
0744 2588 4553 5769 7342 8767 9685
0861 2617 4566 5818 7386 8851 9817
0873 2695 4576 5850 7406 9007 9868
0928 2871 4698 5881 7472 9033 9951
0979 2872 4759 5997 7699 9117
0984 2904 4898 6103 7722 9233
1046 3025 4947 6296 7892 9293
1136 3126 5162 6441 7958 9379
1849 3305 5206 6645 7984 9467

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 541233
2nd Prize Rs.7000/- 78569
3rd Prize Rs.3500/-
13576 14878 15959 21650 36205
42816 49425 55479 88664 96935
4th Prize Rs.200/-
0729 2005 3127 4765 5252 5637 5957
7179 8521 9048
5th Prize Rs.100/-
0382 2467 2534 3453 4387 5116 7499
8973 9421 9713
6th Prize Rs.50/-
0007 1807 3267 4529 5978 7637 8660
0119 1828 3354 4839 6167 7709 8947
0136 1940 3494 4944 6192 7758 9021
0370 2104 3560 4970 6273 7889 9093
0374 2117 3562 5086 6319 7905 9436
0647 2126 3681 5138 6541 8045 9624
0738 2157 3703 5165 6563 8146 9672
0750 2575 3849 5346 6609 8220 9745
1061 2626 3955 5401 6710 8312 9749
1075 2967 4058 5467 6738 8313 9790
1436 2991 4252 5611 7051 8386
1443 3020 4430 5670 7069 8397
1674 3105 4458 5671 7498 8460
1747 3191 4477 5842 7510 8470
1773 3239 4493 5877 7525 8477

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:12/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 264349
2nd Prize Rs.7000/- 79859
3rd Prize Rs.3500/-
10592 19853 37956 53874 55534
59314 63454 69144 80838 85125
4th Prize Rs.200/-
2176 2262 2564 5921 6116 6213 6704
6735 7008 8619
5th Prize Rs.100/-
0817 1428 1957 2724 3479 4086 4150
4525 7433 9699
6th Prize Rs.50/-
0020 1829 3565 5063 5773 7132 8857
0133 1839 3648 5093 5944 7143 8861
0292 1877 3696 5103 5965 7486 8921
0443 1929 3966 5129 6148 7504 9026
0450 2073 4014 5235 6163 7576 9069
0539 2254 4050 5249 6438 7589 9166
0598 2404 4066 5384 6577 8066 9257
0643 2518 4182 5389 6614 8115 9567
0647 2706 4347 5483 6691 8136 9587
0681 2725 4474 5599 6800 8143 9750
0881 2944 4617 5612 6803 8353
0932 3019 4649 5613 6846 8431
1058 3366 4764 5632 7023 8502
1374 3430 4946 5654 7049 8545
1766 3491 5019 5770 7083 8593

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 725915
2nd Prize Rs.7000/- 33348
3rd Prize Rs.3500/-
02328 17094 24980 25907 40646
46412 59775 60558 73783 74742
4th Prize Rs.200/-
0737 1085 1306 3320 4046 5628 7809
7834 8428 9389
5th Prize Rs.100/-
0229 1337 1573 1843 3263 3588 4860
6584 7612 7893
6th Prize Rs.50/-
0158 1830 3023 4925 5651 7445 9083
0246 1847 3038 4937 5662 7628 9300
0353 1858 3063 4975 5726 7861 9324
0402 1862 3132 4996 6199 7970 9537
0409 2030 3212 5066 6559 8012 9581
0532 2065 3329 5109 6619 8195 9691
0650 2076 3383 5110 6650 8285 9781
1043 2288 3406 5159 6663 8375 9796
1078 2319 3577 5189 6725 8491 9938
1272 2348 3596 5302 6919 8515 9967
1454 2515 3610 5329 6987 8707
1535 2613 3936 5444 7010 8890
1574 2687 3971 5450 7092 8951
1738 2703 4718 5553 7196 8968
1817 2979 4793 5642 7338 9050

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:12/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 356169
2nd Prize Rs.7000/- 98316
3rd Prize Rs.3500/-
01141 02216 27884 61813 62085
62481 72037 81815 84132 86287
4th Prize Rs.200/-
1531 2261 2845 2976 3019 3488 4369
6934 7664 8716
5th Prize Rs.100/-
0000 0322 1723 3614 4358 5289 6501
6626 7354 7784
6th Prize Rs.50/-
0062 1424 2753 3921 5045 6532 8865
0231 1465 2909 3983 5292 6916 8959
0264 1504 2918 4000 5394 7045 9042
0384 1518 2956 4026 5479 7400 9297
0395 1525 3220 4098 5520 7407 9386
0422 1981 3524 4223 5538 7452 9467
0777 2076 3671 4254 5596 7666 9606
0881 2094 3692 4341 5845 7679 9661
0999 2130 3738 4520 5995 7836 9668
1050 2200 3749 4521 5999 7845 9882
1126 2276 3803 4614 6001 8121
1247 2346 3842 4657 6103 8604
1331 2348 3878 4727 6207 8676
1341 2701 3879 4809 6460 8805
1364 2734 3895 4845 6500 8854

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 625709
2nd Prize Rs.7000/- 73841
3rd Prize Rs.3500/-
06878 08179 10348 13544 14514
35016 59229 61918 91525 92210
4th Prize Rs.200/-
0855 0971 2073 3043 4458 5497 5621
5957 6845 8957
5th Prize Rs.100/-
1239 3087 3116 7061 7217 7867 8137
8172 8879 9396
6th Prize Rs.50/-
0136 2434 3487 5653 7231 8648 9561
0164 2543 3617 5721 7268 8691 9570
0186 2574 3705 5726 7437 8727 9766
0216 2716 4221 5902 7487 8760 9835
0227 2863 4332 6005 7497 9112 9885
0458 2897 4375 6073 7528 9121 9926
0598 2916 4441 6128 7720 9136 9953
0653 2973 4583 6273 7768 9245 9956
0761 2992 4587 6421 7782 9247 9978
1005 3060 4606 6507 7828 9249 9992
1039 3086 4617 6746 7964 9263
1164 3167 4685 6813 7965 9339
1245 3172 5069 6841 8243 9386
1425 3441 5612 7091 8423 9395
2046 3468 5639 7183 8601 9451

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:12/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 725788
2nd Prize Rs.7000/- 65830
3rd Prize Rs.3500/-
01693 07063 18781 22501 30342
52829 66710 94330 95286 95529
4th Prize Rs.200/-
0468 0572 0739 0765 1940 3599 5993
6396 8757 8893
5th Prize Rs.100/-
0581 1072 1783 2223 2331 3388 4928
6080 7065 9553
6th Prize Rs.50/-
0155 1501 2843 4724 5845 7659 9178
0188 1521 2945 4803 5910 7707 9330
0228 1537 3132 4854 6188 7788 9390
0245 1651 3182 4879 6336 7792 9401
0271 1748 3375 4925 6590 8040 9559
0619 1985 3387 4943 6649 8068 9653
0648 2028 3590 4958 6732 8144 9690
0714 2059 3689 5262 6816 8246 9712
0749 2110 3894 5296 6991 8366 9775
1019 2136 4104 5311 7025 8736 9898
1045 2300 4179 5331 7038 8747
1199 2391 4398 5357 7124 8760
1227 2466 4616 5468 7274 8826
1261 2534 4671 5579 7352 8931
1340 2673 4708 5795 7620 9174

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 434647
2nd Prize Rs.7000/- 53708
3rd Prize Rs.3500/-
24788 31374 45124 48713 65278
69014 73666 77159 85549 88231
4th Prize Rs.200/-
0481 4170 5734 6010 6690 6917 7296
7551 8800 8834
5th Prize Rs.100/-
0291 0994 1259 3072 3774 4452 7114
8774 8840 8938
6th Prize Rs.50/-
0002 1727 3153 4426 6342 7575 9294
0180 1858 3237 4498 6418 7669 9502
0252 1863 3290 4642 6546 7900 9568
0470 1915 3352 4643 6556 7952 9571
0476 2272 3473 4799 6717 8025 9580
0667 2293 3482 4887 7030 8093 9591
1049 2451 3730 4941 7040 8264 9746
1078 2461 3780 4996 7044 8279 9768
1080 2527 3784 5083 7062 8306 9815
1094 2577 3802 5166 7098 8412 9941
1174 2590 3925 5200 7140 8602
1192 2785 4142 5389 7269 8767
1247 2815 4199 5500 7282 8788
1386 2859 4227 5596 7437 9164
1431 3152 4388 5667 7520 9242

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:12/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 948282
2nd Prize Rs.7000/- 83870
3rd Prize Rs.3500/-
15464 26823 37129 37651 48820
59582 61534 72592 83218 94555
4th Prize Rs.200/-
2456 3928 5159 5214 5319 6758 6770
6927 9319 9385
5th Prize Rs.100/-
0874 0898 1873 2715 3186 5824 5960
7002 8178 8221
6th Prize Rs.50/-
0021 1291 3246 5201 5975 7189 8913
0047 1440 3264 5227 6046 7355 9121
0053 1650 3276 5229 6054 7390 9398
0069 1932 3404 5311 6154 7672 9470
0168 1984 3890 5410 6172 7790 9489
0197 2294 3990 5484 6218 7816 9679
0271 2302 4188 5505 6510 7859 9704
0339 2481 4201 5541 6551 7984 9714
0618 2517 4308 5589 6755 8073 9773
0641 2677 4396 5622 6871 8409 9850
0719 2702 4421 5707 6931 8481
0725 2704 4470 5714 7047 8548
1039 2983 4700 5797 7060 8551
1120 2989 4805 5815 7102 8583
1162 3128 5186 5955 7164 8741

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 647895
2nd Prize Rs.7000/- 58678
3rd Prize Rs.3500/-
14603 25848 36570 47541 58234
69971 71170 82889 93612 93772
4th Prize Rs.200/-
0496 0838 0953 1601 3694 3724 4099
7233 8120 8960
5th Prize Rs.100/-
0333 3061 3783 4118 4367 6560 7281
7846 7978 9708
6th Prize Rs.50/-
0070 1275 3190 4728 5766 7461 8860
0140 1277 3247 4810 5839 7520 8917
0271 1292 3443 4978 6157 7615 9016
0306 1405 3552 5095 6187 7851 9070
0390 1452 3571 5108 6536 7875 9127
0427 1768 3637 5138 6829 8002 9170
0517 1774 3722 5297 7157 8134 9352
0817 1912 3896 5317 7169 8240 9428
0894 2065 3993 5408 7174 8298 9941
0905 2081 4098 5410 7188 8507 9969
0908 2296 4160 5418 7244 8523
0997 2377 4168 5563 7324 8604
1150 2381 4180 5603 7355 8779
1166 2635 4242 5615 7405 8783
1191 3020 4325 5703 7426 8830

# మళ్లీ మోడీయే

>> ఆయనకు కానుకగా ఇద్దామా అంటూ పార్టీ శ్రేణుల ఉత్సాహపరుస్తూ మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడికి వెళ్లినా మోడి నామస్మరణే అన్నారు. మజ్లీస్ అజెండాతోనే కాంగ్రెస్, బిఆర్ఎస్ పనిచేస్తున్నాయన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మజ్లీస్ అంటే భయపడుతుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లీస్‌లు మూడు వారసత్వ పార్టీలే అన్నారు. అవి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. ఓబిసిల గురించి ఆ మూడు పార్టీలు ఎప్పుడైనా ఆలోచించాయా? అంటూ ప్రశ్నించారు. కేవలం వారు వారసుల సంక్షేమం గురించి మాత్రమే ఆలోచిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలన అంతా కుంభకోణాల మయం అన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపికి 12 ఎంపి సీట్లు తగ్గకుండా ఇవ్వాలన్నారు. మోడి ప్రభుత్వం రైతుల ఖాతాలో యేడాదికి రూ.6000 చొప్పున వేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలలో దేశమంతటా ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీటిని అందిస్తామన్నారు. ఇప్పటికే 14కోట్ల ఇళ్లకు మంచినీటి నల్లా కనెక్షన్ ఇచ్చాం, పదేళ్లలో యుపిఏ పాలనలో తెలంగాణాకు రూ.1.17లక్షల కోట్లు మాత్రమే వచ్చాయన్నారు. మోడి పాలనలో ఇప్పటికే రూ.5లక్షల కోట్లు వచ్చాయన్నారు. బిజెపి ఎప్పుడు ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదన్నారు.

కాంగ్రెస్ చేసిన స్కాంల లిస్టు పంపిస్తానని, అవినీతి జరిగిందా లేదా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఒక్క అవినీతి ఆరోపణలు లేని దేశంలో ఏకైక ప్రధాని మోడి అన్నారు. సిఎంగా చేసినప్పుడు మోడిపై అవినీతి ఆరోపణలు లేవన్నారు. పేదరిక నిర్మూలనకు కాంగ్రెస్ ఏమీ చేయలేదన్నారు. తెలంగాణ అభివృద్ధి మోడి సర్కారుతో సాధ్యం అయిందన్నారు. సోనియగాంధీకి రాహుల్‌గాంధీని పిఎం చేయాలని, కెసిఆర్‌కు, కెటిఆర్‌ను సిఎం చేయాలన్నది లక్ష్యంఅన్నారు. దేశంలో బిజెపి తప్ప అన్ని పార్టీలు కుటుంబాల కోసమే అన్నారు. మోడి సర్కార్ మాత్రం భారత కుటుంబం కోసం అన్నారు. ప్రపంచ దేశాల్లో మోడికి తక్కుతున్న అపూర్వ స్వాగతం మోడిది కాదని, యావత్ భారత్ ప్రజలకు దక్కుతున్న గౌరవం అన్నారు. 2047 నాటికి ప్రపంచంలో భారత్‌ను మూడో అగ్రదేశంగా నిలపడమే మోడి లక్ష్యం అన్నారు.

**బిఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు దోపిడి పార్టీలే, కుటుంబ పార్టీలే: కిషన్‌రెడ్డి**

బిఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు రెండు దోపిడి పార్టీలు అని, కుటుంబ పార్టీలు అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎల్‌బి స్టేడియంలో విజయ సంకల్ప సమ్మేళనంలో మాట్లాడారు. ప్రతి పోలింగ్ బూతు స్థాయిలో ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. అందుకే తెలంగాణలోని పోలింగ్ బూతు అధ్యక్షులను కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేరుగా కలిశారన్నారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో బిజెపి నేతృత్వంలో 400 సీట్లతో మూడోసారి నరేంద్రమోడి హ్యాట్రిక్ విజయం సాధించి, ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారన్నారు. మన అందరి ఏజెండా ఒక్కటే, తెలంగాణలో అత్యధిక ఎంపి స్థానాలు బిజెపి గెలువాలన్నారు. కేంద్రంలో ఏర్పడే ప్రభుత్వంలో తెలంగాణ నుంచి అత్యధిక సీట్లలో పార్లమెంటు సభ్యులను గెలిపించి ప్రజల ఆశీస్సులతో పార్లమెంటుకు పంపాలన్నారు. నరేంద్రమోడి నాయకత్వంలో దేశంలో అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. తెలంగాణలో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని, హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఓవైసిని ఓడించాలన్నారు. హైదరాబాద్‌లోని పేద ప్రజలంతా మజ్లీస్ పార్టీ పీడ విరుగుడు కావాలని భావిస్తున్నారన్నారు. దేశంలో సిటిజన్ షిప్ అమండ్‌మెంట్ చట్టం అమలవుతోందని, ఇది మోడి గ్యారెంటీ అన్నారు. ఈ చట్టం ఏ మతానికి వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. సిఏఏపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని తిప్పికొట్టాలన్నారు. జరిగేది ధర్మయుద్ధం, ఆ ధర్మయుద్ధానికి మనందరం సిద్ధంగా ఉండాలన్నారు.

**శ్రీరాముడి వారసుడే మా ప్రధాని అభ్యర్థి: బండి సంజయ్‌కుమార్**

శ్రీరాముడి వారసుడే మా ప్రధాని అభ్యర్థి అని ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థి ఎవరో ఇప్పటికీ చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. వంద రోజులు దాటిన తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చుక్కలు కనిపిస్తాయన్నారు. ఆరు గ్యారంటీలకు అమలు చేయాలని, రూ.5లక్షల కోట్ల బడ్జెట్ కావాలన్నారు. రేషన్‌కార్డు నిబంధనపెట్టి లబ్దిదారులకుకోత పెడుతున్నారన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడటం లేదన్నారు.

# కాళేశ్వరం విచారణ

>> రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి నేతృత్వంలో విచారణ చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఆయన కమిటీని నియామకం చేసింది. ఈ రెండు కమిటీలు 100 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని కేబినెట్ సూచించింది. ఆనాడు చత్తీస్‌గఢ్‌లో 1000 మెగావాట్ల పవర్‌ను నామినేట్ సిస్టమ్‌తో కొని, దళారులకు ధారాదత్తం చేశారో దానిపై విచారణకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. చత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోళ్ల అంశంపైనా కూడా జస్టిస్ నరసింహారెడ్డి కమిటీ విచారణ జరపాలని కేబినెట్ నిర్ణయించింది. కాగా, కొత్త తెల్లరేషన్ కార్డుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆరోగ్యశ్రీకి రేషన్ కార్డుకు ఎలాంటి సంబంధం లేదని కేబినెట్ స్పష్టం చేసింది. ఇక నుంచి రేషన్‌కార్డు పూర్తిగా నిత్యావసర సరకులకు మాత్రమే ఉపయోగపడుతుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. మొదట విడతగా 4లక్షల 56వేల ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు కేటాయించేందుకు ఆర్థిక శాఖను ఆదేశించింది. ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించనుంది. గ్రామ సభల్లోనే లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. ఓఆర్ఆర్ చుట్టూ జిల్లాల వారీగా స్వయం సహాయక సంఘాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఓఆర్ఆర్ చుట్టూ జిల్లాల వారీగా 25 నుంచి 30 ఎకరాల్లో వసతులు(కాంప్లెక్స్) ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు అమ్ముకునే సౌకర్యం కల్పించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మహిళా సాధికారితలో భాగంగా మహిళల కోసం ఔటర్ రింగ్ రోడ్డు చుటూ మహిళా రైతు బజార్లు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళలే రైతు బజార్లు నిర్వహిస్తారు. వచ్చే ఐదేళ్లలో స్వయం సహాయ సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసేందుకు 15 అంశాలతో కూడిన మహిళా శక్తి ప్రత్యేక పథకం ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

ఈబీసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సహా 16కార్పొరేషన్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముదిరాజ్ కార్పొరేషన్, యాదవ, కురుమ కార్పొరేషన్, మున్నూరుకాపు కార్పొరేషన్, పద్మశాలి కార్పొరేషన్, పెరిక(పురగిరి క్షత్రియ) కార్పొరేషన్, లింగాయత్ కార్పొరేషన్, మేరా కార్పొరేషన్, గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల(ఈబీసీ)ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆర్యవైశ్య కార్పొరేషన్, రెడ్డి కార్పొరేషన్, మాదిగ, మాదిగ ఉపకులాల కార్పొరేషన్, మాల, మాల ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇదే సమయంలో మూడు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొమురం భీమ్ ఆదివాసీ కార్పొరేషన్, సంత్ సేవాలాల్ లంబాడి కార్పొరేషన్‌తో పాటు ఏకలవ్య, బంజారా ఆదివాసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్లుఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కార్పొరేషన్ల ఏర్పాటుకు విధి విధానాలను రెండు రోజుల్లో ఖరారు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. 2008 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించిన మంత్రివర్గం, మినిమం టైం స్కేల్‌తో 2008 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధమైంది. వచ్చే రెండు, మూడు రోజుల్లో 93శాతం రైతుబంధు రైతుల ఖాతాల్లో వేయడం పూర్తి చేయాలని మంత్రివర్గం స్పష్టం చేసింది. వేసవిలో తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కేబినెట్ ఆదేశించింది.

## కాంగ్రెస్‌లోకి గుత్తాసుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి

### సిఎం రేవంత్‌రెడ్డి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డితో భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి12:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం మధ్యాహ్నం వేం నరేందర్‌రెడ్డిని ఆయన కలిశారు. గుత్తా అమిత్‌రెడ్డి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరఫున నల్లగొండ లోక్‌సభ లేదా భువనగిరి లోక్‌సభ నుంచి పోటీ చేయాలని భావించారు. కానీ తర్వాత బిఆర్ఎస్ నుంచి పోటీ చేయడంపై వెనక్కి తగ్గారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైనట్లు ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి భువనగిరి టిక్కెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

## భారత్‌శక్తి విన్యాసాలు ఆత్మనిర్భర్ భారత్‌కు నిదర్శనం

### జైసల్మేర్‌లో ప్రధాని మోడీ

**జైసల్మేర్,(రాజస్థాన్), మార్చి 12:** పోఖ్రాన్‌లో భారత్ నిర్వహించిన అణుపరీక్షలు ఆత్మనిర్భర్ భారత్‌కు నిదర్శనమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. గగనతలంలో యుద్ధవిమానాల గర్జనలు, భారత్ శక్తి విన్యాసాల్లో కనిపిస్తున్న వివిధ శకటాలు కూడా ఆత్మనిర్భర్‌భారత్, మేడ్‌ఇన్ ఇండియా కార్యాచరణలకు నిదర్శనంగా నిలుస్తాయని, రక్షణరంగ పరంగా ప్రపంచంలోని ఏదేశం కూడా భారత్‌కు సాటిరాదని ప్రధాని అన్నారు. రక్షణరంగంలో కూడా భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోందన్నారు. సుమారు 50 నిమిషాలపాటు సాగిన వివిధ రక్షణరంగ సామగ్రి భారత్ స్వయంచోదక శక్తికి నిదర్శనంగా నిలిచింది. ఎల్‌సిఎ తేజాస్, ఎఎల్‌హెచ్ ఎంకె-5, యుద్ధట్యాంకు అర్జున్, కె-9, వజ్రా, ధుష్, షారంగ్, ఆర్టిలరీ గన్ వ్యవస్థలన్నింటినీ ఇక్కడ విన్యాసాల్లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కూడా పాల్గొన్నారు.

## 18న జగిత్యాలకు ప్రధాని మోడీ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఈ నెల 18 న ప్రధాని నరేంద్ర మోడి జగిత్యాలకు వస్తున్నట్లు బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు తెలిపారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి పబ్లిక్ మిటింగ్ లో ప్రధాని మోడి పాల్గొననున్నట్లు అయన తెలిపారు. ఈ మిటింగ్ సభ స్థలం ఎక్కడ అనేది ఇంక నిర్ల యించ లేదని ఎక్కడ ఏర్పాటు చేస్తే భాగుంటదో స్థలం పరిశీలిస్తున్నమని త్వరలోనే మిటింగ్ స్థలం ఎక్కడ అనేది తెలుపుతామన్నారు.

## టిఎస్ నుంచి టిజికి మార్చుకునేందుకు కేంద్రం ఆమోదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి12:** తెలంగాణలో వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్‌పై టిఎస్ నుంచి టీజీని మార్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్ర ఉపరితల రవాణాశాఖ విడుదల చేసింది. మంగళవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి ఓ ప్రకటనలో ఈ విషయాన్ని తెలియజేశారు.

## వారం - వర్జ్యం

**తేది: 13-03-2024, బుధవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
చవితి రా 1:26 , అశ్విని సా 6:24
వ,మ 02:45 -4:13, 2) వ తె 3:24-4:54
దు:మ 12:02 - 12:50,
శుభసమయం ఉ.7:40-8:00,
రాహుకాలం - మ . 12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పనుల్లో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. వస్త్ర లాభం.

**వృషభ:** దూరప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. ధనలాభం పొందుతారు.

**మిథునం:** అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. మౌనంగా ఉండటం మంచిది. సంగీతం ఆకర్షిస్తుంది.

**కర్కాటకం:** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు . పోటీ పరీక్షల్లో జాగ్రత్త అవసరం.

**సింహం:** మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**కన్య:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**తుల :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** సంతాన సమస్యల నుండి బయటపడతారు. కాంట్రాక్టులు పొందుతారు.

**మకరం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. కాంట్రాక్టులు పొందుతారు.

**కుంభం:** ముఖ్యమైన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. పోటీ పరీక్షల్లో జాగ్రత్త అవసరం.

**మీనం :** సంతానంతో కలిసి ఆనందంగా గడుపుతారు. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దేవునిపై భక్తిభావంతోనే చిన్నపీట మీద కూర్చున్నా

## యాదాద్రి వివాదంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరణ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట వివాదంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. యాదాద్రి ఆలయంలో తాను కావాలనే చిన్న పీట మీద కూర్చున్నాననీ, దేవునిపై భక్తిభావంతోనే అలా చేశానని స్పష్టం చేశారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో మంగళవారం భట్టి విక్రమార్క స్పందించారు. బంజారాహిల్స్‌లో నిర్వహించిన సింగరేణి అతిథిగృహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా భట్టి మాట్లాడుతూ యాదాద్రిలో ఫోటో చూసి తనకు అవమానం జరిగిందని కొంత మంది భావించారని, తనను ఎవరూ అవమానించలేదని స్పష్టం చేశారు. తనను ఎవరూ అవమానించలేదని, తాను ఎవరికీ తల వంచే వాడిని కాదన్నారు. తాను డిప్యూటీ సీఎంగా రాష్ట్రాన్ని శాసిస్తున్నాననీ, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక వంటి మూడు శాఖలతో ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఎవరో పక్కన కూర్చోబెడితే కూర్చునే వాడిని కాదనీ, ఆత్మగౌరవాన్ని చంపుకునే మనస్తత్వం తనది కాదన్నారు. తనను ఎవరూ అవమానించలేదనీ,దీన్ని అంద రూ అర్థం చేసుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు.

# ప్రధాని మోడీని మూడోసారి గెలిపించండి

## కాంగ్రెస్, బిఆర్ఎస్ అవినీతి పార్టీలే : కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 12, ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అవినీతికి పాల్పడ్డాయని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లకాలంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. అవినీతిని అంతం చేసిందన్నారు. దేశ సురక్షితంగా ఉందంటేనే ముచ్చటగా మూడో సారి మోడీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సోషల్ మీడియా కార్యకర్త నిరంతరం ఎంతో అప్రమత్తంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 5 వందల యేళ్ల కలను సాకారం చేసిన ఘనత మోడీ సర్కార్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేయలేని పనిని ప్రధాని నరేంద్రమోడీ చేసి చూపించా రన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన ఘనత కూడా తమదేనన్నారు. త్రిపుల్ తలాక్ తీసేసిన వ్యక్తి కూడా మోడీనే అన్నారు. మహిళా రిజర్వేషన్, సిఎఎ నిర్ణయాలు చారిత్రాత్మకమన్నారు. సిఎఎను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిం దన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎంలు కుటుంబ పార్టీలేనని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయన్నారు. 12లక్షల కోట్ల అవినీతి కాంగ్రెస్ పార్టీ చేసిందని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే మోడీతోనే సాధ్యమన్నారు. రాహుల్‌బాబా విశ్రాంతి కోసం విదేశాలకు వెళతారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 2లక్షల కోట్లు ఖర్చుపెట్టారన్నారు.తెలంగాణకు మోడీ రూ 2లక్షల కోట్లకుపైగా ఖర్చు పెట్టారని గుర్తు చేసారు. సర్జికల్ స్ట్రైక్ చేసి ఉగ్రవాదం భరతం పట్టినట్లు తెలిపారు. ఇండియా అలయన్స్, బిఆర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా బిజెపి గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. 400 స్థానాల్లో 12కంటే ఎక్కువ స్థానాలను తెలంగాణ నుంచి గెలుపొందాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్న అమిత్‌షా రాత్రికి ఢిల్లీకి వెళ్లనున్నారు.

**అమిత్‌షాకు బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలికిన కిషన్‌రెడ్డి**

కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు మంగళవారం మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయంలో కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నేతలు స్వాగతం పలికారు. అమిత్‌షా బేగంపేట విమానాశ్రయానికి గం 2.04నిలకు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు తరుణచుగ్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్, డి.కె.అరుణ, బండి సంజయ్, మురళీధరరావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, గరికపాటి రామ్మోహన్‌రావు, ఈటల రాజేందర్, మహేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వెంకటనారాయణరెడ్డి, రాంచందర్ రావు, రవికుమార్, సునీల్‌బన్సల్ ఘనస్వాగతం పలికారు.

# సికిందరాబాద్-విశాఖ.. మరో 'వందే భారత్' ఆరంభం

## రైలును జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 12, ప్రభాతవార్త:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వార మంగళవారం సికిందరాబాద్...విశాఖపట్నం మధ్య రెండవ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాన మంత్రి నరేంద్రమోది లాంఛనంగా ప్రారంభించారు. రూ. 1.06,000 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేసి దేశానికి అంకితం చేశారు. ఆ తరువాత కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వందేభారత్ రెండవ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి పారంభించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వార ప్రధాన మంత్రి నరేంద్రమోది మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బహుళ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలతో విక్షిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో కీలకమైన ముందడుగు వేశామని చెప్పారు. అభివృద్ధి పనులు నిరంతరం విస్తరిస్తున్నాయని తెలిపారు. సుమారు రూ. 1లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో సుమారు రూ. 85,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను రైల్వేలకు అంకింతం చేయడం జరిగిందని చెప్పారు. 2014 సంవత్సరానికి పూర్వ ఈశాన్య రాష్ట్రాలలోని 6 రాజధానులకు రైల్వే అనుసంధానం లేదని 10వేల కంటే ఎక్కువ మానవ రహిత రైల్వే క్రాసింగ్‌లు ఉండేవని, కేవలం 35 శాతం రైల్వే లైన్లు ఉండేవన్నారు. నేడు రైల్వేల అభివృద్ధి ప్రధాన ప్రాధాన్యతలో ఒకటి అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలల్లో రైల్వేల భారి పరివర్తన ఊహకు మించి ఉంటుందని హామి ఇస్తున్నానని చెప్పారు. వందేభారత్ వ్యవస్థ దేశంలోని 250 జిల్లాలకు విస్తరించిందని,ప్రజల ఆంకాంక్షలకు అనుగుణంగా మార్గాలను పొడగించడం జరుగుతుందన్నారు. 1300 కంటె ఎక్కువ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి, భావి తరాల రైళ్లయిన వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లను ప్రారంభించడం, ఆధునీకరించడం, కోచ్ ఫ్యాక్టరీలను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ రైల్వే రైళ్లు, ట్రాక్‌లు, స్టేషన్ల నిర్మాణం మేడ్ ఇన్ ఇండియా పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. శ్రీలంక, మొజాంబిక్, సెనెగల్, మయన్మార్, సుడాన్ వంటి దేశాలకు మేడ్ ఇన్ ఇండియా లోకో మోటివీలు, కోచ్‌లు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. భారతీయ రైల్వేలు ఆధునికత వేగంతో ముందుకు సాగుతూనే ఉంటాయని ఇది మోది హామి అన్నారు. అభివృద్ధి వేడుకలను కొనసాగించేందుకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో రైల్వేలు పెద్ద ఎత్తున అభివృద్ధిని సాధించాయని చెప్పారు. నేడు ప్రధాని



సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

రూ.85,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులను ప్రారంభిం చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మన రాష్ట్రం లో మూడు వందేభారత్ రైళ్లను ప్రారంభించుకోవడం జరిగిం దన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 9 పీఎం గతి శక్తి కార్గో టెర్మినళ్లు, 11 గూడ్స్ షెడ్లు, రెండు జన ఔషధి కేంద్రాలు, 3 రైల్వే కోచ్‌లు రెస్టారెంట్లను ప్రారంభిం చామని చెప్పారు. రూ. 700 కోట్లతో సికిందరా బాద్, రూ. 500 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్, ఎంఎంటీఎస్‌ను ప్రారంబించుకోవడం జరిగిందన్నారు. త్వరలో చర్లపల్లి టెర్మినల్‌ను అందు బాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో విడియో కాన్ఫరెన్స్ ద్వార సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, జీఎం అరుణ్ కుమార్ జైన్, సికింద్రాబాద్ డీఆర్‌ఎం భరతేష్ కుమార్ జైన్ పాల్గొన్నారు.


జాతీయ చక్కెర సంస్థ
కాన్పూర్ - 208017
An ISO 9001: 2015 ధ్రువీకరణ సంస్థ
(భారత ప్రభుత్వం యొక్క అతి ప్రధాన సంస్థ)

**ప్రవేశ ప్రకటన-2024-25**

నేషనల్ సుగర్ ఇన్‌స్టిట్యూట్ కాన్పూర్, 2024-25 విద్యా సెషన్‌కు సంబంధించి సుగర్ రిఫైనరీ ఆపరేషన్‌లలో సర్టిఫికెట్ కోర్స్‌లో ప్రవేశాభిలాష కలిగిన అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. సీట్‌ల సంఖ్య -20. ఎంపిక పద్ధతి: రాత పరీక్ష. 20వ ఫిబ్రవరి 2024 నుండి ప్రవేశ ఫారాలు అందుబాటులో ఉంటాయి. ప్రవేశ దరఖాస్తు ఫారాల దాఖలుకు చివరి తేది: 25వ మార్చి, 2024. దరఖాస్తు పెట్టడానికి మరియు సవివర సమాచారానికి అభ్యర్థులు మా వెబ్‌సైట్ http://nsi.gov.in దర్శించవచ్చు.

cbc 08202/12/0007/2324



**GOVERNMENT OF INDIA MINISTRY OF FINANCE BEFORE THE DEBTS RECOVERY TRIBUNL -I 3rd FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT HYDERABAD.**

O A No. 318 OF 2023
SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB-RULE(2A) OF RULE 5 OF THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993

**Between:**
**Indian Overseas Bank, Rep. by its Sr. Manager, P. Charandas**, 15-1-475/1, 1st Floor, Opp: Mahaveer Jain Mandir. Old Feel Khana Road, Begum Bazar, Hyderabad-12 ....Applicant
And
(1) **M/s. Venkat Sai Foods,** Rep. by its Prop. **Smt. J. Vanitha, W/o J. Vijay Goud,** 2-3-672, Venkatesh Nagar, CPL Road, Police Lanes, Amberpet, Hyderabad-500013
(2) **Smt.J. Vanitha W/o J. Vijay Goud,** 2-3-672, Aged 33 years, Occ: Business, Venkatesh Nagar, CPL Road, Police Lanes, Amberpet, Hyderabad-500013 ....Defendants

Whereas this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.20,26,332/- (Application along with copies of documents etc. annexed).
In accordance with sub-section(4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sales, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement withe a copy there of furnished to the applicant and to appear before the Debts Recovery Tribunal-I on 10.04.2024 at 3rd Flood, Triveni Complex, Abids, hyderabad at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.
GIVEN UNDER MY HAND AND SEAL OF THIS TRIBUNAL ON THIS THE 5TH DAY OF MARCH 2023

Sd/- REGISTRAR
Debts Recovery Tribunal Hyderabad


# దేశవ్యాప్తంగా మరో పది వందేభారత్ రైళ్లు

**అహ్మదాబాద్, మార్చి 12:** గుజరాత్ పర్యటనలో సుమారు 85వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా మరో పది వందేభారత్ రైళ్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వీటిలో దక్షిణ మధ్యరైల్వే పరిధిలో మరో రెండు వందేభారత్ రైళ్లు పట్టాలెక్కాయి. సికిందరాబాద్ విశాఖమధ్య ఇప్పటికే ఒకరైలు నడుస్తుంటే మంగళవారం నుంచి మరొకటి అందుబాటులోకివచ్చింది. దక్షిణమధ్యరైల్వేలోని కొన్ని స్టేషన్లను కలుపుతూ కాలాబురాగి బెంగళూరు రూటులో కొత్తఎక్స్‌ప్రెస్‌రైలును ప్రధానిమోడీప్రారంభించారు. సికింద్రాబాద్ విశాఖ, కలబురాగి బెంగళూరు,లక్నో డెహ్రాడూన్, పాట్నా లక్నో,న్యూజల్‌పాయ్‌గురి పాట్నా, పూరీ విశాఖపట్నం, రాంచీ వారణాసి,ఖజురహో ఢిల్లీ, అహ్మదాబాద్ ముంబై, మైసూరు చెన్నై మార్గాల్లో మొత్తం పదిరైళ్లను మోడీప్రారంభించారు. దీనితోమొత్తంగా వందేభారత్ రైళ్లు 51కి పెరిగాయి. దేశంలోని 45రూట్లలో ఇవి రాకపోకలు సాగిస్తున్నాయి. ఈసందర్భంగా మాట్లాడుతూ రైల్వేలకు ప్రభుత్వ నిధులే ఖర్చుచేయాలన్న లక్ష్యంతో రైల్వే బడ్జెట్‌ను సాధారణ బడ్జెట్‌లో విలీనంచేసామని చెప్పారు. అందుకోసమే ఇపుడు విస్తృతంగా రైల్వే నెట్‌వర్క్ ఏర్పాటవుతున్నదన్నారు. దక్షిణమధ్యరైల్వే పరిధిలో తొమ్మిది పీఎం గతిశక్తి కార్గో టెర్మినళ్లు, 11 గూడ్స్ షెడ్లు, రెండు జన ఔషధి కేంద్రాలు, మూడు రైల్వేకోచ్ రెస్టారెంట్లను మోడీప్రారంభించారు. కొల్లం తిరుపతి మెయిల్‌ఎక్స్‌ప్రెస్ పలు మార్గాల్లో రెండు,మూడోలైన్, గేజ్ మార్పిడి, బైపాస్‌లైన్లను కూడా ప్రధాని ప్రారంభించారు.

# అవినాష్ బెయిల్ రద్దు చేయండి: దస్తగిరి

## వివేకా హత్య కేసు

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితు డుగా వుండి అప్రూవర్‌గా మారిన దస్తగిరి, కడప ఎంపి అవినాష్‌రెడ్డి నుంచి తనకు రక్షణ కల్పిం చాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే సమయంలో అవినాష్‌రెడ్డికి వున్న బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలని కూడా దస్తగిరి తన పిటిషన్‌లో కోరారు. దస్తగిరి దాఖలు చేసిన ప్రొటెక్షన్ పిటిషన్‌పై మంగళవారం వాదనలు జరిగాయి. తన తండ్రిపై పులివెందులలో దాడి జరి గిందని ఈ దాడి వెనుక ఎపి సిఎం జగన్, ఆయన సతీమణి భారతి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, అతని కుమారుడు చైతన్యరెడ్డి కారణమని దస్తగిరి తన పిటిషన్‌లో తెలిపారు. తన కుటుం బానికి అవినాష్‌రెడ్డి నుంచి ప్రాణహాని వుందని, విట్‌నెస్ ప్రొటెక్షన్ స్కీం కింద తనకు, తన కు టుంబానికి హైకోర్టు వెంటనే రక్షణ ఇవ్వాలని దస్తగిరి తన పిటిషన్‌లో కోరారు. వివేకా హత్య కేసులో నిందితుడుగా వున్న అవినాష్‌రెడ్డి బెయి ల్‌ను వెంటనే రద్దు చేయాలని కూడా దస్తగిరి కోరారు. దీంతోపాటు ఈ కేసులో అప్రూవర్‌గా వున్న దస్తగిరి అప్రూవల్ పిటిషన్ కూడా దాఖలు చేయగా దీనిపైనా హైకోర్టులో వాదనలు ముగి యగా తీర్పును న్యాయస్థానం రిజర్వ్ చేసింది.

**సిబిఐ కోర్టులో ఎంపి అవినాష్‌రెడ్డి**

**ఇతర నిందితుల హాజరు**

మాజీ మంత్రి వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి నాంపల్లి సిబిఐ కోర్టులో మంగళవారం జరిగిన విచారణకు కడప ఎంపి అవినాష్‌రెడ్డితో పాటు ఇతర నిందితులు దస్త గిరి, చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీలుగా వున్న ఎర్ర గంగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్, సునీల్ యాదవ్, శివశంకర్ రెడ్డిలు హాజరయ్యారు. అవినాష్‌రెడ్డి, దస్తగిరిలు నేరుగా హాజరవగా మిగతా వారిని పోలీసులు ఎస్కా ర్టుతో జైలు నుంచి కోర్టుకు తరలించి, విచారణ అనంతరం తిరిగి భద్రత మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ కేసును విచారించిన కోర్టు తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది.


**GOVERNMENT OF INDIA MINISTRY OF FINANCE BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-I**
3rd Floor, Triveni Complex, Abids, AT Hyderabad.
OA No.317 OF 2023
Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

**Between:**
**Indian Overseas Bank,** Rep. by its **Sr. Manager, P. Charandas,** 15-1-475/1, 1st Floor, Opp. Mahaveer Jain Mandir, Old Feel Khana Road, Begum Bazar, Hyderabad-12. ... **Applicant**
**AND**
1) **M/s. Spyksz Spa,** Rep. by its Prop. **Sri K. Jahangeer Babu,** 3-8-441/A, Suryodaya Colony, Mansoorabad Village, LB Nagar Main Road, Hyderabad-500074.
2) **Sri K. Jahangeer Babu, S/o. K. Ramulu,** Aged about 37 years, Occ: Business, R/o. 2-2-185/3/B, Ramakrishnagar, Amberpet, Hyderabad. ... **Defendants**

Whereas this **Hon'ble Tribunal** is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.20,25,433/-** (application along with copies of documents etc, annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
**(i)** To show cause within **30 days** of the service of summons as to why relief prayed for should not be granted;
**(ii)** To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
**(iii)** You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
**(iv)** You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
**(v)** You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before **Debts Recovery Tribunal-I on 10.04.2024** 3rd Floor, Triveni Complex, Abids, Hyderabad **at 10:30 A.M.** failing which the application shall be heard and decided in your absence.
**Given under my hand and the seal of this Tribunal on this the 5th Day of March, 2023**
**Sd/- Registrar, Debts Recovery Tribuanl, Hyderabad**


# సిరిసిల్ల పవర్‌లూం పరిశ్రమను తెరిపించాలి

## చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారించాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమను తెరిపించేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. పవర్ లూమ్ పరిశ్రమను తెరిపించి.. చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారించేలా చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొనానరు. సిరిసిల్లలో గత మూడు నెలలుగా వస్త్ర పరిశ్రమ పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయి పరిశ్రమ మూతపడిందని లేఖలో పేర్కొన్నారు. దీంతో ఉపాధి లేక చేనేత కార్మికులు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారమై మార్చి 11న సిరిసిల్లలో తడుక శ్రీనివాస్ అనే కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని లేఖలో పేర్కొన్నారు. గత 15 రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నారని.. కాబట్టి తక్షణం ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పవర్‌లూమ్ పరిశ్రమను తెరిపించేలా చర్యలు తీసుకోవాలని సీఎంకి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

**భట్టి, సురేఖ పట్ల ఆలయ నిర్వహకులు కులవివక్ష**

యాదాద్రి ఆలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పట్ల ఆలయ నిర్వహకులు కులవివక్ష ప్రదర్శించారని సీపీఎం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. ముఖ్యమంత్రితోపాటు సందర్శించిన మంత్రుల్లో వీరిద్దరని మాత్రమే వేరుగా చూశారని ఆయన అన్నారు.

# పిజి ఇసెట్-2024 నోటిఫికేషన్ జారీ

## 16 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్‌ను మంగళవారం జారీ చేశారు. పీజీఈసెట్-2024ను జేఎన్‌టీయూ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 16 నుంచి స్వీకరించనున్నారు. జూన్ 6 నుంచి 9 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. పీజీఈసెట్-2024 కన్వీనర్‌గా ప్రొఫెసర్ ఏ అరుణ కుమారి, కో కన్వీనర్ బి రవీందర్ రెడ్డి ఉన్నారు. మంగళవారం పీజీఈసెట్-2024ను నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 16 నుంచి మే 5 వరు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు.

# ముస్లిం రిజర్వేషన్ రద్దుచేయడం బిజెపి తరం కాదు

## టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:** ముస్లిం రిజర్వేషన్ రద్దుచేయడం బిజెపి తరంకాదని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాలుగుశాతం రిజర్వేషన్ అమలు చేస్తుందని ఆయన అన్నారు. దేశానికి హోం మంత్రి గా ఉంటూ ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామని అమిత్‌షా ప్రకటించడం అప్రజాస్వామికమని ఆయన అన్నారు. విషపు బీజాలు నాటి సమాజంలో చిచ్చుపెట్టి రాజకీయలబ్ధి పొందుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రదేశ్ కాంగ్రెస్ సోషల్‌మీడియా జిల్లా కోఆర్డినేటర్ల నియామకం

**హైదరాబాద్, మార్చి 12,ప్రభాత వార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్లను నియమిస్తూ టిపిసిసి సోషల్‌మీడియా స్టేట్ కోఆర్డినేటర్ నవీన్‌పత్తెం ఉత్తర్వులు జారీచేశారు. లోక్‌సభ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో సోషల్ మీడియా సమర్థవంతంగా వినియోగించు కోవాలని నవీన్ ఈ సందర్భంగా తెలి పారు. 33 మంది కోఆర్డి నేటర్లు ఆయా జిల్లాలలో కాంగ్రెస్ బూత లెవల్ కార్యకర్త నుంచి మొదలు కొని జిల్లా నాయకులను సమన్వయం చేసుకోవాలని కోరారు.


**IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT, AT HYDERABAD**
**O.S. NO. 5004 OF 2023**
**Between:-**
**M/s. ICICI BANK LIMITED**
A body corporate, Incorporated and registered under the Indian Companies Act, 1956 and licensed as a Bank under the Banking Regulation Act, 1949 and having its registered Office at "Landmark", Race Course Circle, Vadodara- 390 007
Having one of its offices of its office at ICICI Bank Ltd., Regional Processing Center, Sriram Towers, 3rd Floor, Opp Shadan College, Khairatabad, Hyderabad- 500 004. Rep. by its Authorized Representative & G.P.A. holder Sri N. Chandra Sekhar, S/o. N. Nalla Thambi Age: 47 Yrs, Occ: Regional Relationship Manager R/o. Hyderabad ...**Plaintiff**
**And**
**JANAKI KUMARI MADHE**
S/o. APPARAO MADHE, Age: 32 yrs, Occ: Not known, R/o.12-9-3-1/A, THARA RESAIDENCY, METTUGUDA, NEAR HANUMAN TEMPLE, HYDERABD- 500 017. ...**Defendant**
**To,**
**JANAKI KUMARI MADHE**
S/o. APPARAO MADHE, Age: 32 yrs, Occ: Not known, R/o.12-9-3-1/A, THARA RESAIDENCY, METTUGUDA, NEAR HANUMAN TEMPLE, HYDERABD- 500 017.
Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on **02.04.2024** for your appearance. You are hereby informed to appear in the Court at **10:30 AM** on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.
**(By order of the Court)**
**C.V. Srinath**
**Advocate**
**Office No. 403 & 404, LEGEND COMMERCIAL COMPLEX, BARKATPURA, HYDE-27.**


# కెసిఆర్ నిర్వాకం వల్లే రాష్ట్రం తిరోగమనం

## ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్



**హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్వాకం వల్లే కాళేశ్వరం డ్యామేజి అయింది దీనితో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ మూడు నెలల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం పడగొట్టి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకొన్నారని ఆయన తెలిపారు. అధికారయావతో బావ బామ్మర్దులు ఇద్దరు కూడబల్కొని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరువొచ్చిందని అనడంలో అర్థంలేదని ఆయన కొట్టిపారేశారు. మేము అధికారంలోకి వచ్చింది చలికాలంలో కరువు వచ్చింది ఎలా అంటారు. చలికాలం వర్షాలు ఉండవని బావ బామర్దులకు తెలియదనుకుంటా అని ఎద్దేవా చేశారు. కొంచెమైనా బుద్ధిలేకుండా హరీశ్‌రావు కెటిఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ తెలంగాణకు అంటగట్టింది కరువు, మీరుఅధికారంలో ఉన్నప్పుడు మేడిగడ్డ నుంచి అనవసరంగా10టిఎంసిల నీటిని వదిలేశారు. మా సిఎం కర్నాటక నుంచి నీళ్ళు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు,ప్రజలు తిరస్కరించిన తరువాత నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ అధికారంలో ఉన్నామనే భ్రమలో ఉన్నారని ఆయన దుయ్యబట్టారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో మాప్రభుత్వం ముందుకు పోతున్నది. మేం ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదిన జీతాలు ఇస్తున్నాం అని ఆది తెలిపారు. సిరిసిల్ల మునిసిపాలిటికి పవర్ బిల్లులు కూడా కట్టలేని పరిస్థితి మీ పాలనలో ఉందని ఆయన అన్నారు. తెలంగాణలో ఇవ్వాల రైతు బిడ్డ అధికారంలో ఉన్నారు రేవంత్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి బావబామ్మర్ది ఆయన ప్రభుత్వం కూలిపోతుందని శాపాలు పెడుతూనే ఉన్నారని దుయ్యబట్టారు.గత పదిసంవత్సరాలుగా గ్రామపంచాయతీ వ్యవస్థను భ్రష్టుపట్టించారని, సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమైనారని ఆయన అన్నారు. మిషన్‌భగీరథ బిల్లులు, అందులో పనిచేసే కార్మికుల జీతాలు కూడా ఇవ్వలేని మీరు ఇప్పుడు విమర్శలు చేయడం తగదని అన్నారు. లోక్‌సభ ఎన్నికలలో మూడోస్థానంకు పడిపోతారే భయంతో ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. కెటిఆర్ పేరు తారకరామరావు మరి కేసిఆర్‌ఎవరి బూట్లు నాకారో అర్థం అవుతుందని మీ అడ్డగోలు దోపిడివల్ల రాష్ట్రం ఆర్థికంగా నష్టపోయిందని ఆయన అన్నారు.


**JM FINANCIAL HOME LOANS**

**JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : U65999MH2016PLC288534
కార్పొరేట్ కార్యాలయం : 3వ అంతస్తు, బిల్డింగ్ B, A- వింగ్ సుప్రీమ్ IT పార్క్, ప్లాట్ నం. 68-E, OFF దత్తాపాద రోడ్, బోరివలి ఈస్ట్, ముంబై-400 066

విక్రయం యొక్క ప్రకటన రుణగ్రహీతలకు మరియు యావన్మంది ప్రజలకు బాహాటంగా

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (SARFAESI) చట్టం 2002 క్రింద JM ఫైనాన్షియల్ హోమ్‌లోన్స్ లిమిటెడ్‌కు ఛార్జ్‌డు అయిన చర & స్థిరాస్తుల యొక్క విక్రయం.
SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద దిగువ సంతకందారుడు JM ఫైనాన్షియల్ హోమ్‌లోన్స్ లిమిటెడ్ (JMFHLL) అధీకృత అధికారిగా షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు.
ఈ నోటీస్ ప్రచురణ తేదీ నుండి 30 రోజుల యొక్క కాలంలో రుణగ్రహీత/సహరుణగ్రహీత రుణబకాయి మొత్తాన్ని అంతా తిరిగి చెల్లించడంలో విఫలమైతే JMFHLL SARFAESI చట్టం యొక్క ఏర్పాట్లు క్రింద ఆస్తిని అమ్మివేయడానికి స్వతంత్రత కలిగి వుంటుంది.
సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, షెడ్యూల్‌లో పేర్కొనబడిన, సెక్యూర్డ్ ఆస్తి, 'ఏది ఎక్కడ ఎలా ఉన్నదీ అక్కడ అలా', మరియు 'ఏది ఎలా ఉన్నదీ', 'అక్కడ ఏదైతే ఉందో అదంతా' పద్ధతిపై JMFHLL యొక్క బకాయిల రియలైజేషన్ కొరకు కంపెనీకి ఆమోదయోగ్యమైన నిబంధనల ప్రకారం దిసెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002, మరియు SARFAESI చట్టం 2022 యొక్క ఏర్పాట్లు క్రింద అమ్మకానికి అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడమైనది.
రుణ వివరాలు :

| రుణగ్రహీతలు/సహరుణగ్రహీతల పేరు మరియు LAN | రుణ మొత్తం | ఆస్తి వివరాలు |
| --- | --- | --- |
| శ్రీ మద్ది సాయిరాజ్ యాదవ్ శ్రీమతి మద్ది అన్నపూర్ణ HHYD23000038904 | రూ.35,85,000/- (రూపాయలు ముప్పై అయిదు లక్షల ఎనభై అయిదు వేలు మాత్రమే) | నారపల్లి SRC క్రింద తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పోచారం గ్రామం మరియు మునిసిపాలిటీ వద్ద వున్న సర్వే నం.లు 28 మరియు 29లో బహిరంగ భూమి యొక్క ఉత్తర భాగంపై (మొత్తం బ్లాక్ ఏరియా 747.33 చ.గజాలలో) 50చ.గజాల విస్తీర్ణ భూమి యొక్క అవిభాజ్య వాటాతో కలిపి (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా) 1323చ.అడుగులు నిర్మిత ఏరియా కలిగివున్న అరుణారెసిడెన్సీ పేరిట తెలిసిన భవనంలో PTIN నం.1228321125, ఇం.నం.1-28/A/201, రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.201 మొత్తం అదంతా. మరియు సరిహద్దులు : తూర్పు : కారిడార్. పడమర : బహిరంగం. ఉత్తరం : బహిరంగం. దక్షిణం : లిఫ్ట్ మరియు డక్ట్. |

ప్రైవేటు ఒడంబడిక ద్వారా ఆస్తి విక్రయానికి ప్రామాణిక నియమ & నిబంధనలు ఈ క్రింది విధంగా :
1. ప్రైవేట్ ఒప్పందం అమ్మకం 'ఏది ఎక్కడ ఎలా ఉన్నదీ అలా' 'ఏవి ఎలా ఉన్నవీ అలా', మరియు 'అక్కడ ఏది ఉంటే అది అలా' పై ఆధారంగా ఉంటుంది. 2. కొనుగోలుదారుడు, ఆస్తి కొనుగోలు ఆఫర్ బ్యాంక్ యొక్క అంగీకారం స్వీకరణ యొక్క మర్నాటి పనిరోజున విక్రయ పరిగణన యొక్క 25% డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు మిగిలిన సొమ్ము ఆపై 15 రోజులలోగా డిపాజిట్ చేయాలి. 3. కొనుగోలుదారుడు దరఖాస్తుతో పాటు 10% ఆఫర్ సొమ్ము డిపాజిట్ చేయవలెను. ఆ సొమ్ము పై క్లాజ్ (2) ప్రకారం చేయవలసిన డిపాజిట్ యొక్క 25%కు సరిచేయబడుతుంది. 4. పైన పేర్కొనబడిన క్లాజ్ (2) క్రింద అవసరమైనట్లుగా సొమ్ము చెల్లింపు విఫలమైతే, దరఖాస్తుతో చెల్లించివున్న 10% మొత్తంతో కూడా అప్పటికే చెల్లించిన మొత్తం కోల్పోవలసి వస్తుంది. 5. JMFHLL చే కొనుగోలు యొక్క ఆఫర్, అంగీకరించబడక పోయినట్లయితే, దరఖాస్తుతో చెల్లించిన 10% సొమ్ము ఎటువంటి వడ్డీ లేకుండా తిరిగి చెల్లింపబడుతుంది.
6. JMFHLL కు తెలిసినా లేదా తెలియక పోయినా ప్రస్తుతం వున్న మరియు భవిష్యత్‌లోని చిక్కులతో ఆస్తి విక్రయించబడుతోంది. థర్డ్ పార్టీ క్లైమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏవిధంగాను అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు. 7. కొనుగోలుదారుడు ఆస్తికి సంబంధించిన అన్ని కోణాలలో తగినంత శ్రద్ధ, జాగరూకతతో (ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయం క్రింద) తాను సంతృప్తి చెందేటట్లుగా నిర్ధారించుకోవాలి. తరువాత తేదీన ఈ విషయమై అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్‌ను ఎటువంటి క్లైమ్ చేయడానికి కొనుగోలుదారునికి హక్కులేదు. 8. JMFHLL కొనుగోలు యొక్క ఏ ఆఫర్ అయినా ఎటువంటి కారణం వ్యక్తీకరించనక్కర్లేకుండా తిరస్కరించే హక్కు రిజర్వ్ అయిఉన్నది. 9. ఒకటి కంటే ఎక్కువ ఆఫర్‌లలో JMFHLL అత్యంత పెద్దదైన ఆఫర్‌ను ఆమోదిస్తుంది. 10. ఆసక్తిగల పార్టీలు వారి దరఖాస్తుదాఖలుకు మరియు తదుపరి వివరాలు/స్పష్టతలకు అధీకృత అధికారిని సంప్రదించవచ్చును. 11. ఆస్తి కొనుగోలుకు సంబంధించిన అన్ని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, మరియు ఇతర ఖర్చులు, పన్నులు, డ్యూటీలు అన్నింటినీ కొనుగోలుదారుడే భరించవలసి వుంటుంది. 12 విక్రయం SARFAESI చట్టం/నిబంధనల యొక్క ఏర్పాటు ప్రకారం నిర్వర్తించబడుతుంది. 13. రుణగ్రహీత ఒకవేళ JMFHLL ను కలుసుకొని రుణబకాయి మొత్తాన్ని క్లియర్ చేసినట్లయితే, JMFHLL డీల్ రద్దు చేయవలసి వుంటుంది మరియు కాగోరు బిడ్డర్‌కు విక్రయం పరిగణనకు చెల్లించిన మొత్తాన్ని తిరిగి వెనక్కి చెల్లించవలసి వుంటుంది. 14. అధీకృత అధికారి శ్రీ రాకేష్ సింగ్ వివరాలకు సంప్రదించవలసినవి : 9167061554 మెయిల్: Rakesh.Singh@jmfl.com

ప్రదేశం : హైదరాబాద్
తేది: 13.03.2024

సం/- అధీకృత అధికారి
JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ తరపున

వార్త

రేపటి భయాలను గురించి విచారిస్తూ కూచుంటే ఈనాటి ఆనందాలు చేజారిపోతాయి.

-డబ్ల్యు.ఎమర్సన్

# కాందిశీకులకు మేలు!


మేం ఏం చెపుతామో అదే చేస్తాం. నాలుగేళ్లలో మేం ఇచ్చిన హామీల్లో మూడు అమలుచేసాం అన్నట్లుగాఉంది ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వ ధోరణులు. ప్రతిష్టాత్మకంగా అయోధ్యలో రామమందిర నిర్మాణం ఒకటి అయితే జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370వ అధికరణం రద్దు రెండోది. ఇక మూడోది పౌరసత్వ సవరణ చట్టం అమలుకు తెస్తామని ప్రకటించిన ఎన్డీయే పాలకులు ఎన్నికలకుముందు హఠాత్తుగా అమలుకు తెచ్చారు. ఈవారంలోనే ఇందుకు సంబంధించిన గజిట్‌ను కూడా విడుదలచేసారు. 2014కు ముందు నివసించిన పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌ల నుంచి వలసవచ్చిన ముస్లిమేతర ప్రజలకోసం ఈ సవరణ చట్టాన్ని ఎన్నికలముందు అమలుకు తీసుకురావడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని ప్రత్యేకించి చెప్పాల్సినపనిలేదు. అబ్ కీబార్ చార్‌సౌపార్ అన్న నినాదంతో ముందుకు పోతున్న ఎన్డీయే కూటమికి ఈ చట్టం అంతో ఇంతో మేలు చేస్తుందని నిస్సందేహంగా చెప్పాలి. పార్లమెంటులో ఆమోదం పొంది నాలుగేళ్లుగా మూలన పడి ఉన్న ఈ చట్టాన్ని హడావిడిగా ఇప్పుడు అమలుకు తెచ్చింది. ఈప్రకారం ఈమూడు దేశాలనుంచి వలసవచ్చి భారత్‌లో స్థిరపడిన కాందిశీకులకు భారత పౌరసత్వం లభిస్తుంది. అదికూడా ఆన్‌లైన్‌ప్రక్రియ సత్వరమే జారీ చేసేవిధంగా ఏర్పాట్లు పూర్తిచేసింది. దీనివల్ల అధికారంలోని బిజెపి కూటమికి మరింతగా లాభంచేకూరుతుందని విశ్వసిస్తోంది. అక్రమ వలసలు కట్టడిచేయడంతోపాటు సుదీర్ఘకాలంగా ఇక్కడే స్థిరనివాసం ఏర్పాటుచేసుకుని జీవిస్తున్న ముస్లిమేతరులు అంటే హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రైస్తవులకు నివాస అర్హతను కల్పిస్తోంది. వారు ఇకపై భారత పౌరసత్వం లభించడం వల్ల దేశంలో ఎక్కడికైనా రాకపోకలు సాగించుకోవచ్చు. ఆస్తులు కొనుగోలు చేసుకోవచ్చు. భారత్‌లో తప్ప మరెక్కడా ఆశ్రయం లభించనివారికి ఈచట్టం రక్షణ కల్పిస్తున్నట్లు కేంద్రం చెపుతూ వస్తోంది. వాస్తవానికి ఈ పౌరసత్వ సవరణ చట్టం 2019లోనే అమలుకు తీసుకురావాలని భావించారు. పెద్దఎత్తున నిరసనలు పెల్లుబికాయి. బిజెపియేతర రాష్ట్రాల్లోని అధికార పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో అయితే పౌరసత్వ సవరణ బిల్లు, జనాభా రిజిస్టరు, జాతీయ పౌరపట్టికలను కూడా నిలిపివేసాయి. భారీఎత్తున నిరసనలు పెల్లుబికి రావడం, పైగా కరోనా మహమ్మారి దేశాన్ని అతలాకుతలం చేసినతరుణం కావడంతో అప్పట్లో ఈ బిల్లును అమలుకు తీసుకురాలేదు. నాలుగేళ్లగా పెండింగ్‌లోనే ఉంది. ఎన్నికల ముందు ఒక్కసారిగా భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం అమలులోకి తీసుకురావడం వెనుక ఓటుబ్యాంకు పెంచుకోదాని కేనని విపక్షాలు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నా, మేం ఒకటి చెప్పామంటే అదిచేసి చూపిస్తాం అన్నట్లుగా బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే సర్కారు అమలుకు తెచ్చింది. ఈదేశాల్లోని పౌరులు తమ దేశరాయబార కార్యాలయం నుంచి ఏదేని ధృవపత్రం. ఆదేశంలో జీవించిన పౌరులుగా ఏ ఒక్కపత్రం ఉన్నా సరిపోతుంది. దశాబ్దాలుగా భారత్‌లో స్థిరనివాసం ఏర్పరుచుకున్నట్లుగా ధృవీకరణ పత్రం ఉన్నా వారికి భారతీయ పౌరసత్వం లభిస్తుంది. కొత్తచట్టాన్ని ఒకసారి పరిశీలిస్తే పైనపేర్కొన్న మతాలవారు చట్టవ్యతిరేక వలస దారులుగా గుర్తించరు. అంతేకాకుండా భారతపౌరులుగా గుర్తించేందుకు వీలుగా వారిని 1946 విదేశీయుల చట్టం, 1920నాటి పాస్‌పోర్టు చట్టాలనుంచి మినహాయించారు. కొత్తగా తెచ్చిన సవరణ చట్టంప్రకారం చూస్తే వారికి దేశంలోని పౌరసత్వం ఇచ్చేందుకు 30జిల్లాల కలెక్టర్లు, తొమ్మిదిరాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు అధికారాలు ఉన్నాయి.అస్సాం, పశ్చిమబెంగాల్‌లలో పరిస్థితుల దృష్ట్యా అక్కడ అధికారాలు ఇవ్వలేదు. కాగా ఈదరఖాస్తులపై నిర్ణయాధికారం మాత్రం జనాభా గణనవిభాగం డైరెక్టర్‌కే ఉంటాయి. వలసదారులకోసం తెచ్చిన ప్రత్యేక చట్టంగా చెపుతున్న ఈ చట్టంలో ఇప్పటివరకూ 11 ఏళ్లపాటు స్థిరనివాసం ఉండాలి. ఇప్పుడు ఈమూడు దేశాలకు ఈ నిబంధనను కూడా సడలించి ఐదేళ్లకు కుదించారు.ఒకసారి పౌరసత్వం మంజూరైన తర్వాత అక్రమవలస దారులుగా వారిపై నమోదైన కేసులన్నింటినీ రద్దు చేస్తారు. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలులో చేర్చిన అస్సాం మేఘాలయ, మిజోరమ్, త్రిపుర రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలు, బెంగాల్ ఈశాన్య సరిహద్దు నియంత్రణ 1973 చట్టం కింద నోటిఫైచేసిన ఇన్నర్‌లైన్‌కు ఈ సిఎఎను వర్తింప చేయబోమని ముందే ప్రకటించినా ఈప్రాంతాల్లో నిరసనలు మాత్రం తగ్గడంలేదు. ప్రత్యేకించి ముస్లిమేతర శరణార్థులు ఈ చట్టం అమలుపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్పటికీ ముస్లిం వర్గాల్లో మాత్రం తీవ్ర నిరసన వ్యతిరేకత వెల్లడవుతుందన్నది నిర్వివాదాంశం. ఎంతభారీ బందోబస్తు ఏర్పాటు చేసినా ఈశాన్యంలోని రాష్ట్రాల్లో సిఎఎ ప్రతుల్ని కాల్చివేసిన సంఘటనలు ఉన్నాయి. హర్తాళ్ పాటించేందుకు బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా విపక్షాలు సిద్ధం అవుతున్నాయి. కేవలం ముస్లిమేతర వర్గాలకోసం మాత్రమే తెచ్చిన ఈచట్టంపై కొన్ని వర్గాలు ఇప్పటికీ ఆగ్రహంతోనే ఉన్నాయి. ఈ మూడు దేశాల నుంచి స్వాతంత్రోద్యమ కాలం నుంచే వలసవచ్చిన ముస్లిం జనాభా పరిస్థితి ఏమిటన్నది వారు ప్రశ్నిస్తున్నారు. మూడుదేశాల్లోని ముస్లిం కాందిశీకులకు కూడా ఈ చట్టాన్ని వర్తింపచేస్తే ఎన్డీయేకు వచ్చిన నష్టమేమిటన్న ప్రశ్నలకు ఇప్పుడు కేంద్రమే జవాబుదారీ అవుతుంది.

సంపదకి అహంకారం తోడైతే అన్ని దుర్గుణాలూ వరుసగా, ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.



గోల్డ్‌స్మిత్

సోమరిలా, బలహీనంగా నూరేళ్ల బతకడం కన్నా దృఢసంకల్పంతో కొద్ది కాలమైనా జీవించడం ఉత్తమం.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## నమ్మకంపై దెబ్బ

ఎన్నికల ముంగిట్లో ఎన్నికల కమిషనర్ అరుణ్‌గోయల్ తన పదవికి రాజీనామా చేయడంఆశ్చర్యకరం. ఇంకా మూడేళ్ల పదవీకాలం ఉండగా మున్ముందు ప్రధాన ఎన్నికల అధికారిగా అయ్యే అవకాశం ఉండగా హఠాత్తుగా ఆయన వ్యక్తిగతకారణాలు చెప్పిరాజీనామా చేయడం అనుమానాస్పదం.ఇంకోవారంలో సాధారణ ఎన్నికలప్రక్రియ ప్రకటించబడుతున్న వేళ ముగ్గురు సభ్యుల కమిషన్‌లో ఒక్కరే మిగలడంఅసాధారణం.ఎన్నికల సన్నాహాలు ఊపందుకున్నాయి.ఇప్పుడు కొత్తగా ఇద్దరు సభ్యులుఎంపిక కావాలి. ఇద్దర్నీ ప్రభుత్వమే ఎన్నుకున్నట్ట వు తుంది. ఎందుకంటే ఆ ప్రక్రియలో న్యాయమూర్తి పాత్రను తొలగించి ప్రధాని, మరో కేంద్ర మంత్రి, ప్రతి పక్ష నాయకుడు ఉండేలా పార్లమెంటు చట్టం చేసింది. ముగ్గురు సెలక్టర్లలో ఇద్దరు అధికార పార్టీ వారే కనుక వారి మాట నెగ్గుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరంజిల్లా

## పివి కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలి

కేంద్ర ప్రభుత్వం ఒక మహామేధావి, దేశ ఆర్థిక సంస్కరణల ఆద్యుడు మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న పురస్కారంఇచ్చి అపూర్వంగా గౌరవించడం అత్యంత సంతోషదాయకం. ఇదేవిధంగా మన రాష్ట్రప్రభుత్వం ఆ తత్వవేత్త కాంస్య విగ్రహాలను డాక్టర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఆవరణలో శాసనసభ భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసి గౌరవించాలి. బహుభాషావేత్త పివిని గౌరవించడం అంటే తెలంగాణముద్దుబిడ్డను మనమే గౌరవించుకోవడమే. ఈ విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరానికి ఎల్లవేళలా గుర్తుగా ఉంటుంది. పి.వి కాంస్య విగ్రహాలను ట్యాంక్‌బండ్‌తోపాటు అన్నిజిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కూడా ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయిన పల్లి

## అభివృద్ధి అంటే ఓటుబ్యాంకు కాదు

అభివృద్ధి అంటే ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మనుషులను కుల,మత,ప్రాంతాలవారీగా విభజించడం కాదు. లేనివాళ్లకు ఇవ్వడం, ఉన్నవాళ్ల దగ్గర పన్నులు వసూలు చేయడం.కులాలుగా విభజించి, వారి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రజలను విభజించి పరిపాలించడం బ్రిటిషువారి నైజం. ముందుగా విద్య,వైద్య, గృహ, సదుపాయాలు కల్పించడం ముఖ్యం.

-వి.వివేక్, విశాఖపట్నం

## వడ్డీల తగ్గింపుతో ద్రవ్యోల్బణం తగ్గదు

కేంద్రప్రభుత్వం ద్రవ్యోల్బణం పెరిగినప్పుడల్లా ధరల నియంత్రణ చర్యలు చేపట్టకుండా ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్టు తరచుగా బ్యాంకు,పోస్టాఫీసుల్లో సామాన్యులు దాచుకున్న డిపాజిట్లపై ఇచ్చేవడ్డీలను తగ్గిస్తుంది. ఫలితంగా పెరిగిపోతున్న ధరలు,జీవన వ్యయంతో సతమతం అవుతున్న వీరికి మూలిగే నక్కమీద తాడిపండు పడినట్లుడిపాజిట్లపై తగ్గుతున్న ఆదాయం వల్ల మరొక నష్టం. అసలు ఈ ప్రభుత్వ సంస్థల్లో డబ్బుదాచుకునే వారిలో అత్యధిక శాతం ఎటువంటి ఆదాయం లేని, వ్యాపార వ్యవహారాలు తెలియని, స్థిరమైన ఆదాయం లేని సామాన్యులు,ప్రభుత్వ సంస్థల్లో రిటైరైన వారు,స్వచ్ఛంద పదవీ విరమణలు చేసిన పెన్షన్ సౌకర్యం లేని లక్షలాది మంది సీనియర్ సిటిజన్స్ ఉన్నారు. కనుక అటువంటివి నియంత్రించి, పొదు పుచేసుకునే వారిడిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచాలి.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

## ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టాలి

వాతావరణంలో జరుగుతున్న విపరీతమైన మార్పుల కారణంగా కొన్నిదేశాల్లో తుఫానులు, కొన్నిదేశాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.భూమండల ఉష్ణతాపం ప్రమాదకర స్థాయిని దాటిపోయి కొద్ది సంవత్సరాల తర్వాత భూగర్భజలాలు ప్రమాదకర స్థాయికి పడిపోతాయని అంచనా వేస్తున్నారు. ముందస్తు ప్రణాళికలు కరవైదప్పిక అయినప్పుడు బావితవ్వుకునే సంస్కృతి పెరిగి వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోలేక భూగర్భజలాల కోసం వంద అడుగులపైన బోర్లు తవ్వినా గుక్కెడు నీటి లభ్యత లేక, సాగునీటికి అవకాశమేలేక చాలాచోట్ల రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారు, సామాన్యులు కిలోమీటర్ల కొద్దీ దూరంవెళ్లి తెచ్చుకుంటున్నారు. నీటిపొదుపు గురించి ప్రజలందరికి స్పష్టమైన అవగాహన కల్పించాలి. నీటి వృధాను అరికట్టాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## ఎవరికి ఏదీ శాశ్వతం కాదు

కొన్ని ప్రభుత్వాలు తమపాలనాకాలంలో ఎడతెగని అప్పులు చేసి, ఎడాపెడా అక్రమార్జనలను చేసి, ఎన్నికల్లో పంచేసి మళ్లీ తామే రాజ్యాలు ఏలాలనే వ్యర్థ ప్రయత్నాలు చేస్తూ ప్రజలను గుడ్డి, చెవిటి వారిలా అంచనాలు వేస్తుంటారు. నేటి ఏలికల కన్నా ప్రజలు తెలివిగా ఆలోచిస్తున్నారు. ఎవరికి ఏదీ శాశ్వతం కాదని చాలా మంది తెలియదు. కనుక ప్రభుత్వాలు మనుగడ సాగించాలంటే ప్రజా సమస్యలను ముందుగా పరిష్కరించాలి.

-ఆర్.కె. మూర్తి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'నిధుల అవినీతి'కి కళ్లెం వేయలేమా?

**కార్పొరేట్ చందాలపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనుక ఉండేటటు వంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి, రాజకీయ పార్టీలు కార్య కర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. అదే విధంగా ఓటర్లందరూ విద్యావంతులై, అవినీతి గురించి చైతన్యం కలిగిన వారైతే పరిస్థితి వేరేగా ఉంటుంది.అటు అవినీతికి కళెం పడుతుంది. ఇటు ఎన్నికల వ్యయం తగ్గిపోతుంది. కానీ ప్రస్తుత నేపథ్యంలో అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దడం తక్షణావసరం.**



డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

సమయం దాటినా ఈరోజువరకు ఎస్‌బిఐపై ఎలక్టోరల్ బాండ్ల వివరాలు అందించనందుకు 'ధిక్కార చర్యలు' తీసుకోవాలని కోరుతూ ఎన్జీవోస్ అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ అండ్ కామన్ కాజ్ ప్రత్యేక పటిషన్‌ను దాఖలు చేసింది. దాఖలైన ఈ ప్రత్యేక పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఎలక్టోరల్ బాండ్ వివరాలను వెల్లడించడానికి మార్చి 4న ఎస్బిఐ వివిధ వనరుల నుండి డేటాను తిరిగి పొందడం, క్రాస్ రిఫరెన్స్ చేయడంలో సమయం తీసుకునే ప్రక్రియను ఉటంకిస్తూ ఎన్‌క్యాష్ చేసిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించడానికి జూన్ 30 వరకు పొడిగింపు కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఎలక్టోరల్ బాండ్‌ల విషయమై గత 26 రోజుల్లో మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?అని నిలదీసింది. మార్చి 12న పనివేళలు ముగిసేలోగా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాల్సిందేనని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే మార్చి 15సాయంత్రం 5 గంటలలోపు సమాచారాన్ని తన అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని కూడా సుప్రీంకోర్టు ఎలక్షన్ కమిషన్(ఈసి)ని కోరింది.ఎస్‌బిఐ సీల్డ్ కవర్‌ను తెరిచి, వివరాలను క్రోడీకరించి ఎన్నికల కమిషన్‌కు సమాచారం అందించాలి' అని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్, జెబి పార్దీవాలా,మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. లేకపోతే కోర్టు ధిక్కారంగా పరిగణించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్బిఐని హెచ్చరించింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేసిన ఎన్నికల బాండ్ల పథకంపై సుప్రీం కోర్టు కొరడా ఝుళిపించింది. ఆ పథకం రాజ్యాంగ విరుద్ధమని 15 ఫిబ్రవరి 2024న చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించింది. ఈ పథకం సమాచార హక్కును ఉల్లంఘిస్తున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యులుగల రాజ్యాంగ ధర్మాసనం ఏకాభిప్రాయ తీర్పులో స్పష్టం చేసింది.. ఈ కేసులో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి. కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా 'స్వచ్ఛందంగా' చెల్లించే చందాల సమాచారం గోప్యంగా ఉంచటం చెందుతుందా? తదనుగుణంగా ప్రజాప్రాతినిధ్య చట్టానికి, ఆదాయపు పన్ను చట్టానికి,కంపెనీల చట్టానికి చేసిన సవరణలు చెల్లుబాటు అవుతాయా? అనేది మొదటిది. ఇక రెండోది కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు 'అపరిమితమైన' చందాలు సమర్పించుకోవడానికి సంబంధించి కంపెనీల చట్టానికి చేసిన మరోసవరణ రాజ్యాంగ బద్ధత గురించి, రెండు అంశాల్లోనూ పథకానికి ప్రతికూలంగానే ఈ కోర్టు తీర్పు వెలువడింది. పౌరులు తమ 'ఓటుహక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలి అంటే రాజకీయ పార్టీలకు అందుతున్న నిధుల సమాచారం తెలుసుకోవడమనేది తప్పనిసరి అని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. కానీ ఈ పథకంలో పారదర్శకత లోపించడాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. రాజ్యాంగాల్లోని 19(1)(ఏ) అధికరణాన్ని ఇది స్పష్టంగా ఉల్లంఘిస్తున్నది అని ఆయన తేల్చి చెప్పారు. పార్లమెంటు




ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈతీర్పు బిజెపికి పెద్ద చెంప దెబ్బేనని చెప్పాలి. అంతేకాక ఎస్బిఐ ఈ బాండ్ల జారిని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. పైగా తీర్పు వెలువడే వరకు నగదుగా మార్చుకోని బాండ్లను పార్టీలు వెనక్కి తిరిగి ఇచ్చివేయాలని కూడా స్పష్టం చేసింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన 2019 ఏప్రిల్ 12 నుంచి మొత్తం అన్నిబాండ్ల వివరాలు సమర్పించాలని ఎస్బిఐని ఆదేశించింది. అదేవిధంగా,ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు పొందిన రాజకీయ పార్టీల వివరాలను తెలపాలని పేర్కొంది. ఈ రెండు మార్చి 6వ తేదీలోగా జరగాలని గడువును కూడా విధించింది. నిర్ణీత పరిస్థితుల్లో కంపెనీలు రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చవచ్చునని కంపెనీల చట్టం (2013) లో 182వ నిబంధన అనుమతిస్తున్నది. అయితే 2017లో 'ఫైనాన్స్ చట్టానికి' సవరణలు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం అనేక మినహాయింపులను అమలులోకి తెచ్చింది. వీటి ఆధారంగా 2018 నుంచి ఎలక్టోరల్ బాండ్ల పథకం అమలులోకి వచ్చింది. 2018 నుంచి 2022 మార్చి వరకు జారీ అయిన మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 57శాతం అంటే రూ.5,271 కోట్లు బిజెపికి వెళ్లాయి. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు 951 కోట్లు మాత్రమే దక్కాయి. అంటే పథకంలో ఉన్న మొగ్గను సూచిస్తుంది. రాజకీయ చందాలకు చట్టబద్ధమైన నిధులను నియంత్రిత బ్యాంకింగ్ మార్గాల ద్వారా సేకరించడాన్ని ప్రోత్సహిస్తున్నామని, చందాలు ఇచ్చుకునే వారు రాజకీయ వేధింపులకు గురికాకుండా ఉండేందుకు పేర్లను గోప్యంగా ఉంచడం అవసరమని ప్రభుత్వం చేసిన వాదనను ధర్మాసనం గతంలోనే తోసిపుచ్చింది. కంపెనీలు చందాలు ఇస్తున్నాయి అంటే బదులుగా ఏదైనా లబ్ధి పొందాలని ఆలోచన దాని వెనుక దాగి ఉండే అవకాశాలుంటాయని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అంటే ఇచ్చిపుచ్చుకునే ధోరణి (క్విడ్ ప్రోకో) ఇక్కడ పనిచేస్తుందని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకు ఈ ఇచ్చుకోవడం అనేది గొడ్డలిపెట్టు వంటిదని హెచ్చరించారు. బాండ్ల పారదర్శకతకు మసిపూస్తాయని గతంలో నవంబరులోనే ఈకేసు విచారణ సందర్భంగా ఆయన చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని చెప్పవచ్చు. పాలక పక్షంప్రాపకం కోసం పాకులాడని కార్పొరేట్ సంస్థ ఉంటుందా? అని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వంటి ఆర్థికవేత్తలు సందేహాలు వ్యక్తంచేయడం ఈ సందర్భంగా మనం గుర్తుంచుకోవాలి. కార్పొరేట్ చందాలపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనుక ఉండేటటు వంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి, రాజకీయ పార్టీలు కార్య కర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. అదే విధంగా ఓటర్లందరూ విద్యావంతులై, అవినీతి గురించి చైతన్యం కలిగిన వారైతే పరిస్థితి వేరేగా ఉంటుంది.అటు అవినీతికి కళెం పడుతుంది. ఇటు ఎన్నికల వ్యయం తగ్గిపోతుంది. కానీ ప్రస్తుత నేపథ్యంలో అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దడం తక్షణావసరం. అదే సమయంలో ఎన్నికల వ్యయాన్ని అవినీతిని తగ్గించేందుకు సాంకేతికతను వినియోగించడం తప్పనిసరి. ఆధార్‌కార్డుతో ఓటును అనుసంధానించడం వంటి సాంకేతిక చర్యలద్వారా దీనికి పరిష్కారం లభిస్తుందేమోచూడాలి. తగ్గించిన వ్యయాన్ని కూడా పార్టీలు చట్టబద్ధమైన మార్గంలో పొందేందుకు న్యాయమైన విధానాలను ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ●

# మౌలిక సదుపాయాలు పెంచుతున్న ఎల్ఐసి

జి.కిషోర్ కుమార్

మై ఎల్ఐసి మై ప్రైడ్' అనే నినాదంతో మెగా బిజినెస్ డే పేరుతో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో మార్చి 13వ తేదీన దేశవ్యాప్తంగా లక్షలాది నూతన పాలసీలను ఒకే రోజు సమీకరించాలని 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంకల్పించింది. 75 సంవత్సరాల భారత గణతంత్ర సంబరాల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎల్ఐసిలో ఉన్న 8 జోనల్ కార్యాలయాల పరిధిలో ప్రతి జోన్‌లో 75వేల నూతన పాలసీలను మార్చి 13వ తేదీన చేయించాలనే కార్యాచరణ చేపట్టడం జరిగింది. భారతదేశంలో ఇన్సూరెన్స్ వ్యాపారాన్ని సరళీకరించకపోతే భారతదేశంపై సూపర్ 301 ఆంక్షలు విధిస్తామని యూఎస్ వాణిజ్య ప్రతినిధి కార్లహిల్స్ మూడు దశాబ్దాల క్రితం చేసిన ప్రకటనల నుండి నేటి వరకుప్రభుత్వ బీమారంగాన్ని పరిరక్షించేందుకు, అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి, ఆంక్షల నుంచి కాపాడుకునేందుకు సమరశీల పోరాట సంఘంగా 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు ఉన్న పరిణతితో కూడిన రాజకీయ అవగాహన, సైద్ధాంతిక నిబద్ధత, ముందుచూపు సంస్థలో సాధించిన అనేక విజయాలకు పునాది. ముఖ్యంగా కేంద్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ బీమా రంగంపై దాడి అధికమైనది. 2014 వరకు 26 శాతానికే పరిమితమైన విదేశీ పెట్టుబడిని 2015 నాటికి 49 శాతానికి పెంచారు. 2021లో బిజెపి ప్రభుత్వం దానిని 74 శాతానికి పెంచింది. గత దశాబ్దకాలంగా జాతీయ బీమారంగాన్ని బలహీనపరిచేందుకు ప్రైవేట్ బీమారంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పూనుకుంది. ప్రతికూల ఆర్థిక పరిస్థితులలో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పోటీని ఎదుర్కొని ఇప్పటికీ జీవిత బీమా మార్కెట్‌లో పాలసీలలో 71.76 శాతం, ప్రీమియం ఆదాయంలో 62.58 శాతం మార్కెట్ షేర్‌తో లీడర్‌గా కొనసాగుతున్న ప్రభుత్వరంగ ఇన్సూరెన్స్ సంస్థ ఎల్ఐసి. ప్రభుత్వం తీసుకుంటున్న అనేక నిర్ణయాలు ప్రైవేట్ బీమా కంపెనీలను ప్రోత్సహించేవిగా ఉంటున్నాయి. వీటి నుంచి జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని పరిరక్షించుకో





వడానికి ప్రభుత్వ బీమా రంగ ప్రాధాన్యతను, ఎల్ఐసి పాలసీలకున్న ప్రభుత్వ గ్యారంటీను,ప్రజల పొదుపును ఎల్ఐసి కల్పిస్తున్న రక్షణ వంటి అంశాలు మరింత విస్తృతంగా ప్రజలకు వివరించాలి.దేశంలో బ్యాంక్ డిపాజిట్ల తర్వాత ప్రజలు పొదుపు చేసేది అత్యధిక శాతం లైఫ్ ఇన్సూరెన్స్ రంగంలోనే. ఇది దేశీయ మొత్తం పొదుపులో 52లక్షల కోట్లుగా అంటే సుమారు 17.2శాతంగా ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా ప్రభుత్వరంగ ఎల్ఐసి 5.64 లక్షల కోట్లతో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. 2023 సంవత్సరానికి 'ఫార్చ్యూన్ గ్లోబల్-500'జాబితాలో 107వస్థానాన్ని 2024 సంవత్సరంలో అంతర్జాతీయంగా బలమైన బ్రాండ్‌ల జాబితాలో 23వస్థానాన్ని భారతదేశ ఫార్చ్యూన్-500 కంపెనీలలో 3వస్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రపంచంలోనే 4వ అతిపెద్ద లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థగా ఎల్ఐసి ఆవిష్కృతమైంది. 31 మార్చి 2023 నాటికి దేశ ఆర్థికరంగాభివృద్ధికి ప్రజల శ్రేయస్సుకోసం 43, 97,204.59 కోట్ల రూపాయల నిధులను పెట్టుబడులుగా ఉంచింది. ఎల్ఐసి మొత్తం పెట్టుబడులలో 17,49,886 కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలుగాను, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ ఇతర గ్యారెంటీ 10,68,013 కోట్లు, హౌసింగ్ ప్రాజెక్టుల్లో 73,583 కోట్లు, విద్యుత్ రంగంలో 1,14,329 కోట్లు,నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి 696 కోట్లు, రహదారులు, పోర్టులు,బ్రిడ్జిలు,రైల్వేల అభివృద్ధికి 82,136 కోట్లు, టెలికం, ఇతర రంగాల అభివృద్ధికి 48,672 కోట్లు మొత్తంగా 31.03.2023 నాటికి 31,37,315 కోట్లు దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయం.అన్ని వర్గాల ప్రజానీకానికి అందుబాటులో ఉండేలా 38రకాల ఆకర్షణీయమైన పథకాలను కలిగి ఉన్న ఎల్ఐసి, ఇటీవల కాలంలో ప్రజల ఆకాంక్షల మేరకు మరిన్ని నూతన పథకాల రూపకల్పనతో ముందుకు సాగుతోంది. వివిధ రకాల పథకాల కలయిక, పాలసీదారులకు నచ్చేవిధంగా నూతన పథకాలను ప్రవేశపెట్టడం, మెరుగైన సేవలందించడానికి డిజిటల్ టెక్నాలజీ వినియోగం,13 లక్షల74వేల మంది సుశిక్షితులైన ఏజెంట్ మిత్రుల ద్వారా ఎల్ఐసి పథకాల పంపిణీపెట్టుబడులపై నాణ్యతతో కూడిన లాభాలు, నియంత్రణా వ్యవస్థల మార్పుకు తగినట్టుగా ఆర్గనైజేషన్ తీర్చిదిద్దే వ్యూహాలపై దృష్టి పెట్టడం కొనసాగుతోంది. దేశం మొత్తం పొదుపులో జీవిత బీమాను 3వ అతిపెద్ద పొదుపుసాధనంగా తీర్చిదిద్దిన ఘనత ఆరుదశాబ్దాలపైగా ప్రభుత్వరంగ ఎల్ఐసి చేసిన అవిరళ కృషిలో భాగమే. ●

# ఇంకా ఆధిపత్యధోరణి తగ్గని అమెరికా

కనుమ ఎల్లారెడ్డి

ఈ విశ్వంలోనే అమెరికా అత్యంత బలోపేతమైన దేశం అటు సాంకేతిక పరిజ్ఞానం లోను, ఇటు సైనిక సంపత్తిలోనూ తిరుగులేనిది. అంతరిక్షంలో ప్రయోగాలు ఏ దేశానికి సాధ్యం కాని కార్యాలను చేపట్టి విజయం సాధించటం అమెరికా సొత్తు. విశ్వమంతా ఏకమైనా అమెరికా కించిత్ కూడా తొణకదు. ఆ మాటకొస్తే ఏ దేశం కూడా దాని ముందు నిలవడానికి కూడా సాహసించదు. మాటలతో, విమర్శలతో అమెరికాపై దాడిచేస్తుంటాయే కాని ప్రత్యక్షంగా ఏమి చేయజాలవు. ఖండాలు ఏకమైన దుర్భేధ్యమైనా దాని కోట బీటలు వారదు. అమెరికా పౌరులకు కాని ఆమెరికాను సందర్శించడానికి వచ్చిన విదేశీ పౌరులకు కాని నష్టం వాటిల్లితే తగిన చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా అమెరికా పౌరులకు ఇతర దేశాల నుంచి పొరపాటున ఏమైనా జరిగితే మాత్రం దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అందుకే పౌరులు భయభక్తులతో నడుచుకుంటారు. దేశాలను పైకి తేవాలన్నా అధఃపాతాళానికి తొక్కాలన్నా అది అమెరికాకే సాధ్యం. అందునిమిత్తం ఏదేశం కూడా అమెరికాతో పోరు సల్పడానికి సిద్ధంగా ఉండవు.ఒకవేళ ఏదైనా అమెరికాకు నష్టం వాటిల్లితే మాత్రం దాని పర్యవసానాలు తీవ్రాతి తీవ్రం. ఉదాహరణకు జపాన్ ఉండబట్టలేక అమెరికాలోని పెరల్ హార్బర్‌పై దాడిచేసి చంకలు గుద్దుకుంటుంటే అమెరికా వేచి చూసింది. ఆదేశంలోని హీరోషిమ, నాగసాకి పై బాంబు దాడిచేసి, అమెరికా అంటే ఏమిటో రుచి చూపించింది. ఇప్పటికీ ఆ దాడిని చూసి, ఆ సంఘటన గుర్తుకు వచ్చి,ఆనాటి సన్నివేశాలను చూసి జపాన్ భీతిల్లి పోతోంది. అయితే జపాన్ పునర్నిర్మాణం కష్టం అనుకుంటున్న తరుణంలో, ఎవరికీ సాధ్యంకాని రీతిలో జపాన్ ప్రజలు కష్టపడి, తమ శక్తిసామర్థ్యాలను సాంకేతికతను అందిపుచ్చుకుని జపాన్‌ను ఒక అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దారు. అంటే అక్కడి ప్రజల నేర్పరితనం అటువం టిది. అమెరికా చేసిన గాయాలు ఇంకా మానిపోలేదు. అందుకే ఇప్పటికీ ఆమెరికాను పల్లెత్తు మాట జపాన్ అనదు అనలేదు కూడా. జపాన్ దారిలోనే ఎన్నోదేశాలు ఉన్నాయి. అమెరికాను ఏ దేశం కూడా కలలో కూడా దెబ్బ తీయలేదు. ఆసియా ఖండంలో చైనా, భారత్ పెద్ద దేశాలు అయినా అమెరికాతో సయోధ్యనే పెంచుకుంటున్నాయి.చైనా కొంచెం విర్రవీగి అది మాటల వరకే ఆ కోవలోకి ఉత్తర కొరియా కూడా వస్తుంది. చైనా,ఉత్తరకొరియా ఏకమైనా అమెరికా ముందు నిలవలేవు. ఆ సంగతివాటికి కూడా తెలుసు. అందుకే పాక్ ఈ రెండు దేశాల పంచన చేరుతుంది.అటు అమెరికాతో కూడా స్నేహం పెంచుకుంటుం ది. ఒకప్పుడు అమెరికాను ఎదుర్కోవాలి అంటే సోవియెట్ రష్యానే ధీటు అనే పేరు వినపడింది. అప్పట్లో ఆమెరికా, రష్యా కొన్ని ధీటైన కార్యకలాపాలు చేశాయి.ద్వీధ్రువ ప్రపంచం అనేవిధంగా అమెరికాఉంటే, సామ్యవాద దేశంగా కమ్యూనిస్టు దేశంగా రష్యా రూపాంత రం చెందాయి. ఆ తరుణంలో అమెరికా పంచన కొన్ని దేశాలు, రష్యా పంచన కొన్ని దేశాలు చేరడం మొదలు పెట్టాయి. ఇక ఇండియా వంతువచ్చేసరికి అప్పటి నెహ్రు అలీన విధానం ప్రకటించారు. దీనినే 'నామ్' అంటాం.తటస్థ విధానం అనుసరిస్తాం అన్నాడు.పాక్ విషయానికి వస్తే అది జిత్తుల మారి వైఖరి అనుసరించిందని చెప్పవచ్చు. అమె రికా,రష్యా వత్తిడి చేయడంతో అది గోడమీద పిల్లివాటం ప్రదర్శించింది. అది చూసి ఇండియా పాక్‌కు తెలుపు ఏదో నలుపు ఏదో తెలియని కబోది పాత్రను పోషించింది. అని వ్యంగ్యంగా అనడంతో పాక్ అమెరికా వైపు దూకేసింది. అప్పటినుంచి వాటి స్నేహంమొదలైయింది. ఈ తరుణంలో అంతర్జాతీయ రాజకీయాలు మారిపోయాయి.రష్యా, భారత్‌ల మధ్య అపురూప స్నేహం ఏర్పడటం, రష్యాకు బాసటగా భారత్, భారత్‌కు బాసటగా రష్యానిలిచాయి. ఇదే అదనుగా పాక్, అమెరికా బంధం బలపడింది.అనేక శిఖరాగ్ర సమావేశాలలో కాశ్మీర్‌మాదే అనే తప్పుడు మాటను తీసుకువచ్చి అదే పాట పాడుతోంది. ఇదంతా అమెరికా తన పక్షం ఉందనే మిషతో సాగింది.పాక్‌లో ఉగ్రవాదం పెట్రేగి పోవడంతో అదిభారత్‌పై నెట్టాలి అనిచూసి భంగపడింది. ఇదంతా అమెరికా గమనించింది. పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా అయింది. అప్పుడప్పుడు చైనా, భారత్‌ను కవ్విస్తుండటంతో పాక్, చైనాకు దగ్గర అయింది. ఇప్పుడిప్పుడే ఉత్తర కొరియా, చైనా,రష్యా దగ్గరై అమెరికా ప్రభావం తగ్గించాలని చూశాయి.కాని అది సాధ్యపడలేదు.ఫ్రాన్స్,బ్రిటన్, జర్మనీ, బెల్జియం మొదలగు బలమైన దేశాలు అమెరికాకే మద్దతు.ఒక్క ఆసియాలో మాత్రం చైనా పాక్ దేశాలు ఒకటయితే భారత్, అమెరికా స్నేహం బలపడింది. అమెరికా, భారత్‌కు తోడు అవడంతో పాక్ మెల్లగా అమెరికా దగ్గర చేరింది. ఏనాడూ ఒకటికాని చైనా, ఉత్తరకొరియా,రష్యాలు కొన్నికొన్ని సందర్భాల్లో వాటి వైఖరి నచ్చక మిన్నకుండిపోయాయి.ఈదిశలో రష్యా,ఉక్రెయిన్ యుద్ధం సంభవించడం,ఉక్రైన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా, చేస్తుండటంతో,ఉక్రెయిన్ లొంగక ధీటుగా పోరాటం చేయడం ఆశ్చర్యం కలిగించింది.అమెరికా ఆయుధ సంపత్తి చూసి ఉక్రైన్ రెచ్చిపోతోంది.రష్యాకు అదే మింగుడు పడటంలేదు.అమెరికా ఆయుధాల ముందు రష్యా ఆయుధాలు డీలపడ్డాయి. ఉక్రెయిన్ తీవ్రంగా ప్రతిఘటిస్తూ ఉండటంతో పరోక్షంగా అమెరికాదే పై చేయి అనిపిస్తోంది. ఈ యుద్ధం అంతాచైనా, ఇటు ఉత్తర కొరియా గమనిస్తూ ఉన్నాయి. ఉక్రైన్‌కు అమెరికా క్షిపిణులు,ఆయుధాలు, డ్రోన్లు వచ్చిచేరడంతో యుద్ధం భీకరంగా సాగుతోంది. అందుకే చైనా, ఉత్తర కొరియాలు అమెరికాపై దాడిచేయకుండా కేవలం మాటల తూట ద్వారా దాడి చేస్తూ ఆనందిస్తున్నాయి. అమెరికా తలచుకుంటే ఉక్రేయిన్‌దే పైచేయి అవుతుంది కానీ రష్యాకింద కొన్ని దేశాలుచేరి అమెరికాపై దాడి చేయవచ్చు. కాని అమెరికాతో పెట్టుకుంటే కోలుకోలేని స్థితిలో ఉంటామని ఆయా దేశాలు గ్రహించి ఉండవచ్చు. అందునిమిత్తమే చైనా,ఉత్తర కొరియాలు కూడా మౌనంగా వుండిపోయాయి. అమెరికాతో పెట్టుకుంటే నాశనమే తప్పా ప్రయోజనం ఉండదు. ఎంతసేపు స్నేహ వైఖరితో సాగించాల్సిందే. ఒకవేళ ఆమెరికాను ఏకాకి చేయాలి అన్నా ఏ దేశంముందుకురాదు. ఏదేశానికి లేని క్షిపిణులు, డ్రోన్లు, బాంబులు వీటికితోడు అత్యద్భుత టెక్నికల్ నేపథ్యం, మంచి నెట్‌వర్క్ అమెరికాకు సొంతం. అందరూ అంటారు అమెరికాతో పెట్టుకుంటే వినాశనమేనని. ఇటువంటి వ్యాఖ్యనే అమెరికా అధ్యక్షుడు బైడెన్ కూడా 'అమెరికాపౌరులకు ఎవరైనా,ఏదేశమైననష్టం కలిగిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారు' ఈమాటలు సత్యం. ●

# హర్యానా సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్ రాజీనామా

**కొత్త సిఎంగా నాయిబ్‌సింగ్ సైనీ**
**ముఖ్యమంత్రిగా రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం**
**ఒబిసి తెగకు ప్రాధాన్యమిచ్చిన బిజెపి హైకమాండ్**



**చండీఘర్, మార్చి 12:** హర్యానాలో బిజెపి రాజకీయాలు హటాత్తుగా మారిపోయాయి. ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను గమనించిన బిజెపి హైకమాండ్ హటాత్తుగా ముఖ్యమంత్రిని మార్చేసింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మనోహర్‌లాల్ ఖట్టర్ రాజీనామా చేసారు. ఆయన మంత్రివర్గం కూడా రాజీనామాలను గవర్నర్‌కు అందజేసింది. రైతు ఆందోళనలు సద్దుబాటుచేయడంలో వైఫల్యంతో పాటు దుష్యంత్ చౌతాలతో పొడసూపిన అభిప్రాయ భేదాలు, ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుండటాన్ని బిజెపి హైకమాండ్‌తీవ్రంగా పరిగణించింది. ఈపరిణామాలు రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావంచూపిస్తాయని భావిస్తూ వెంటనే ముఖ్యమంత్రిని మార్చేసింది. హర్యానాలో ఎనిమిదిశాతం జనాభా ఉన్న సైని తెగను ఆకట్టుకునేందుకు బిజెపిలోనే ఉన్న ఒబిసి నేత, హర్యానా బిజెపి అధ్యక్షుడు నాయిబ్‌సింగ్ సైనీని ఎంపికచేసింది. ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఆయన మంత్రివర్గం తమతమ రాజీనామాలు సమర్పించిన తర్వాత ఈపరిణామాలు వేగంగా ముందుకు కదిలాయి. సైనీ సాయంత్రం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసారు. సైనీ ప్రస్తుతం కురుక్షేత్ర ఎంపిగా ఉన్నారు. రాష్ట్ర బిజెపి శాసనసభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలు సుభాష్ సుధా, జెపి దలాల్‌లు నాయకుని ఎంపిక సమావేశం మీడియాకు వెల్లడించారు. మనోహర్‌లాల్ ఖట్టర్‌కు అత్యంత సన్నిహితుడిగా సైనీకి పేరుంది. ఈ ఏడాది అక్టోబరులోనే ఖట్టర్ పదవీకాలం పూర్తి కానుంది. అయినా కూడా బిజెపి హైకమాండ్ సీఎంను బదలాయించాలని బలంగా విశ్వసించింది. గత ఏడాది అక్టోబరులోనే బిజెపి హైకమాండ్ ఒబిసి నాయకుడిగా ఉన్న సైనిని పార్టీ యూనిట్ చీఫ్‌గా నియమించింది. ఓంప్రకాష్ ధంకర్‌స్థానంలో సైనీ బిజెపి రాష్ట్రచీఫ్‌గా పని చేసారు. బిజెపి, జెజెపి కూటమిలో అభిప్రాయ భేదాలు పెరిగాయి. సీట్ల ఎంపికపరంగా లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అభిప్రాయభేదాలు మరింతపెరిగాయి. రాష్ట్రంలో బలీయంగా ఉన్న జాట్ మద్దతుతోనే బిజెపికి ఇప్పటివరకూ సానుకూలం అయింది. అయితే వీటి ఓట్లు ఇపుడు కాంగ్రెస్, జెజెపి, ఐఎన్ఎల్‌డిలమధ్య చీలిపోయాయి. అందువల్లనే సైనీ తెగకు చెందిన ఓబిసి నేతను ఎంపికచేసిన ఆ వీరిక ప్రభావం రాకుండా జాగ్రత్తపడింది. హర్యానాలోని ఉత్తర జిల్లాలు అంబాలా, కురుక్షేత్ర, హిసార్ మరికొన్ని జిల్లాల్లో సైనీ తెగ ప్రభావం అధికంగా ఉంటుంది. ఖట్టర్‌కేబినెట్‌లోకూడా సైనీ 2014, 2019 మద్యకాలంలో మంత్రిగాపనిచేసారు. 2019లో లోక్‌సభకు కురుక్షేత్రనుంచి ఎన్నికయ్యారు. బిజెపిలో సైనీ అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర బిజెపి కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శిగా చేసారు. బిజెపి జిల్లా యూత్‌వింగ్‌కు 2002లో ప్రధాన కార్యదర్శిగాపనిచేసారు. అంబాలా జిల్లాకు అధ్యక్షుడుగా ఎక్కువ కాలం కొనసాగారు. 2014లో నారాయణ్‌ఘర్ అసెంబ్లీ స్థానం నుంచి గెలిచారు. మొదటిసారి బిజెపి రాష్ట్రంలో పాలన పగ్గాలుచేపట్టిన ప్రభుత్వంలో సైని ఉన్నారు. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లో సైనీ తన కాంగ్రెస్ ప్రత్యర్థి నిర్మల్‌సింగ్‌పై కురుక్షేత్ర స్థానంలో పోటీచేసి 3,84,591 ఓట్ల తేడాతో గెలిచారు.

అనంతరం రాష్ట్రగవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరడం, రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో సైనీ ముఖ్యమంత్రిగాప్రమాణం చేయడం జరిగిపోయాయి. బిజెపి నాయకులు కన్వర్‌పాల్, మూల్‌చంద్‌శర్మలు కూడా హర్యానా మంత్రులుగా ప్రమాణం చేసారు. మొత్తం నలుగురు బిజెపి ఎమ్మెల్యేలు ఒక స్వతంత్ర ఎమ్మెల్యే మంత్రులుగా ప్రమాణంచేసారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రి అర్జున్ ముండా, బిజెపి జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్‌లు కూడా పాల్గొన్నారు.

# నేను అధికారంలోకి రాగానే.. ఆ 'బందీ'లను విడిపిస్తా: ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 12:** 2021లో కేపిటల్ హిల్‌పై జరిగిన దాడిలో భాగమై జైలుకెళ్లిన వారిని విడిపిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మరోసారి ఎన్నికైతే తాను తీసుకునే మొదటి చర్యల్లో అదీ ఒకటని వెల్లడించారు. ఈ సందర్భంగా జైలు శిక్ష అనుభవిస్తోన్న వారిని బందీలు అని అభివర్ణించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 'సరిహద్దులను మూసివేయడం, అన్యాయంగా జైల్లో ఉంచిన జనవరి 6 బందీలను విడిపించడం మీ తదుపరి అధ్యక్షుడిగా నేను తీసుకునే తొలి నిర్ణయాలు' అని ప్రజలనుద్దేశించి పేర్కొన్నారు. 2021 జనవరి 6న ట్రంప్ తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించిన కొద్ది గంటలకే అమెరికా కేపిటల్ భవనంపై భీకర దాడి జరిగిన విషయం విదితమే. బైడెన్ విజయాన్ని ధ్రువీకరించేందుకు కాంగ్రెస్ సమావేశమైన వేళ, వేలాది మంది ట్రంప్ మద్దతుదారులు భవనంలోకి దూసుకెళ్లారు. ఈ ఘటన యావత్ ప్రపంచాన్ని దాగ్భ్రాంతికి గురిచేసింది. ఈ కేసులో ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదయ్యాయి. కానీ ట్రంప్ వాటిని తోసిపుచ్చారు. ఉద్దేశపూర్వకంగానే డెమోక్రాట్లు తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఆ రోజు దాడిలో పాల్గొన్నవారిని విడిపిస్తానని ట్రంప్ వెల్లడించడం ఇదే తొలిసారి కాదే. గతంలో కూడా ఈ తరహా వాగ్దానాలు చేశారు.

# హైతీలో సంక్షోభం.. ఆ దేశ ప్రధాని రాజీనామా!



**హైతీ, మార్చి 12:** హైతీలో గత కొన్ని వారాలుగా నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో సాయుధ గ్యాంగుల ఒత్తిడికి దేశాధినేత తలొంచారు. ప్రధాని పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు అరియల్ హెన్రీ ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సలహాదారు జోసఫ్ జూనియర్ ధ్రువీకరించారు. సరికొత్త తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడే వరకు మాత్రం ఆయనే పదవిలో కొనసాగుతారని వివరించారు. సోమవారం గయానా అధినేత, కరేబియన్ కమ్యూనిటీ చైర్మన్ ఇర్ఫాన్ అలీ మాట్లాడుతూ హెన్రీ పదవిని వీడతారని వెల్లడించారు. కరేబియన్ దేశాల సమూహారమైన 'కారికామ్' భేటీ అయింది. హైతీలో ఎన్నికల కోసం అధికార మార్పిడికి కౌన్సిల్ ఏర్పాటు చేయడం, ఎన్నికల నిర్వహణపై చర్చించింది. అదే సమయంలో తాత్కాలిక ప్రధాని ఎవరన్న అంశంపై చర్చించారు. హైతీలోని సాయుధ ముఠాలతో పోరాడేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా కార్యక్రమం సాయం తీసుకునేందుకు ప్రధాని అరియల్ హెన్రీ ఇటీవల కెన్యాకు వెళ్లారు. ఆ దేశం నుంచి వెయ్యి మంది పోలీసు అధికారు లను రప్పించి హైతీలో సాయుధ గ్యాంగులను అణచివేసేలా ఓ ఒప్పందంపై సంతకం చేశారు.

సరిగ్గా అదే సమయంలో దేశ రాజధాని పోర్ట్ ఓ ప్రిన్స్‌లో ఒక్కసారిగా అల్లర్లు చెలరేగాయి. ప్రధాన కారాగారంపై దాడి చేసి దాదాపు 4వేల మంది కరుడుగట్టిన ఖైదీలను సాయుధ గ్యాంగులు విడిపించాయి. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. వీరంతా కలిసి రాజధానిని పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకొన్నారు. ప్రధాని రాజీనామా చేయాలని దుండగులు డిమాండ్ చేస్తున్నారు. జిమ్మీ చెరిజియర్ అలియాస్ బార్బెక్యూ అనే మాజీ పోలీస్ అధికారి ఈ అల్లలర్లకు ప్రధాన కారకుడని అనుమానిస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు, ప్రధాన రహదారు, పోలీసు స్టేషన్‌పై సాయుధుల దాడులు పెరిగిపోయాయి. దీంతో ప్రధాని హెన్రీ అమెరికాలో నిలిచిపోవాల్సి వచ్చింది. మరోవైపు సుదీర్ఘకాలంగా దేశంలో ఎన్నికలు జరగనీయకుండా ఆయన వాయిదా వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

# సిఎఎకు కొత్త పోర్టల్, వెబ్‌సైట్

**దరఖాస్తుల కోసం ఏర్పాటు**

**న్యూఢిల్లీ, మార్చి 12:** సార్వత్రిక ఎన్నికలకు ముందు పౌరసత్వ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌ల నుంచి భారత్‌కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు మనదేశ పౌరసత్వాన్ని కల్పించడం లక్ష్యంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ క్రమంలోనే సిఎఎ కింద దరఖాస్తుల స్వీకరణ కోసం కేంద్ర హోం మంత్రిత్వశాఖ మంగళవారం కొత్త వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. దీంతోపాటు సిఎఎ 2019 పేరుతో మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు కేంద్రం ఈ చట్టం తెచ్చింది. 2014 డిసెంబర్ 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మనదేశానికి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి.

**పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలంటే..**

ఇందుకోసం కొత్తగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్‌కు వెళ్లాలి. ఇందులో సిఎఎ, 2019 కింద భారత పౌరసత్వం కోసం దరఖాస్తుల సమర్పణ బటన్‌పై క్లిక్ చేయాలి. మొబైల్ నంబరు, క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేస్తే తదుపరి పేజీ ఓపెన్ అవుతుంది. అక్కడ పేరు, ఈ మెయిల్ ఐడి ఇతర వివరాలను నమోదు చేసి సెక్యూరిటీ కోడ్‌ను ఎంటర్ చేయాలి. వివరాలన్నీ సరిచూసుకున్న తర్వాత సబ్మిట్ బటన్‌ను క్లిక్ చేసే ఈ మెయిల్, మొబైల్‌కు ఓటిపి వస్తుంది. ఓటిపిని వెరిఫై చేసిన తర్వాత అదనపు వెరిఫికేషన్ కోసం క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. వెరిఫికేషన్ పూర్తయిన తరువాత పేరుతో లాగిన్ అయి కొత్త దరఖాస్తు బటన్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మీ బ్యాక్‌గ్రౌండ్, ఏదేశానికి చెందినవారు, భారత్‌కు ఎప్పుడు వచ్చారు? ఎప్పటి నుంచి ఇక్కడ ఉంటున్నారు? వంటి ప్రశ్నలకు సమాధానమిచ్చి పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలి. అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ప్రభుత్వాలు జారీ చేసిన పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రం లేదా ఇతర గుర్తింపు పత్రాలను పౌరులు సమర్పించాల్సి ఉంటుంది. దీంతోపాటు 2014 డిసెంబర్ 31కి ముందే భారత్‌లోకి ప్రవేశించారని రుజువు చేసే డాక్యుమెంట్లను ఇవ్వాలి. అంటే, దేశానికి వచ్చిన సమయంలో వీసా కాపీ, ఇమ్మిగ్రేషన్‌స్టాంప్, భారత్‌లో జారీ చేసిన రేషన్‌కార్డ్, ఇక్కడే జన్మిస్తే జనన ధృవీకరణపత్రం, రిజిస్టర్ రెంటల్ అగ్రిమెంట్, పాన్‌కార్డు, విద్యుత్ బిల్లులు, బీమా పాలసీలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ, మ్యారేజ్ సర్టిఫికేట్ ఇలాఏదైనా గుర్తింపు కార్డును సమర్పించాలి.

# సిఎఎ అమలుపై సుప్రీంకోర్టులో సవాల్

**పిటిషన్ వేసిన ఐఎంయూఎల్**
**పలు రాష్ట్రాలలో నిరసనలు**



**న్యూఢిల్లీ, మార్చి 12:** మోడీ సర్కార్ వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం అమలుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయడాన్ని ముస్లిం సంస్థ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పిటిషన్ వేసింది. సిఎఎ అమలును తక్షణమే నిలిపివేయాలని, ఇది రాజ్యాంగ విరుద్ధమైందని, ముస్లిం సమాజంపట్ల వివక్షతను చూపుతుందని పేర్కొన్నారు. డిసెంబరు 31, 2014లోపు బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్తాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వాన్ని కల్పించేసవరణ బిల్లును 2019లో పార్లమెంట్ ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. దీని ప్రకారం ఆ దేశాల్లో మైనార్టీలైన హిందూ, సిక్కు, పార్సీ, బౌద్ధ, జైన్, క్రైస్తవులకు భారత పౌరసత్వం లభిస్తుంది. అయితే ఈ సవరణ చట్టాన్ని 2019లో సవాల్ చేసిన పార్టీల్లో ఐయుఎంఎల్ ఒకటి. ఈ చట్టంలో ముస్లింలను చేర్చలేదని, రాజ్యాంగంలో సమానత్వపు హక్కు కల్పించే ఆర్టికల్ 14కు విరుద్ధమని వాదించింది. ఇంతకు ముందు చట్టం అమలులోకి రాదని కోర్టుకు కేంద్రం తెలిపింది. చట్టం రాజ్యాంగ చెల్లుబాటుకు వ్యతిరేకంగా పెండింగ్‌లో ఉన్న 250 పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చేవరకు సిఎఎ అమలు నిలిపివేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజ్యాంగపీఠిక భారత్‌లౌకిక దేశమని, అందువల్ల ఆమోదించిన ఏదైనా చట్టం మతానికి, తటస్థంగా ఉండాలని పిటిషన్‌లో పేర్కొంది. సిఎఎ అమలుపై కేంద్రం ప్రకటనతో దేశంలోని పలు ప్రాంతాల్లో వేడుకలు, నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ప్రకటన తర్వాత బెంగాల్‌లోని మతువా కమ్యూనిటీ సభ్యులు, భోపాల్‌లో నివసిస్తున్న సింధీ శరణార్థులు వేడుకలు నిర్వహించారు. అయితే మరికొన్ని ప్రాంతాల్లో ప్రజలు భిన్నంగా స్పందించారు. సరిహద్దు రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున వలసలకు దారితీస్తుందనే కారణంతో సిఎఎను వ్యతిరేకిస్తూ అసోంలో నిరసనలు చెలరేగాయి. దేశంలోని ఇతర ప్రాంతాల్లో, ముస్లిం సమాజంపై చట్టం వివక్ష చూపుతుందని నిరసనకారులు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ఈ చట్టాన్ని అమలు చేస్తుండడంతో అధికార బిజెపిపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. అసోం, పశ్చిమబెంగాల్‌లో ఓటర్లను చీల్చడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆరోపించారు. బిల్లును డిసెంబర్ 2019లో ఆమోదించిన సర్కార్ మూడు నుంచి ఆరు నెలల్లో అమలు చేయాలి. కానీ 4 సంవత్సరాల మూడు నెలలు తీసుకుంది. ఈ కాలంలో సుప్రీంకోర్టు నుంచి మోడీ ప్రభుత్వం తొమ్మిదిసార్లు పొడిగింపు కోరింది. గత రాత్రి నిబంధనలను విడుదల చేసింది అని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్ ట్వీట్ చేశారు.

# ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ల పెళ్లి.. 250 మంది పోలీసుల బందోబస్తు!



**న్యూఢిల్లీ, మార్చి 12 :** గ్యాంగ్‌స్టర్ సందీప్ అలియాస్ కాలా జాతేడి, మహిళా క్రిమినల్ అనురాధ చౌదరి అలియాస్ 'మేడమ్ మింజ్'ల వివాహం మంగళవారం ఢిల్లీలో జరిగింది. ద్వారకా సెక్టార్-3లోని సంతోష్ గార్డెన్, బాంక్వెట్‌హాల్ వీరి పెళ్లి వేదికగా మారింది. సందీప్ తరఫు న్యాయవాది రూ.51 వేలు చెల్లించి ఈ హాల్‌ను బుక్ చేశాడు. ఈ వివాహానికి సందీప్ కుటుంబం 150 మంది అతిథులను ఆహ్వానించారు. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న ఓ గ్యాంగ్‌స్టర్, బెయిల్‌పై ఉన్న ఓ మహిళా క్రిమినల్‌కు వివాహం నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఢిల్లీ పోలీసులు వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించారు. గ్యాంగ్‌స్టర్‌కు ఉన్న నేరచరిత్ర, కేసులను దృష్టిలో పెట్టుకుని గ్యాంగ్‌వార్ జరిగే అవకాశం, లేదా కస్టడీ నుంచి నిందితుడు తప్పించుకునేందుకు తావివ్వకుండా ఢిల్లీ పోలీసులు పకడ్బందీ ఏర్పాటు చేశారు. ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్, స్పెషల్ స్టాఫ్, క్రైమ్ బ్రాంచ్‌ల బృందాలు రంగంలోకి దిగాయి. డ్రోన్లు, సిసిటివి కెమెరాలు, మెటల్ డిటెక్టర్లు, సాయుధ బలగాలు మొహరించాయి. 250 మందికిపైగా పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. వేదిక వద్ద రెండు డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్‌లను ఏర్పాటు చేశామని, వివాహానికి హాజరైన ప్రతిఒక్కరూ దాని గుండా వెళ్లాల్సి ఉంటుందని ఢిల్లీ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. కాగా హర్యానాలోని సోనిపట్‌కు చెందిన సందీప్ ఒకప్పుడు అతని తలపై రూ. 7 లక్షల రివార్డుతో వాంటెడ్ క్రిమినల్. తీహార్ జైలులో ఉన్న సందీప్.. పెళ్లి కోసం ఢిల్లీ కోర్టు ఆరు గంటల పెరోల్ ఇచ్చింది. ఇక 'రివాల్వర్ రాణి'గా పేరొందిన అనురాధ చౌదరి అనేక కేసుల్లో నిందితురాలిగా ఉంది. ప్రస్తుతం ఆమె బెయిల్‌పై ఉన్నారు. నాలుగేళ్లుగా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌కు సందీప్ అత్యంత సన్నిహితుడు. ఇతడిపై దోపిడీ, హత్య, హత్యాయత్నం వంటి కేసులున్నాయి.

# బాల్యవివాహాల రద్దును స్వాగతించిన ముస్లిం రాష్ట్రీయమంచ్

**గువాహతి, మార్చి 12:** రాష్ట్రంలోనిముస్లిం సంఘం ప్రభుత్వం బాల్యవివాహాల రద్దుకు మద్దతు పలికింది. వివాదాస్పదంగా మారిన అస్సాం ముస్లిం వివాహాలు, విడాకుల రిజిస్ట్రేషన్ చట్టం రద్దుకు ముస్లిం రాష్ట్రీయమంచ్ ఇందుకు పూర్తిగా మద్దతునిచ్చింది. ఆర్‌ఎస్‌ఎస్‌కు అనుబంధంగా ఉన్న ఈ సంస్థ దశాబ్దాలుగా కొనసాగుతున్న బాల్యవివాహాలకు ఈ చట్టం రద్దుతో తెరపడిందని పేర్కొంది. ముస్లిం బాలబాలికలు ఒక ప్రమాదంనుంచి బయటపడినట్లయిందని మంచ్ అస్సాం యూనిట్‌కన్వీనర్ అల్కాస్ హుస్సేన్ అన్నారు. ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని, ఐదారేళ్ల వయసున్న బాలికల వివాహాలను రద్దుచేయడం మంచినిర్ణయమన్నారు. 2026 నాటికి పూర్తిగా నిర్మూలన జరగాలనే ఆశిస్తున్నట్లు తెలిపారు. కొందరు ముస్లిం ఎమ్మెల్యేలు తమ బ్రాండ్ రాజకీయాలకోసం తపనపడుతున్నారని, ముస్లిం పిల్లలపట్ల వారంతా ఏనాడూ శ్రద్ధచూపించలేదని పేర్కొన్నారు. అయితే ఆలిండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ మాత్రం ఈ చట్టరద్దుపట్ల ఎలాంటి ప్రకటన చేయలేదు. విజయావకాశాలను బట్టే అస్సాంలోని 11 స్థానాలకు లోక్‌సభ అభ్యర్థులు ఎంపిక జరిగిందని, రాష్ట్రంలో మూడోవంతు జనాభా ఉన్నప్పటికీ ముస్లింలకు కేటాయించకపోవడం అనేది ఎంతమాత్రం సముచితం కాదని, విజయావకాశాలు బట్టే ఛాన్స్ లభిస్తుందన్నారు. బిజెపి మిత్రపక్షంగా ఉన్న అసోం గణపరిషద్ ముస్లిం మెజార్టీ ఉన్న నియోజకవర్గం ధుబ్రిలో ఒక ముస్లిం అభ్యర్థినే పోటీకి దించింది.



# ఇసితో గూగుల్ జట్టు

**ఎన్నికల్లో తప్పుడు సమాచారానికి చెక్**

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎన్నికల సంఘంతో గూగుల్ జట్టు కట్టింది. ఎన్నికల సమయంలో తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడంలో భాగంగా కొన్ని నిబంధనలు రూపొందించింది. అధీకృత సమాచారం మాత్రమే ప్రజల్లోకి వెళ్లేలా చేపట్టటంతోపాటు ఏఐని వినియోగించిన రూపొందించే వీడియోలకు లేబుల్ వేయాలని నిర్ణయించింది. ఎన్నికల్లో పారదృకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. ఓటరు పేరు ఎలా నమోదు చేసుకోవాలి? ఎలా ఓటు వేయాలి? వంటి సమాచారాన్ని సులువుగా తెలుసుకోవడం కోసం ఈసీతో జట్టుకట్టిన్లు గూగుల్ తెలిపింది. ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఈ సమాచారం లభిస్తుందని పేర్కొంది. ఏఐని వినియోగించి రూపొందించే కంటెంట్‌ను గుర్తించడం సులభతరం చేసినట్లు గూగుల్ తెలిపింది. డీప్‌ఫేక్ మార్ఫింగ్ చేసిన మీడియాను కట్టడి చేసినట్లు పేర్కొంది. యూట్యూబ్‌లోని ఏఐ ఫీచర్లతో క్రియేట్ చేసిన కంటెంట్‌కు ఇప్పటికే లేబుల్ వేయడం ప్రారంభించామని వెల్లడించింది. గూగుల్‌కు చెందిన ఏఐజెమినిపై విమర్శల నేపథ్యంలో గూగుల్ మరో నిర్ణయం తీసుకుంది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా గూగుల్ ఆంక్షలు విధించింది. యూట్యూబ్, గూగుల్ సెర్చ్‌లో ఎన్నికలకు సంబంధించిన వార్తలు, సమాచారం ఇవ్వకుండా అధీకృత వేదికల నుంచే డిస్‌ప్లే అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

# రూ. 480 కోట్ల డ్రగ్స్ పట్టివేత..ఆరుగురు పాకిస్థానీల అరెస్టు!

**అహ్మదాబాద్, మార్చి 12:** అరేబియా సముద్రంలో ఇండియన్ కోస్ట్‌గార్డ్, గుజరాత్ ఏటీఎష్ ఎటీఎస్ ఎన్‌సీబీ సంయుక్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఈ జాయింట్ ఆపరేషన్‌లో ఆరుగురు పాకిస్తానీ పౌరులను అదుపులోకి తీసుకోవడంతోపాటు పెద్ద ఎత్తున డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. ఈ విషయాన్ని ఎన్‌సీబీ అధికారులు సమాచారం అందించారు. అయితే, అరస్టయిన పాకిస్తానీల నుంచి రూ. 480 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భారత్‌కోస్ట్ గార్డ్, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ సంయుక్తంగా అంతర్జాతీయ సముద్ర సరిహద్దురేఖకు సమీపంలోన అరేబియా సముద్రంలో జాయింట్ ఆపరేషన్ నిర్వహించనట్లు తెలిపారు. 11,12 మధ్యన రాత్రి ఈ జాయింట్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. పోరుబందర్‌కు 350 కిలో మీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో భారత తీర రక్షణదళనౌకలు డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్ సమన్వయంతో సీ-ఎయిర్ ఆపరేషన్ పడవలను అడ్డగించినట్లు తెలిపారు. బోటు నుంచి ఆరుగురు సిబ్బంది, 80 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దాని విలువ 480 కోట్లు ఉందని తెలిపారు. గత నెలలో అరేబియా సముద్ర ఎజెన్సీ నిర్వహించిన రెండో అతిపెద్ద యాంటీ నార్కోటిక్ ఆపరేష్ అన్నారు. ఫిబ్రవరి 26న పోరుబందర్‌లో ఐదుగురు విదేశీయుల మషీష్‌తో సహా 3,300 కిలోల మాదక ద్రవ్యాలతో పట్టుబడిన విషయం తెలిసిందే.

# జైసల్మేర్‌లో కూలిపోయిన తేజాస్ యుద్ధవిమానం

**సురక్షితంగా బయటపడిన పైలట్**




**జైసల్మేర్/న్యూఢిల్లీ, మార్చి 12:** శిక్షణ సమయంలో భారత వైమానిక దళానికి చెందిన తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ రాజస్థాన్‌లో జైసల్మేర్‌లోని ఓ విద్యార్థి హాస్టల్ కాంపౌండ్‌లో కుప్పకూలింది. అయితే ఆ ఎయిర్‌క్రాఫ్ట్‌లోని పైలెట్ మాత్రం పారాచూట్ సాయంతో సురక్షితంగా బయటపడ్డారు. పైలట్‌కు ఏమయినా గాయాలైన విషయం తెలియరాలేదు. 23 యేళ్ల క్రితం దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించి పరీక్షించిన తేజాస్ జెట్ ఎయిర్‌క్రాఫ్ట్ కూలిపోవడం ఇదే తొలిసారి. ఈ తేలికపాటి యుద్ధవిమానం తేజాస్‌ను 2016లో భారత వైమానిక దళంలో ప్రవేశపట్టారు. ఈ తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ మంగళవారం మధ్యాహ్నం జైసల్మేర్‌లోని లక్ష్మీచాంద్ సన్వాల్ కాలనీ సమీపంలో ఉన్న విద్యార్థుల వసతిగృహం ఆవరణలో కూలిపోయిందని భారత వైమానిక దళం తెలిపింది. అయితే ఈ ప్రమాదంలో పైలెట్ సురక్షితంగా బయటపడ్డాడని తెలిపింది. కాగా, ఈ సంఘటనపై వైమానిక దళం దర్యాప్తునకు ఆదేశించింది. జైసల్మేర్‌లో మంగళవారం శిక్షణ సమయంలో తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ గాలిలో చక్కర్లు కొడుతూ కూలిపోయిందని, ఈ ప్రమాదం నుంచి పైలెట్ సురక్షితంగా బయటపడ్డారని ఇండియన్ ఎయిర్ ఫోర్సు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించింది. ప్రమాదానికి గల కారణాలపై కనుగొనేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వయిరీని ఏర్పాటు చేసినట్లు ఆ పోస్టులో పేర్కొంది. ఇదిలా ఉండగా కుప్పకూలిన తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ మంటలను ఆర్పివేశారు. రాజస్థాన్‌లో జరుగుతున్న యుద్ధ విన్యాసాల్లో భాగంగా ఈ యుద్ధ విమానాన్ని తీసుకెళ్లారా అనే విషయం స్పష్టం కావాల్సి ఉందని ఎయిర్‌ఫోర్సు తెలిపింది. ఓ ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం.. తాను ఈ పక్కనే నిలబడి ఉన్నానని, అదే సమయంలో ఎయిర్‌క్రాఫ్ట్ నుంచి పారాచూట్ తెరుచుకురని పైలట్ సురక్షితంగా బయట పడ్డాడని అన్నారు. ఆ యుద్ధ విమానం భూమిపై పెద్ద శబ్దంతో కూలిపోయిందన్నారు. 45వ స్క్వాడ్రన్ అయిన తేజాస్ తేలికపాటి యుద్ధవిమానం 2016లో భారతవైమానిక దళంలో చేరింది. దీన్ని 'ఫ్లయింగ్ డాగర్స్'గా వ్యవహరిస్తారు. అలాగే నం. 18 స్క్వాడ్రన్ రెండో ఐఎఎఫ్ తేజాస్‌ను 2020లో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం 40 తేజాస్ ఎంకె-1 యుద్ధవిమానాలు భారత వైమానిక దళంలో ఉన్నాయి. రూ. 46వేల కోట్ల విలువైన ఒప్పందంలో భాగంగా 83తేజాస్ యుద్ధ విమానాలు భారత వైమానిక దళానికి సమకూరనున్నాయి.

# రైలుపట్టాలపైనే జీవితాన్ని ప్రారంభించా.. ఆ కష్టాలు తెలుసు : ప్రధాని మోడీ



**గాంధీనగర్, మార్చి 12:** రైలు పట్టాలపై తన జీవితాన్ని ప్రారంభించానంటూ ప్రధాని నరేంద్రమోడీ గతాన్ని గుర్తు చేసుకున్నారు. అందుకే అక్కడ ఉండే కష్టాల గురించి బాగా తెలుసన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రూ.85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మంగళవారం మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశం కోసమే తప్ప, రానున్న ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవడం కోసం మా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. ఓట్ల కోసమే బిజెపి సర్కార్ ఈ చర్యలను చేపట్టిందంటూ కొందరు తప్పు పడుతున్నారు. అవన్నీ ఆరోపణలు మాత్రమే, నా జీవితాన్ని రైలు పట్టాలపైనే ప్రారంభించా. గతంలో మన రైల్వేల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉండేది. అందుకే ఆ కష్టాల గురించి నాకు బాగా తెలుసు. గత తరాలు అనుభవించిన బాధలను భవిష్యత్తు తరాలకు ఇవ్వకుండా ఉండడమే మోడీ గ్యారెంటీ అని అన్నారు. పదేళ్లుగా రైల్వేల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం ఎంత కృషి చేసిందన్నారు. గతంతో పోలిస్తే ఆరింతల అధిక మొత్తాన్ని ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కేవలం రెండు నెలల్లోనే రూ.11 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టు లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశామని మోడీ పేర్కొన్నారు. ప్రత్యేక రైల్వే బడ్జెట్‌ను నిలిపివేసి కేంద్ర బడ్జెట్‌లో చేర్చామని దీని వల్ల ప్రభుత్వ నిధులు రైల్వేల అభివృద్ధికి వినియోగించేలా తోడ్పడుతుందని అన్నారు. అయోధ్య కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 350 ఆస్తా రైళ్ల ద్వారా ఇప్పటి వరకు 4.5 లక్షల మందికి శ్రీరాముడి దర్శనం కల్పించామని అన్నారు.

# ఉగ్రవాదుల రక్షణకు వీటోనా? ఇవేం ద్వంద్వ ప్రమాణాలంటూ నిలదీసిన భారత్!



**న్యూఢిల్లీ, మార్చి 12:** ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్న దుండగులను ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఉగ్రవాదుల జాబితాలో చేర్చకుండా అడ్డుకునేందుకుభద్రతామండలిలోని కొన్ని శాశ్వత సభ్యదేశాలు వీటోను వినియోగించడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో భారత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనాను లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతూ ఉగ్రవాదులకు సంబంధించి సరైన ఆధారాలు సమర్పించిన సమయంలో ఉగ్రవాదుల జాబితాలో చేర్చకుండా ఏవేవో కారణాలతో అడ్డుపడుతూ ఉగ్రవాద నిరోధంపై కట్టుబడి ఉన్నట్లు మాట్లాడటం రెండు నాలుకల ధోరణికి నిదర్శనం అని దుయ్యబట్టారు. గతేడాది పాక్ ఉగ్రవాది సాజిద్ మిర్‌ను ఐక్యరాజ్యసమితి 1267అల్‌ఖైదా ఆంక్షల కమిటీ జాబితాలో చేర్చాలని అమెరికా ప్రతిపాదించింది. చైనా సాంకేతిక కారణాలను చూపుతూ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ లిస్టింగ్ చేసిన నిర్ణయాలు తెలుస్తాయని, కానీ నిరాకరించిన ప్రతిపాదనల వివరాలు మాత్రం బహిర్గతం కావడం లేదని కాంబోజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక దళంలో అత్యధికంగా బలగాలను పంపిస్తున్న దేశం భారత్ అని కాంబోజ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. శాంతి పరిరక్షక బలగాలను సమ కూర్చేదేశాల ఆందోళనలను పరిశీలనలోకి తీసుకోవాలని కోరుతున్నాం. భద్రతామండలి అజెండాను పునఃసమీక్షించాల్సిన అవసరముంది. సంబంధంలేని అంశాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు కొందరికి అనుకూలంగా పని చేయడం, సంస్థ ప్రమాణాలకు విరుద్ధమన్నారు.

# మహాలక్ష్మితో ఆర్టీసి కళకళ

## 100 శాతం ఆక్యుపెన్సీ పెరిగింది

## కొత్త ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం

## ఆర్టీసిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది : డిప్యూటీ సీఎం భట్టి

## ఆర్టీసితో ప్రతీరోజూ లక్షలాది మంది క్షేమంగా గమ్యస్థానాలకు : మంత్రి కోమటిరెడ్డి



మంగళవారం హైదరాబాద్‌లోని డా.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్టీసి తొలి విడత మహాలక్ష్మి సిటీ ఎలక్ట్రిక్ బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ కళకళలాడుతోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పది సంవత్సరాలుగా నిర్వీర్యమైన సంస్థలో బాండ్లు, కారుణ్య నియామకాలు, పీఆర్సీ, కొత్త నియామకాలు, కొత్త బస్సులు కొనుగోలు మహాలక్ష్మి పథకంతోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ డా.అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం టీఎస్ఆర్టీసీ తొలి విడత మహాలక్ష్మి సిటీ ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవం జరిగింది. తొలి దశలో 25 ఎలక్ట్రిక్ బస్సులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ఆర్టీసీ మహాలక్ష్మి ద్వారా కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించుకోవడం శుభ పరిణామమన్నారు. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ విషయంపై సీఎం రేవంత్‌తో మాట్లాడ టానికి కేరళ వెళ్లాననీ, ఆ తరువాత జగ్జీవన్‌రాం భవనాన్ని ప్రారంభించుకోవడానికి వెళ్లిన సమయంలో ఈ విషయాన్ని తిరిగి గుర్తు చేశానన్నారు. ఆర్థిక మంత్రి ఒప్పుకుంటే తనకు అభ్యంతరం లేదని సీఎం రేవంత్ చెప్పారనీ, దీంతో ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ సమస్య పరిష్కారమైందన్నారు. ఆర్టీసీని గత ప్రభుత్వం పట్టించుకోలేదనీ, మహాలక్ష్మి పథకం వచ్చిన తరువాత ప్రతి ఇల్లు కళకళలాడుతోందనీ ఆర్టీసీ కార్మికులు కష్టపడుతున్నారు, వారికి అభినందనలు తెలిపారు.

ఆర్టీసీకి సీఎం రేవంత్ సహా మంత్రులంతా సహకరిస్తున్నారనీ, ఆపరేషన్ లాస్ నుంచి బయటపడి పాత బకాయిలు కూడా తీర్చుకుంటామన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మొదటిసారి ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయనీ, కొత్త ఆలోచనలతో ఆర్టీసీ సమస్యలు పరిష్కరించి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళతామన్నారు. కాగా ఇదే కార్యక్రమంలో ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఏరియర్ బాండ్స్ చెక్కులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులకు అందించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకంతో గతంలో నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ప్రస్తుతం లాభాల్లోకి వెళ్లడం గర్వకారణమని అన్నారు. తమ దైనందిన జీవితంలో మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవడం వల్ల ఆర్టీసీ బస్సులన్నీ నిండుగా వెళుతున్నాయనీ, మహిళల టికెట్ డబ్బులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తోందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణకు తలమానికమైన ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఆర్టీసీ సిబ్బంది పడుతున్న కష్టాన్ని శ్రమను గుర్తించే వేతన సవరణ చేసి 21 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రభుత్వం ఇటీవల ప్రకటించిందని చెప్పారు. టీఎస్ఆర్టీసీని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందనీ, మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. టీఎస్ఆర్టీసీ సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రతీ రోజూ లక్షలాది మందిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నారని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇలాగే పనిచేస్తూ దేశంలోనే టీఎస్ఆర్టీసీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ మాట్లాడుతూ తమ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటివరకు 25 కోట్ల మంది మహిళలు ప్రయాణించి రూ.879 కోట్ల డబ్బును ఆదా చేసుకున్నారని తెలిపారు. రాబోయే ఐదారు నెలల్లో ప్రభుత్వ సహకారంతో 2515 బస్సులను వాడకంలోకి తీసుకొచ్చేలా ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేసిందని వెల్లడించారు.

# మహిళల భద్రతకు టి.పోలీసు మరో యాప్

## క్యాబ్‌ల్లో ప్రయాణించే మహిళల కోసం 100తో అనుసంధానం

## సచివాలయంలో ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** మహిళల భద్రతకు సంబంధించి రాష్ట్ర పోలీసు శాఖ మరో యాప్‌ను రూపకల్పన చేసింది. క్యాబ్‌లలో ప్రయాణించే మహిళల కో సం తయారు చేసిన ఈ యాప్‌ను డయల్ 100కు అనుసంధానం చేశారు. దీనిని సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం నాడు సచివాలయంలో ప్రారంభించారు. ఈ సందర భ్ంగా సిఎం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు మహిళల రక్షణలో తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రగామిగా వున్నారని అన్నారు. మహిళల రక్షణ కోస ం మహిళా భద్రతా విభాగం అనేక పథకాలను అమలు చేస్తోందని, ఇవన్నీ మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే క్యాబ్‌ల తో పాటు కార్లలో ఒంటరిగా ప్రయాణాలు సాగించే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వారికి రక్షణగా వుండేందుకుగానూ కొత్తగా టి.సేఫ్ (ట్రావెల్ సేఫ్) పేరిట కొత్త యాప్‌ను పోలీసు శాఖ రూపొందించిందని సిఎం తెలిపారు. పోలీసు శాఖలో అత్యవసర సమయాలలో వాడే 100కు దీనిని అనుసంధానం చేయడం జరిగిందని ఆ యన తెలిపారు. మహిళలు ప్రయాణాలు సాగించే సమయంలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినపుడు తమ సెల్‌ఫోన్‌లలోని ఎస్ఓఎస్ యాప్ బటన్‌పై ఒక క్లిక్ చేస్తే స మీపంలోని పోలీసులకు వెంటనే సమాచారం అంది వారు సహాయం కోసం వస్తారని సిఎం తెలిపారు. దేశంలో ఈ తరహా వ్యవస్థ ఏర్పాటవడం ఇదే తొలిసారి అని ఆ యన వెల్లడించారు. ఈ తరహా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు పోలీసు శాఖను సిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజ నరసింహ, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి రవి గు ప్తా, హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డి, మహిళా భద్రత విభాగం, సిఐడి విభాగం అధిపతి శిఖా గోయల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో భారీగా మాల్‌ప్రాక్టీస్ కేసులు

## నేటితో ముగియనున్న మొదటి సంవత్సరం పరీక్షలు

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నప్పటికీ .. మంగళవారం జరిగిన సెకండియర్ పరీక్షల్లో భారీగా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. ఇంటర్ పరీక్షలు మొదలై 10 రోజులు అవుతున్నాయి. 10వ రోజైన మంగళవారం జరిగిన పరీక్షల్లో అత్యధికంగా 57 కేసులు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. నేడు(బుధవారం) జరిగే కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలతో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ముగియనున్నాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్ పేపర్-2, ఎకనామిక్స్ పేపర్-2 పరీక్షలు జరిగాయి. 57 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా.. వాటిలో జయశంకర్ భూపాలపల్లిలో 27 కేసులు, నిజామాబాద్ జిల్లాలో 26 కేసులు నమోదు కాగా.. పెద్దపల్లిలో మూడు, హైదరాబాద్‌లో ఒక కేసు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతిఓజా తెలిపారు. మంగళవారం జరిగిన పరీక్షలకు 96.9 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జరిగిన పరీక్షలకు 4,65,403 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా వారిలో 4,50,625 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 96.9 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా .. 14,778 మంది గైర్హాజరు అయ్యారు. ఇంటర్ పరీక్షల పరిశీలనకు ఇంటర్ బోర్డు నుంచి జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, నిజామాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు కార్యదర్శి తెలిపారు.

# జూన్ 30న డిఎఓ పరీక్షలు

## 24న హాస్టల్ వార్డెన్ పరీక్షలు

## తేదీలను ప్రకటించిన టిఎస్‌పిఎస్సీ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్వహిస్తున్న పోటీ పరీక్షల్లో మరికొన్నింటికి పరీక్షల నిర్వహణ తేదిలను కమిషన్ ప్రకటించింది. డైరక్టర్ ఆఫ్ వర్క్స్ శాఖలోని 53 డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డీఏవో) పోస్టుల భర్తీ కోసం 2022 ఆగస్టు 4న జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 8/2022కి సంబంధించి పరీక్షలను సీబీఆర్‌టీ విధానంలో నిర్వహించాలని.. పరీక్షలను జూన్ 30న నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖల్లోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, మాట్రిన్, వార్డెన్ తదితర 581 పోస్టుల భర్తీ కోసం జూన్ 24న సీబీఆర్‌టీ విధానంలో పరీక్షలను నిర్వహించనున్నట్టు కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

# రైతన్న సంక్షేమానికి సర్కారు కృషి



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), మార్చి 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి వ్యవసాయ పరిశోధన కేంద్రంలో మంగళవారం రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ ఛైర్మన్‌గా నియమితులైన డాక్టర్.జిల్లెల చిన్నారెడ్డి సన్మాన సభ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాన్ని తెలుసుకుని రైతుల సంక్షేమం కోసం పని చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని తెలిపారు.ప్రభుత్వం ఆశయాలను,లక్ష్యాలను వ్యవసాయ శాఖఅధికారులు, క్షేత్ర స్థాయిలో ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని సంకల్పంతో డాక్టర్.చిన్నారెడ్డి నలభై ఒక్క మంది ఎమ్మెల్యేలతో ఆనాడు సోనియాగాంధీకి వినతి పత్రం అందజేశారని ఆయన గుర్తు చేశారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించిన పరిశోధనలను రైతులకు క్షేత్ర స్థాయిలో అందించి రైతులకు అండగా ఉండవలసిన బాధ్యత అధికారులు,శాస్త్రవేత్తలపై ఉందని ఆయన తెలిపారు. అంతకు ముందు రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ ఛైర్మన్‌గా నియమితులైన డాక్టర్.చిన్నారెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భారీ గజమాలతో సన్మానించారు.

# 16న పెళ్లి.. అంతలోనే అదృశ్యం

## ఎస్సారెస్పీ కాల్వలో మృతదేహం లభ్యం



భూక్యా కృష్ణ తేజ (ఫైల్)

**వరంగల్, ప్రభాతవార్త :** మరో ఐదు రోజుల్లో పెళ్లి.. అంతలోనే వరుడు అదృశ్యమయ్యాడు.. పెళ్లి కార్డులు పంచడానికి వెళ్లిన అతడి బైక్ హసన్‌పర్తి మండలం పలివేల్పుల ఎస్సారెస్పీ కాల్వ వద్ద లభ్యం కాగా, వర్ధన్నపేట మండలం కుమ్మరిగూడెం శివారు ఎస్సారెస్పీ కెనాల్‌లో అతడి మృతదేహం లభ్యమైంది. వివరాలు.. బాధితుడి తల్లి శకుంతల సోమవారం కాకతీయ యూనిర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హనుమకొండ పట్టణంలోని గోకుల్‌నగర్‌కు చెందిన భూక్యా కృష్ణ తేజ వివాహం ఈ నెల 16న నర్సంపేటకు చెందిన యువతితో పెళ్లి నిశ్చమైంది. ఈ క్రమంలో పెళ్లి పత్రికలు పంచడానికి ఈనెల 10వ తేదీన వెళ్లిన కృష్ణతేజ తిరిగిరాలేదు. దీంతో కుంటుబసభ్యులు ఆందోళనకు గురై బంధువులు, మిత్రుల ఇళ్లలో గాలించారు. ఎక్కడా ఆచూకీ లభ్యం కాలేదు. కాగా,పలివేల్పల ఎస్సారెస్పీ కాల్వ కట్ట వద్ద రెండు రోజుల నుంచి ఓ బైక్ పార్క్ చేసి ఉందనే సమాచారం మేరకు స్థానికి ఎస్సై రాజ్‌కుమార్ ఘటనా స్థలికి వెళ్లారు. బైకు పరిశీలించగా అందులో పెళ్లి పత్రికలు లభ్యమయ్యాయి. వెంటనే బాధితుడి కుటంబ సభ్యులకు సమాచారం అందించారు. కాగా, వర్ధన్నపేట మండలం కుమ్మరిగూడెం శివారు ఎస్సారెస్పీ కెనాల్‌లో కృష్ణ తేజ మృతదేహం లభ్యమైంది. మృతుడి కుటుంబు సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కృష్ణ తేజ.. బైక్ పార్క్‌చేసి ఎస్సారెస్పీ కాల్వలో కొట్టుకుపోయాడా ? లేక పెళ్లి ఇష్టం లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వైద్య కళాశాలల్లో 4,356 టీచింగ్ పోస్టులకు గ్రీన్‌సిగ్నల్

## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ : మంత్రి దామోదర రాజనరసింహ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో అధ్యాపకులు, సిబ్బంది కొరతను తీర్చడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా 26 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 2021 అక్టోబర్ నుంచి ఖాళీగా ఉన్న 4356 టీచింగ్ పోస్టులను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ రెడ్డి పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇందులో భాగంగా 4356 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ జీవో 98 విడుదల చేసిందని మంత్రి దామోదర పేర్కొన్నారు. ఇందులో ప్రొఫెసర్ పోస్టులు 498, అసోసియేట్ ప్రొఫెసర్ 786, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1459, ట్యూటర్లు 412, సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ 1201 పోస్టులను భర్తీ చేయడానికి సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించి పోస్టుల భర్తీకి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతీ ఏటా రూ.634 కోట్లకు పైగా అదనపు భారం పడుతుందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6958 స్టాఫ్ నర్సుల నియామకాల్లో భాగంగా మెడికల్ కాలేజీల్లో నియామకాలు చేపట్టామన్నారు. వైద్య కళాశాలలకు అనువైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన వైద్య విద్యను రాష్ట్రంలో అందించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నదని వివరించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో నేషనల్ మెడికల్ కౌన్సిల్ తనిఖీల్లో ఆధార్ బేస్డ్ అటెండెన్స్ మానిటరింగ్ సమస్యలను అధిగమించబోతున్నామన్నారు. ఈ నియామకాలు జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని డిస్ట్రిక్ట్ కమిటీ సత్వరమే చేపట్టాలని హెల్త్ సెక్రటరీని మంత్రి దామోదర ఆదేశించారు.

# ర్యాంకింగ్‌లో అట్టడుగున తెలంగాణ డిస్కంలు

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** దేశంలో ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) పనితీరులో తెలంగాణ పంపిణీ సంస్థలు వెనుకబడిపోయాయి. వివిధ విభాగాల్లో కనపరచిన పనితీరు ఆధారంగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి జాతీయ విద్యుత్ ఆర్థిక సంస్థ (పీఎఫ్‌సీ) తాజాగా ర్యాంకులను విడుదల చేసింది. ఈ ర్యాంకుల ఆధారంగానే ఆర్థిక సంస్థలు, బ్యాంకులు విద్యుత్ పంపిణీ సంస్థలకు రుణాలు మంజూరు చేస్తాయి. దేశ వ్యాప్తంగా వివిధ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఇచ్చిన ఈ ర్యాంకుల్లో తెలంగాణలోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్), ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్)కు సి గ్రేడ్ లభించింది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు 44వ ర్యాంకు, వరంగల్ కేంద్రంగా కలిగిన ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు 46వ ర్యాంకు లభించింది. దేశంలోని మొత్తం 53 విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరును జాతీయ స్థాయిలో మదింపు చేస్తే ముంబాయి, ఢిల్లీ, గుజరాత్, ఒడిశా, హరియాణా రాష్ట్రాల్లోని 14 విద్యుత్ పంపిణీ సంస్థలకు మాత్రమే ఏ ప్లస్ గ్రేడ్ లభించింది. మరో 4 విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏ గ్రేడ్, 7 డిస్కంలకు బి గ్రేడ్, 13 డిస్కంలకు బి మైనస్ గ్రేడ్, 11 విద్యుత్ పంపిణీ సంస్థలకు సి ర్యాంకు మిగిలిన వాటికి సి మైనస్ ర్యాంకులు వచ్చాయి.



మాదిగ, మాదిగ ఉపకులాల సమావేశంలో ప్రసంగిస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ

# మెజారిటీ స్థానాలు గెలవాల్సిందే

## నేతలకు దిశానిర్దేశం చేసిన కేంద్రహోంమంత్రి

## అమిత్‌షాను కలిసిన మందకృష్ణమాదిగ, అరూరి రమేష్

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మెజారిటీ స్థానాలు గెలవాల్సిందేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతలకు దిశానిర్దేశనం చేశారు. రాష్ట్ర పర్యటనలో అమిత్ షా మంగళవారం సాయంత్రం రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, నేతలు బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల రాజేందర్, డికె అరుణతో పాటు రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా మెజారిటీ స్థానాలు గెలిచే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా కలిసి కట్టుగా పనిచేయాలని నేతలకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్ర నుంచి 12 స్థానాలు గెలవాల్సిందేనని నేతలకు టార్గెట్ విధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పెరిగిన ఓటు బ్యాంకు అనుగుణంగా మరింత ఓటు బ్యాంకును ఈ సారి ఎన్నికల్లో పెంచాలన్నారు. ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదులకోవద్దని సూచనలు చేశారు. ప్రచారం ఉధృతంగా నిర్వహించాలంటూ నేతలకు సూచించారు. కాగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణమాదిగతో పాటు ఆరూరి రమేష్‌లు కలిసారు.

### మాదిగలను నమ్మించి మోసగించిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 12, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ ఉంటేనే మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలకు మేలు జరుగుతుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సికిందరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్న మాదిగ, మాదిగ ఉపకులాల సమావేశంలో భాగంగా మంగళవారం ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని సంజీవయ్యనగర్ బస్తీలో మాదిగ, మాదిగ ఉపకులాల సమావేశం ఎంఎస్‌పి అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మందకృష్ణమాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో మాదిగలకు వర్గీకరణ విషయంలో అండగా ఉన్న ఏకైక పార్టీ బిజెపి మాత్రమేనని, ఆ పార్టీకి మాత్రమే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ మద్దతు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాదిగలను నమ్మించి మోసం చేశాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో వర్గీకరణ సాధించి తీరుతామని, ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వంలో మాదిగలకు అండగా ఉంటూ ఎనలేని కృషి చేస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి మాదిగ ప్రజలంతా రాజకీయంగా అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# చేర్యాల మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ సస్పెన్షన్



మున్సిపల్ కమిషనర్ రమేష్

**చేర్యాల, మార్చి 12, ప్రభాతవార్త: చేర్యాల మున్సిపల్** కమీషనర్‌గా నెల రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన తన్నీరు రమేష్‌ను సంబంధిత అధికారులు సస్పెండ్ చేసినట్లు మంగళవారం ఉత్తర్వులు జారిచేశారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం మున్సిపాలిటీలో కమీషనర్‌గా విధులు నిర్వహించిన ఆయన ఫిబ్రవరి 13న బదిలిపై చేర్యాలకు వచ్చారు. బదిలీపై వచ్చిన మరుసటి రోజు ఫిబ్రవరి 14న నస్పూర్‌లో అక్రమంగా 9 బిల్డింగ్‌లకు పర్మిషన్లు ఇచ్చాడని వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆయనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి సస్పెండ్ చేశారు. చేర్యాలలో బాధ్యతలు చేపట్టి నెల రోజులు గడుస్తుంది. ఫిబ్రవరి 13న బదిలిపై చేర్యాల మున్సిపాలిటికి వచ్చిన ఆయన మార్చిలో12లో సస్పెండ్ అయ్యారు.

# 'ప్రజావాణి'కి పోటెత్తిన జనం

## వివిధ సమస్యలతో ముఖ్యమంత్రికి వినతులు



రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడికి సమస్య వివరిస్తున్న సమగ్రశిక్ష అభియాన్ మండలస్థాయి అకౌంటెట్స్ అసోసియేషన్ సభ్యులు

**బేగంపేట, మార్చి 12, ప్రభాతవార్త :** తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పంజాగుట్టలోని మహాత్మా జ్యోతిబాపూలే భవనంలో వారంలో రెండురోజులు మంగళవారం, శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కరించేందుకు చొరవ తీసుకుంది. మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. వివిధ జిల్లాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను నేరుగా వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి దివ్యదేవరాజన్ ఇతర అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడంతోపాటు వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ప్రజావాణికి 1,470 దరఖాస్తులు రాగా, వీటిలో రెవెన్యూ సమస్యలపై 327, హౌసింగ్ 251, పిఆర్ అండ్ ఆర్‌డి 200, మైనార్టీ వెల్ఫేర్ 145 దరఖాస్తులు వచ్చాయి. మిగిలిన దరఖాస్తులు వివిధ రకాలైన సమస్యలపై వచ్చాయి.

రంగారెడ్డి జిల్లా కట్టంగూర్ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన దండు గౌతమ్ కాళ్లు, చేతులు పనిచేయనిస్థితిలో బాలునికి ఫించన్ ఇప్పించాలని, బాలుని విద్యాభ్యాసానికి సహాయం అందించాలని కోరేందుకు మహాత్మా జ్యోతిబా పూలే భవనానికి వచ్చి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. తనకు ఇద్దరు కుమారులని పెద్దవాడు ఇలా నడవలేనిస్థితిలో ఉన్నాడని, ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్నాడని, రెండవ కుమారుడు దండు భానుప్రసాద్ 2వ తరగతి చదువుతున్నాడని, తాను పేదకుటుంబానికి చెందిన వ్యక్తినని తన కుమారుడిని ఆదుకోవాలని బాలుని తండ్రి, మేనమామ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు.

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్‌కు చెందిన ఎండి అబ్దుల్ రజాక్ తన కుమారుడు ఎండి రియాజ్ హీమోఫీలియా వ్యాధి పీడితుడని, ఇలా రాష్ట్రవ్యాప్తంగా 1200 మంది ఉన్నారని, మూడు నెలలుగా ఫ్యాక్టర్ 8, 9, 7 ఇంజక్షన్ల సరఫరా నిలిచిపోయిందన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫ్యాక్టర్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించారు.

గిరిజన నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందని, ఎస్‌టి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్‌నాయక్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున యువకులు తరలివచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. సమగ్ర శిక్షా అభియాన్‌లో మండల స్థాయి అకౌంటెంట్స్ నియామకాలు చేపట్టాలని కోరుతూ సమగ్ర శిక్షా అభియాన్ మండలస్థాయి అకౌంట్స్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. యదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం టి రాపాక గ్రామానికి చెందిన 26 కుటుంబాలు సర్వే నెంబర్ 316-ఎలో 10.16 గుంటలు మొత్తం 54.36గుంటలు భూమిని తాము 1992 డిసెంబరు 28న కోనుగోలు చేసుకున్నామని, జనవరి 6 1993లో రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నామని 1992-93 నుంచి 2000-2001వరకు పహాణిలో అనుభవ కాలంలో నమోదయి ఉన్నామని, తర్వాత కాలంలో వక్ఫ్‌బోర్డు భూమిగా నమోదైందని, వక్ఫ్‌బోర్డు యాక్ట్ 1995ను రద్దు చేసి మా పట్టాదారు పాసుబుక్కులు ఇప్పించాలని సత్తయ్య, రాములు, మూల నర్సయ్య, సాయిలు తదితరులు ప్రజావాణిలో ఫిర్యాదు నమోదు చేసుకున్నారు.

ఉప్పల్‌కు చెందిన వృద్ధురాలు కె.లలిత నవంబరు నెల నుంచి తనకు పెన్షన్ నిలిచిపోయిందని, జీడిమెట్లకు చెందిన ఎం.కృష్ణవేణి తనకు పెన్షన్ అసలు లేదని ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు.




మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రాన్ని అందిస్తున్న శ్రీనివాస్, శ్రీను, వెంకన్న, యశ్‌పాల్, విద్యానందచారి, జలజ తదితరులు

# తెలంగాణ ఏర్పాటుకు ప్రధాన భూమిక కవులు, కళాకారులదే

### సాంస్కృతిక, పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు

### ఘనంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 12, ప్రభాతవార్త :** యావత్ తెలంగాణ రాష్ట్ర కోట్లాది జనాభాని సంఘటిత శక్తిగా ఐక్యతచేసి చైతన్యపరిచి పోరాటపటిమను రగిల్చిన కార్యోన్ముఖులను గావించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ప్రధాన, ప్రముఖ భూమిక పోషించింది అద్భుత పాటల రచయితలైన కవులు, మాట ఆట పాటలతో ఉగ్రూతలూగించి చైతన్యం నింపిన కళాకారులేనని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మంగళవారం ఉదయం భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ సభాధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి కళాకారుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం సమర్పించిన సమస్యల పరిష్కార విన్నాపపత్రాన్ని స్వీకరించి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం కోసం గొప్ప చదువులు చదివిన తెలంగాణ విద్యార్థులు వందలాదిమంది తమ చావుతోనైనా తెలంగాణ రావాలని, వచ్చిన తెలంగాణ సుఖశాంతులతో ఉండాలి... అవినీతిరహిత స్వచ్ఛమైన పాలనసాగాలి... ప్రజాస్వామ్యం ఫరిడవిల్లాలి... తెలంగాణ ప్రజలంతా ఆత్మగౌరవం బతకాలన్న ఆకాంక్షతో బలిదానాలు చేసుకొంటే వచ్చిన తెలంగాణ వారి ఆశయాలను నీరుకారుస్తూ పదేళ్లపాటు విరుద్ధ విధ్వంసపాలన సాగించి, ధనిక రాష్ట్రంగా ఉన్నది వేలకోట్ల రూపాయల బాకీలతో అప్పులకూపంగా గత పాలకులు మార్చారని తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. సాంస్కృతిక కళాకారులు ఇకముందు తమ రచనలు, ఆట పాట మాటల ద్వారా ప్రజల్లో మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతులు రూపుమాపేలా కృషిచేయాలని, ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి అవగాహన కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. తెలంగాణ అమరుల త్యాగాలను, ప్రజాపోరాటాలను సోనియాగాంధీ గుర్తించి తెలంగాణ రాష్ట్రానిస్తే పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో విద్య వైద్యం అధ్వాన్నంగా మారాయని, అవి కార్పొరేట్‌పరమై సామాన్యులపై అధికబారం పడిందన్నారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పురాలేదని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వందరోజుల్లోనే నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ఇక సాంస్కృతిక సారథి కళాకారుల సమస్యలను పరిష్కరిస్తామని, ఉద్యోగ క్రమబద్ధీకరణ, బదిలీలు, ఒకటో తేదీన వేతనాలు, పీఆర్సీ తదితర సమస్యలన్నింటినీ తప్పక పరిష్కరించేందుకు చిత్తశుద్ధి, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేస్తామని స్పష్టం చేశారు. సాంస్కృతిక సారథి కళాకారులంతా తలెత్తుకుని జీవించేలా చర్యలు తీసుకుంటానని మంత్రి జూపల్లి వాగ్ధానం చేశారు. కళాకారులు తమ ఉద్యోగసంఘం తరఫున వినతిపత్రంలో గత ప్రభుత్వవం ప్రకటించిన 30శాతం పిఆర్‌సీ వేతన పెంపును త్వరగా అమలుచేయాలని, ఉద్యోగ ఆరోగ్య ఆవాస భద్రతలతోపాటు ఒక్కో బృందానికి మైక్‌సెట్‌కూడి కూడిన వాహనాలు సమకూర్చాలన్న తదితర కోర్కెలు, సమస్యలను పొందుపరిచి తక్షణమే తమ ఉద్యోగాలను, బదిలీలను క్రమబద్ధీకరించాలని విన్నవించారు. వినతిపత్రమందించిన వారిలో సంఘ అధ్యక్షుడు అభినయశ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కోదారి శ్రీను, అంబటి వెంకన్న, వేముల పుష్ప, ప్రచార కార్యదర్శి విద్యానందచారి, ప్రధాన కార్యదర్శి యశ్‌పాల్, మహిళా కార్యదర్శి జలజ, కోశాధికారి బి.ప్రకాష్ తదితరులున్నారు. ఈ సమ్మేళనం రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాలకు చెందిన 580మంది సాంస్కృతిక సారథి కళాకారులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ప్రణీత్ విచారణ

### వ్యక్తిగత కంప్యూటర్లు, ఇతర సామాగ్రి జప్తు

### కొత్త మలుపు తిరుగుతున్న ఎస్ఐబిలో కాల్‌డేటా, హార్డ్ డిస్కుల విధ్వంసం కేసు

### నేతలతోపాటు సెలబ్రిటీలు, పోలీసు అధికారుల ఫోన్‌లు ట్యాపింగ్ చేసినట్లు పోలీసులకు ఆధారాలు?

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)లోని కాల్ డేటా, హార్డ్ డిస్కుల విధ్వంసం తాలూకు వ్యవ హారం కొత్త మలుపు తిరుగుతోంది. ఈ కేసులో ఇప్పటి వరకు కొందరు రాజకీయ నేతల ఫోన్‌లే ట్యాపింగ్ జరిగినట్లు భావిస్తుండగా తాజాగా వెలుగు చూస్తున్న సమాచారం ప్రకారం కొందరు సెలబ్రటీల ఫోన్‌లు సైతం ట్యాప్ చేసినట్లు తెలుస్తోంది. సెలబ్రటీలలో రాజకీయ, సినీ ప్రముఖులున్నట్లు తెలుస్తుండగా పోలీసు అధికారుల్లో అ ప్పట్లో ప్రభుత్వంపై గిట్టని వారు వున్నట్లుగా సమాచారం. మరోవైపు ఈ కేసులో ప్రణీత్ రావును పంజాగుట్ట పోలీసులు, నిఘా వర్గాల పోలీసులతో కలిసి రహస్య ప్రాంతంలో విచారించడం కొనసాగుతోంది. ప్రణీత్ రావు విచారణ సందర్భంగా అతను వాడుతున్న వ్యక్తిగత కంప్యూటర్లతో పాటు ఇంకొన్ని వస్తువులను విచారణాధికారు లు జప్తు చేసినట్లు తెలిసింది.

పోలీసు శాఖలో తీవ్ర ప్రకంపనలు రేపిన ఎస్ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్కుల విధ్వంసంలో కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. గత సర్కారు హయాంలో ఈ విభాగంలో మావోయిస్టులతో పాటు హక్కుల నేతల ఫోన్‌లపై నిఘా వుంచాల్సి న ఎస్ఐబిలో కొందరు ప్రతిపక్ష నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడ ం తెలిసిందే. దీని తరువాత రాష్ట్రంలో ఎన్నికలు జరగడం, ఇందులో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం తెలిసిందే. అనంతరం ఈ నెల మొదటి వారంలో జరిగిన డిఎస్‌పిల బదిలీలలో ఎస్ఐబిలో వున్న ప్రణీత్ రావును సిరిసిల్లా జిల్లాకు బదిలీ అవగా ఆయన స్థానంలో వచ్చిన మరో అధికారి ఎస్ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్కుల విధ్వంసం జరిగిన విషయాన్ని గుర్తించి దీనిపై పై అధికారులకు చెప్పడంతో ఈ విషయం వెలుగు చూడడం విదితమే. దీని తరువాత ఈ వ్యవహారంపై సర్కారు తీవ్రంగా స్పందిం చి ప్రణీత్‌రావును వేటు వేసి, దీనిపై విచారణకు ఆదేశించింది. కాగా దీనిపై విచారించిన నిఘా విభాగం ఎస్ఐబిలో విధ్వంసం జరిగిన మాట నిజమేనని నిర్ధారించి, దీ నిపై పోలీసు కేసు నమోదుకుగానూ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు ఆదివారం నాడు కేసు నమోదు చేయగా సో మవారం నాడు సిరిసిల్లాలో వున్న ప్రణీత్ రావును అదుపులోకి తీసుకుని నగరానికి తరలించి విచారించడం మొదలు పెట్టారు. కాగా ప్రణీత్ రావు విచారణలో విచారణా ధికారులకు కొత్త విషయాలు వెలుగుచూసినట్లు సమాచారం. గతంలో ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగం బాస్‌గా పనిచేసినపుడు ప్రణీత్ రావు బృందం ప్రతిపక్ష నేత ల ఫోన్‌లే కాకుండా సెలబ్రటీలు, అప్పటి సర్కారు అంటే గిట్టని పోలీసు అధికారుల ఫోన్‌లను కూడా ట్యాపింగ్ చేసినట్లుగా తెలుస్తోంది. సెలబ్రటీలు, పోలీసు అధికారు ల ఫోన్‌లను ఎందుకు ట్యాపింగ్ చేయాల్సి వచ్చిందనేది తెలియడం లేదు. వీరి ఫోన్‌లను ట్యాపింగ్ చేయడానికి ప్రణీత్ రావు బృందం పై అధికారుల అనుమతి తీసుకు న్నదీ...? లేనిదీ...? తెలియరావడం లేదు. నిబంధనల ప్రకారం ఎవరి ఫోన్‌లు ట్యాపింగ్ చేయాలన్నా దానికి సంబంధిత కమిటీ అనుమతి వుండాల్సి వుంటుంది. అ యితే ఎస్ఐబిలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కమిటీ అనుమతులు లేవని తెలిసింది. కేవలం నాటి ఎస్ఐబి బాస్‌ల ఆదేశాల మేరకే ఇదంతా జరిగిందని తె లుస్తోంది. ఎస్ఐబిలో మావోయిస్టుల ఫోన్‌లను ట్యాపింగ్ చేయడం అనేది చాలా కాలంగా వున్నా రాజకీయ నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేయడం, అందునా ప్రతిపక్ష నే తల ఫోన్‌లను ట్యాప్ చేయడం అనేది ఇప్పటి వరకు పెద్దగా జరగలేదని పోలీసు అధికారులే చెబుతున్నారు. నిఘా విభాగం పరిధిలో వుండే ఎస్ఐబిపై ఫోన్‌ల ట్యాపిం గ్‌కు సంబంధించి చాలా కాలంగా ఆరోపణలు వున్నా ప్రణీత్ రావు బృందం గోల్‌మాల్ వ్యవహారాల వల్ల ఇవి నిజమని తేలాయి. ప్రణీత్ రావును విచారిస్తున్న అధి కారులు గతంలో అతను ఎస్ఐబి కార్యాలయంలో ధ్వంసం చేసిన హార్డ్ డిస్కులు, కాల్ డేటాల తాలుకూ సమాచారాన్ని తన వ్యక్తిగత కంప్యూటర్లో దాచివుంచగా వాటి ని జప్తు చేశారని తెలిసింది. ఇందులో కొంత సమాచారం డిలిట్ అవగా వాటిని తిరిగి అందుబాటులోకి వచ్చేలా ఫోరెన్సిక్ నిపుణుల సహాయాన్ని తీసుకుంటున్నారు. కాగా ప్రణీత్ రావు విచారణ బుధవారం కూడా కొనసాగే వీలుంది. అనంతరం అతన్ని రిమాండుకు తరలించే వీలుంది. ఇదే సమయంలో ఇతను వెల్లడించిన సమాచార ం ఆధారంగా అప్పట్లో ఎస్ఐబిలో కీలక హోదాలో వున్న అధికారులను కూడా విచారించే వీలుంది.

# టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షునిగా జగదీశ్వర్

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల (టిఎన్జీవో) కేంద్ర సంఘం అధ్యక్షునిగా ఎం జగదీశ్వర్ ఎన్నికయ్యారు. నాంపల్లిలోని టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులతో పాటు, హైదరాబాద్ సిటీ నాయకులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా గత ఆరు నెలలుగా టీఎన్జీవో కేంద్ర సంఘం వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గతంలో సంఘం జనరల్ సెక్రటరీ ఎన్నిక నిబంధనల ప్రకారం జరగ లేదని పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

దీంతో అప్పటి నుండి కేంద్ర సంఘం ప్రెసిడెంట్ పదవికి సంబంధించిన పోస్టు ఖాళీగా ఉండిపోయింది. ఈ వివాదాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని మంత్రులు యూనియన్ నేతలకు సూచించారు. దీంతో కోర్టులో ఉన్న కేసును వెనక్కి తీసుకున్నట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలోనే అధ్యక్ష పదవికి జగదీశ్వర్‌ను ప్రతిపాదించగా, అందరకూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్లేఆఫ్స్ రేసులో ముంబయి ఓటమి

### ఏడు వికెట్ల తేడాతో ఆర్సీబి విజయం

**న్యూఢిల్లీ, మార్చి 12:** మహిళల ప్రీమియర్‌లీగ్‌లో భాగంగా ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌కు దూసుకువెళ్లింది. తనచివరి లీగ్‌మ్యాచ్‌లో ముంబయిని ఏడు వికెట్ల తేడాతో చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ముంబయి 113 పరుగులకే ఆలౌట్ అయింది. ఓపెనర్లు సజనా30, హేలీ మాథ్యూస్ 26 పరుగులుచేసారు. ఇతర బ్యాటర్లందరూ కూడా నిరాశపరిచారు. ఎలిస్ పెర్రీ ఆరువికెట్లు తీసి ముంబయి ఇన్నింగ్స్‌ను పేకమేడలా కూల్చివేసింది ఆ తర్వాత బ్యాటింగ్‌చేసిన బెంగళూరుజట్టు 15 ఓవర్లలోమూడు వికెట్ల నష్టానికి 115 పరుగులుచేసింది. 30 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్ ఏడు వికెట్లు తేడాతో విజయం సాధించి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎలిస్‌పెర్రీ ఎంపిక అయింది. టాస్‌గెలిచి బ్యాటింగ్‌చేపట్టిన ముంబయి ఇండియన్స్ 19 ఓవర్లలో 113 పరుగులకే ఆలౌట్ అయింది. ఆర్సీబీ క్రికెటర్ అలిస్‌పెర్రీ ధాటికి ఒకదశలో 64/1గా ఉన్న ముంబయి ఇండియన్స్ 13 ఓవర్లు పూర్తయేసరికి 82/7గా మారిపోయింది. ఐదు ఓవర్ల వ్యవధిలో ముంబయి ఆరు వికెట్లు కోల్పోయింది. తొమ్మిదో ఓవర్‌లో పెర్రీవేసిన నాలుగో బంతికి సజన బౌల్డ్ కాగా తర్వాత బంతికే హర్మన్‌ప్రీత్‌కౌర్‌కూడా డకౌట్ అయింది. పెర్రీ 11వ ఓవర్‌లోమొదటి బంతికే అమేలియా కెర్ రెండుపరుగులకే ఎల్బీగా వెనక్కిపంపించింది. ఇక మూడో బంతికి అమన్‌జ్యోత్‌కౌర్ నాలుగు పరుగులకే బౌల్డ్ అయింది. 13వ ఓవర్‌లో పూజావస్త్రాకర్, నటాలీసీవర్‌బ్రంట్‌లు పెవిలియన్‌చేరారు మహిళా ప్రీమియర్‌లీగ్‌లో తొలిసారి ఆరు వికెట్లప్రదర్శనతోచెలరేగిన ఆమె ఈ లీగ్‌లో పెర్రీ ఉత్తమబౌలింగ్ ప్రదర్శన ఇచ్చింది. మ్యాచ్‌లో తొలి 9 బంతుల్లో ఒక్క వికెట్‌కూడా తీయలేని పెర్రీ తర్వాత 15 బంతుల్లోనే ఆరువికెట్లు తీసింది. వీటిలో నలుగురు క్లీన్‌బౌల్డ్ కాగా ఇద్దరు ఎల్బీగా క్రీజును వీడారు. ఇకతర్వాత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ 114 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగింది. బెంగళూరు బ్యాటర్లు 15 ఓవర్లలోనే



టార్గెట్‌ఛేదించారు. కెప్టెన్ స్మృతి మంధాన 11 పరుగులకే రిమితం అయినా ఎలిస్‌పెర్రి 40, రిచాఘోష్ 36 పరుగులుచేసి రాణించారు. దీనితో ఆర్సీబీ ప్లేఆఫ్స్‌కు చేరుకుంది.

# స్కూల్ యూనిఫామ్స్ కుట్టే బాధ్యత మహిళా సంఘాలకు అప్పగింత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 12:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్కూల్ విద్యార్థుల యూనిఫామ్‌లు కుట్టే పనులను మహిళా సంఘాలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జీవో జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా 28,200 మహిళా సంఘాలకు యూనిఫామ్‌లు కుట్టే బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. 63.44య లక్షల డ్రెస్సులను మహిళా సంఘాలు కుట్టనున్నాయి. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ జీవో జారీ చేసింది. ఆయా జిల్లాల పరిధిలో డిపార్ట్‌మెంట్ల వారీగా ఎన్ని స్కూల్ యూనిఫారాలు కుట్టించాలనే వివరాలను జిల్లా కలెక్టర్లు సేకరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో విద్యాశాఖ పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ సంక్షేమ పాఠశాలలకు 63.44 లక్షల జతల యూనిఫామ్స్ అవసరం అవుతాయి. ఈ యూనిఫామ్స్‌ను 45 రోజుల్లో కుట్టించాల్సి ఉంటుంది.

# బాండ్ల వివరాల జాబితా సుప్రీంకు ఇచ్చిన ఎస్‌బిఐ

### 15 కల్లా ఇసి వెబ్‌సైట్‌లోకి



**న్యూఢిల్లీ, మార్చి 12:** సుప్రీం కోర్టుస్పష్టమైన ఆదేశాలు జారీచేయడంతో భారతీయ స్టేట్‌బ్యాంకు ఎన్నికల బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించింది. దీనితో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకల్లా ఎన్నికల సంఘం తన వైబ్‌సైట్‌లో ఈవివరాలన్నింటినీ పొందుపరచాలి. సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఎన్నికల సంఘం కూడా పనిచేయాల్సి ఉంటుంది. బ్యాంకు ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇందుకు సంబంధించి కోర్టు ఉత్తర్వులు పాటించినట్లుగా చెపుతూ ఎలాంటి పిటిషన్ దాఖలుచేయలేదు. అయితేబుధవారం ఇందుకు సంబంధించి పిటిషన్ వేస్తామని ఎస్‌బిఐ వర్గాలు తెలిపాయి. సుప్రీంకోర్టు ముందురోజే ఎస్‌బిఐకి అల్టిమేటమ్ ఇస్తూ 24గంటల్లోపు వివరాలను ఎన్నికల సంఘానికి అందచేయాలని, ఎన్నికల సంఘం కూడా ఆ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లోప్రకటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేయడంతోపాటు బ్యాంకు ఆదేశాలు పాటించకుంటే కోర్టుధిక్కారం కింద పరిగణించాల్సి ఉంటుందని జస్టిస్ డివై చంద్రచూడ్‌తోకూడిన ధర్మాసనం వెల్లడించింది. ఉద్దేశ్యపూర్వకంగానే కోర్టు ఉత్తర్వులు అమలుచేయడంలేదని, కోర్టుధిక్కారం విచారణచేస్తామని హెచ్చరించారు. తొలుత జూన్30వ తేదీవరకూ గడువు కోరినప్పటికీ గత 26 రోజులుగా ఏంచేస్తున్నట్లని సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించింది. బ్యాంకు కోరిన గడువు సార్వత్రిక ఎన్నికలు ముగిసేంతవరకూ కోరింది. ఎస్బీఐ ముంబయి బ్రాంచ్‌లో ఉన్న సీల్డ్‌కవర్‌ఐ తెరిచి ఇవ్వడానికి ఇంత గడువు దేనికని 24 గంటల్లో అందచేయాలని హెచ్చరించడంతో బ్యాంకు కదలక తప్పలేదు. గతనెలలోనే సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల వ్యవస్థ చట్టవిరుద్ధమని, రాజ్యాంగ వ్యతిరేకమని సమాచార హక్కును కూడా కూడా ఉల్లంఘిస్తోందని సుప్రీం బెంచ్ బాండ్ల వ్యవస్థను రద్దుచేయాలని తీర్పునిచ ఇచ్చింది. అలాగే ఎస్‌బిఐ ఈ బాండ్ల వివరాలను ఈనెల 6వ తేదీలోపు ప్రకటించాలని కోరింది. ఎన్నికల సంఘం కూడా 13వ తేదీకల్లా వెబ్‌సైట్‌లో పొందుపరచాలని కోరింది.

# నీరివ్వడంలేదని పంటకు నిప్పుపెట్టి రైతుల నిరసన

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాగు నీటి సమస్య తీవ్రతరం కావడంతో యాసంగి పంటలు ఎండిపోతున్నాయి. దీంతో నీరు ఇవ్వాలని వివిధ ప్రాంతాల్లో రైతులు రోడ్డెక్కి ఆందోళన చెస్తున్నారు. ఈ నేపథ్యంలో సిరిసిల్లా జిల్లాలో ఎండి పోతున్న పంటలకు సాగు నీరివ్వడం లేదని నిరసిస్తూ వరి పంటకు నిప్పుపెట్టి రైతులు నిరసన తెలిపారు. లింగాపూర్ మండలంలో రెండు ప్రాజెక్టులు ఉన్నప్పటికీ, పంటలు ఎండిపోతున్నా సాగు నీరు అందించకపోవడంతో ఆవేదన చెందిన రైతులు తమ పంట పొలాలకు నిప్పు పెట్టారు. ఇల్లంతకుంట మండలంలో మిడ్‌మానేరు, అన్నపూర్ణ రెండు ప్రాజెక్టులు ఉన్నా కూడా, సమీపంలో ఉండే రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయమై అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకూ ఎకరానికి దాదాపు 25 వేల రూపాయలు వరకూ అప్పులు చేసి పంటలు సాగు చేస్తే, నీరు లేక కళ్లముందే చేలు ఎండిపోతున్నాయని, అది చూసి తట్టుకోలేక పంటకు నిప్పు పెట్టినట్లు రైతులు కన్నీటి పర్యాంతమయ్యారు.

# జిఓ 317పై సబ్ కమిటీ భేటీ

### 14న సంఘాలతో సమావేశం కావాలని నిర్ణయం

### ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుంచి వినతులు స్వీకరణ

### సర్వీసెస్ శాఖ కార్యదర్శి నోడల్ అధికారిగా నియామకం

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జీవో నంబర్ 317 మూలంగాణ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుంచి సమస్యలను స్వీకరించాలని జీవో 317పై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఈ నెల 14న సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. సబ్ కమిటీ సమావేశం మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సబ్ కమిటీ ఛైర్మన్ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు హాజరయ్యారు. జీవోలు 317, 46 మూలంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను ఆదేశించింది. ఉన్నతాధికారులతో కేబినెట్ సబ్‌కమిటీ మంత్రులు జీవో నంబర్ 317, 46 లోని లోటుపాట్లు, పలు అంశాలపై లోతుగా అధ్యయనం చేసి చర్చించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడానికి ఈ నెల 14 సాయంత్రం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించాలన నిర్ణయించారు. వారు తమ సమస్యలను చెప్పుకోవడానికి ఆన్‌లైన్ ద్వారా కూడా అవకాశం కల్పించాలని ఉపసంఘం అధికారులను ఆదేశించింది. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని సబ్ కమిటీ ఛైర్మన్ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సెక్రటేరియట్ సర్వీసెస్ కార్యదర్శి నిర్మలను సబ్‌కమిటీ తరపున వినతులను స్వీకరించడానికి నోడల్ అధికారికగా నియమించినట్టు తెలిపారు. సమావేశంలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు, పీఆర్సీ ఛైర్మన్ శివ శంకర్, సెక్రటేరియట్ సర్వీసెస్ కార్యదర్శి నిర్మల, పాఠశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ విద్య డైరక్టర్ శృతి ఓజా తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా తెలంగాణకు రక్ష

>> నాయకులు కదన భేరి సభను నిర్వహించారు... ఈ కదన భేరి సభలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై తనదైన శైలిలో విమర్శించారు... కరీంనగర్ లక్ష్మి గడ్డ అని, అందుకే పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఇక్కడి నుండే శ్రీకారం చుట్టనున్నారు.. వ్యవసాయ స్థిరీకరణ కోసం అనేక ప్రయత్నాలు చేసి విజయం సాధించామన్నారు.. రైతుల కోసం రైతు బంధు అమలు చేశామన్నారు.. సాగు నీటి అవసరాల కోసం ప్రాజెక్టులు నిర్మించామన్నారు.. రైతులకు వ్యవసాయ పెట్టుబడి అందిస్తూ, 24 గంటల కరెంట్ అందిచామన్నారు. రాష్ట్ర ప్రజల తమాషాకు ఓట్లు వెయ్యద్దనీ, ఆలోచించి ఓట్లు వేయాలన్నారు... మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓటు శాతం తేడాతో కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్ర పరిస్థితి ఎలా ఉందో చూసి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవం కోసం, హక్కుల కోసం కేంద్రంతో కొట్లాడి ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, ఢిల్లీ పాలకుల దగ్గర తెలంగాణ ఆత్మ గౌరవం తాకట్టు పెడతారని ఆరోపించారు. కేంద్రాన్ని రాష్ట్రాన్ని ప్రశ్నించేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని చెప్పారు. రాష్ట్ర ప్రజల త్రాగునీటి, సాగునీటి అవసరాలు తీర్చమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర పోలీసులకు రాజకీయాలు ఎందుకు అని ప్రశ్నించారు... సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో ప్రజల కోసం మాత్రమే పనిచేశామన్నారు. రాజకీయ కక్ష్యాలు పెట్టుకోలేదని, పోలీసులతో దాడుల్లు చేపించలేదన్నారు. మత సామరస్యంతో మాత్రమే ముందుకు సాగామని చెప్పారు. గులాబీ జెండా తెలంగాణా ప్రజలకు రక్షగా ఉంటుందన్నారు. తెలంగాణ ఉన్నత వరకు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. ముస్లిం సోదరులకి శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేయలేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న మాజీ ఎంపీ వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు.రాష్ట్రం దిశా దశ లేకుండా అన్నామో రామచంద్ర అంటున్న సమయంలో, ఆ రోజు నాకు ఉన్న పదవులు అన్ని వదిలేసి జై తెలంగాణ అని బయలుదేరి కొట్లాడి తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. కరీంనగర్ జిల్లా పోరాటాల గడ్డ అని, ఇక్కడి నుండి ప్రారంభించానని మరోసారి స్పష్టం చేశారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతా అన్నాడు ఒక మంత్రి అని ఆరోపించారు. ఇంత అసహనం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవసరం లేదని హితవుపలికారు.

తెలంగాణ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి మానవ బాంబు అవుతానని అనవచ్చా ప్రజలే ఆలోచించాలన్నారు.. ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చింద్రు అందుకే మా కంటే మంచిగా పని చేయాలన్నారు. నేను ఉన్నప్పుడు కరెంట్ కష్టాలు ఉంటే వాటిని అదిగమించనన్నారు. కరెంట్ కోతలు లేని పరిపాలన కొనసాగించామన్నారు. రైతు బందు ఇవ్వకున్నా, కరెంట్ ఇవ్వకున్నా, మాకు ఓటు వేసింద్రు అని కాంగ్రెస్ వాళ్ళు అనుకుంటారు అందుకే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను రాష్ట్రంలో ప్రజలు గెలిపించాలన్నారు. ఒక్క నవదోయ పాఠశాల ఇవ్వని మోడీ ప్రభుత్వానికి ఎందుకు ఒక్క ఓటు వేయాలి అన్నారు. బండి సంజయ్‌కు వినోద్ కుమార్‌కు ఏమైనా పోలిక ఉందా మీరే ఆలోచించాలన్నారు.. కేసీఆర్ ఉన్నప్పుడు ఒక్క పొలం ఎండిద్దా అని ప్రశ్నించారు. ఒక ప్రణాళిక ప్రకారం పథకాలు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇండియాలోనే మొట్టమొదటి సారిగా రైతు బంధు పథకం ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. వానాకాలం పంటకు బోనస్ ఇస్తామని బోగస్ చేసారని కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వలన నీళ్లు ఏవిధంగా వచ్చినాయో మీ అందరికీ తెలుసన్నారు. కాళేశ్వరంలో రెండు పిల్లర్లు క్రుంగితే దానిని రిపేర్ చేయించక ఏదో జరిగిందని రద్దతం చేయడం సరికాదన్నారు.

తెలంగాణ బలంగా ఉండాలంటే బీఆర్ఎస్ బలంగా ఉండాలన్నారు. ప్రభుత్వం నడిపే విధానం ఏవిధంగా ఉందో ప్రజలు ఆలోచించాలన్నారు.. 60 ఏండ్ల స్వతంత్రంలో నేతన్నల చావులు ఆగాలి అని ప్రత్యేకంగా నేతన్నల కోసం బతుకమ్మ చీరలు తీసుకువచ్చాము అన్నారు. ఆనాడు సమైక్య పాలకులను తిట్టినం కానీ ఇప్పుడు వారు అంత కంటే ఎక్కువ ఉన్నారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ పెద్దల వద్ద తాకట్టు పెట్టాలి చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గెలిచిన నాలుగురు బీజేపీ ఎంపీలు ఏమైనా పనులు చేసింద్రా అని ప్రశ్నించారు. దళిత బంధు తెచ్చిన ఇతర పథకాలు తెచ్చినా కులం, మతం చూడాలే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసులు చేస్తున్న దౌర్జన్యాలు ఇక ఆపాలన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. కరీంనగర్ నియోజకవర్గానికి బండి సంజయ్ ఏమైనా చేసిండా ప్రశ్నించారు. నియోజకవర్గం ప్రజలపై ప్రేమతో మాత్రమే నేను ఎంపీగా పోటీ చేస్తున్నానని, అబద్ధాల పునాదిపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని విమర్శించారు. ప్రజలు మార్పు జరగాలంటే మార్పు జరిగింది కాని పంటలు ఎండిపోయి రైతుల ఏడుస్తున్నారని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తనని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కదనభేరి సభలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,తదితర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన కోకాకోలా ప్రతినిధి బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 12:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సోమవారం హిందుస్తాన్ కోకాకోలా బేవరేజెస్ సీఈవో జాన్ పబ్లో రోడ్రిగ్జ్ కలిశారు. రోడ్రిగ్జ్‌తో పాటు కోకాకోలా ప్రతినిధుల బృందం కూడా సిఎం రేవంత్‌ను కలిసింది

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ యొక్క కార్యాలయం PR రీజియన్, కరీంనగర్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నం. 754 to 765/SE/Tenders/2023-24 తేది: 12.03.2024
మొత్తం పనుల సంఖ్య (12) రాజన్న సిరిసిల్లా జిల్లాలో బోయిన్‌పల్లి మండలం యొక్క తాడగొండ గ్రామం వద్ద ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణం. దిగువ సంతకందారునిచే. మొత్తం అంచనా ధర రూ.271.30 లక్షలు. బిడ్ అప్‌లోడింగ్ ప్రారంభ తేది : 14.03.2024కు. ముగింపు తేది: 22.03.2024. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tenders.telangana.gov.in నుండి పొందవచ్చును.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, PR రీజియన్, కరీంనగర్.
DIPR.No.2986-DP/CL/Advt/1/2023-24 తేది: 12.03.2024

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం: కాగజ్‌నగర్, కుమురంభీమ్ అసిఫాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నం. E1/T/7/MCK/2023 తేది:12.03.2024
పైన పేర్కొన్న టెండర్ ప్రకటన నం. ప్రకారం, ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ క్రింద రూ. 94.25 లక్షలకు (3) నం॥లు మునిసిపల్ సాధారణ నిధి క్రింద కాగజ్‌నగర్ మునిసిపాలిటీ, మునిసిపల్ కమిషనర్ టెండర్ కోరుతున్నారు. వివరాలు ఈ విధంగా: 1) మొత్తం పనుల సంఖ్య: 3నం॥లు యొక్క పని. 2) మొత్తం పనుల విలువ: రూ.94.25 లక్షలు. 3) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 13.03.2024 ఉ॥ 11.00గం॥ వద్ద. 4) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 22.03.2024 మ॥ 3.00గం॥ వద్ద. 5) బిడ్ తెరచు తేది: 22.03.2024 సా॥ 04.00గం॥ వద్ద. 6) కార్యాలయంలో సంప్రదించడానికి అధికారి పేరు, చిరునామా: ది మునిసిపల్ కమిషనర్, కాగజ్‌నగర్, 6300688040 & 9618072876.
సం/-. మునిసిపల్ కమిషనర్,కాగజ్‌నగర్.
DIPR.No.11594-PP/CL/Advt/1/2023-24 తేది:12.03.2024

# ఆ ఒక్కటి అడక్కు..ఎంజాయ్ చేసేలా ఉంటుంది: 'అల్లరి' నరేష్

హీరో అల్లరి నరేష్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ఆ ఒక్కటీ అడక్కు.. మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చికల నిర్మిస్తున్నారు., భరత్ లక్ష్మీపతి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.ఫారియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం వేసవిలో విడుదల కానుంది.. టైటిల్ గ్లింప్స్, సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీ ఇచ్చారు.. ఫ్లాట్‌లైన్ చాలా చాలా ఆసక్తికరంగా ఉంటుందని తెలిపారు. పాన్ ఇండియా లాంటి సమస్య పెళ్లిని ఎంచుకుని మల్లి అంకం దీన్ని వినోదాత్మకంగా రూపొందించారు..




అల్లరి నరేష్ తన అల్లరితో మళ్లీ అలరించారు.. తన కామిక్ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు.. నరేష్ గర్ల్ ఫ్రెండ్‌గా ఫరియా అబ్దుల్లా కూల్‌గా కన్పించారు.. వెన్నెల కిశోర్ , వైవా హర్ష వంటి హాస్యనటులు మరింత వినోదానర్ని పంచారు.. సూర్య క్యాప్సర్ చేసిన విజువల్స్ ఆకట్టుకున్నాయి. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ, నాన్నగారి ఆ ఒక్కటీ అడక్కు సినిమాకు ఈ సినిమాకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఇది ఎలాంటిసీక్వెల్ కాదని అన్నారు నాన్నాగారి సినిమాలో జీవితంలో సెటిల్ కాకుండా పెళ్లిచేసుకునేవాడి కథ .. అనిచెప్పారు. . ఇందులో సెటిల్ అయినా పెళ్లి కాని వాడి కథ అన్నారు. చాలా హిలేరియస్‌గా సినిమాను చేశామన్నారు. వింటేజ్ నరేష్ రావాలని చాలా మంది అడుగుతున్నారని అన్నారు.. మళ్లీ కామెడీ సినిమాలు చేయాలని కోరారు. చాలా ఆరోగ్యకరమైన కామెడీ చేయాలనే ఉద్దేశ్యంతోనే కథపై చాలా శ్రద్ధ తీసుకుని సినిమాచేశామన్నారు. నా బలం. కామెడీ, ఈసారి మరింత నవ్వించేలా ఈ సినిమాను చేశామన్నారు. మంచి కంటెంట్ ఉన్న కామెడీ ఎంటర్ టైనర్ అని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత రాజీవ్ చిలక, దర్శకుడు మల్లి అంకం, అబ్బూరి రవి తదితరులు మాట్లాడారు.

# 'ఓం భీమ్ బుష్' ఫన్ లైడర్‌గా ఉంటుంది

ఓ౦ భీమ్ బుష్ క్రేజీఫన్ రైడర్.. హీరో శ్రీవిష్ణు , ప్రియదర్శి, రాహుల్ తదితరులు నటించారు. వి.సెల్యూలాయిడ్ సునీల్ బలుసు కలిసి నిర్మిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. ఈచిత్రం మార్చి 22న విడుదల కానుంది. ఈ నేపథ్యలో యూనిట్ మీడియాతో మాట్లాడింది. సన్నీ ఎంఆర్ గతంలో స్వామిరారా.. ఉయ్యాల జంపాలా..లతోపాటు నా హుషారు సినిమాకు కూడాచేశారన్నారు.



నిర్మాతలువంశీ, విక్రమ్ సునీల్ గార్లు వ్యవహరించారని తెలిపారు. కథ చెప్పగానే ఓకే చేశానని అన్నారు. ఇప్పటి వరకు సినిమా చూసిప వానంతా. చాలా పాజిటివ్‌గా స్పందిచారని తెలిపారు. తప్పకుండా మ్యాజిక్ క్రియేట్ అవుతుందని తెలిపారు.

# 'రోటీ కపడా రొమాన్స్' సాంగ్ రిలీజ్

హుషారు వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన లక్కీమీడియా అధినేత బెక్కం వేణుగోపాల, సృజన్ కుమార్ బొజ్జలతో నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్ నటించారు. ఈచిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు ఏప్రిల్ 12న ఈచిత్రం విడుదలకానుంది. తాజాగా




ఈ చిత్రం నుంచి ఓ మై ఫ్రెండ్ అనే లిరికల్ వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. బిగ్ బాస్‌ఫేం

# ఆ సమయంలో ఇబ్బంది పడకుండా ఉండాలంటే..



నేషనల్‌క్రష్ రష్మిక మందన్న ఇటీవల సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటోంది.. తాజాగా తన పీరియడ్స్ బాధ గురించిషేర్ చేసింది.. ఆ సమయంలో వచ్చేనొప్పిని తట్టుకోవాలంటే ఏంచేయాలి? ఆ నొప్పి నుంచి కాస్త అయినా ఉపశమనం పొందాలి..అంటే ఏం చేయాలి? అంటూ నెట్టింట ఒక పోల్‌ను పెట్టటం ద్వారా తన బాధను చెప్పుకొచ్చింది.. ఐస్‌క్రీమ్, చాక్లెట్స్ తినా? ఎవరైనా కొట్టాలా? ఏదైనా సినిమా చూడాలా? ఏడుస్తూ కూర్చొవాలా? అంటూ ప్రశ్నించి తనకు ఒకసమాధానం చెప్పండి..అంటూ రష్మిక ఇన్‌స్టా స్టోరీలో పేర్కొంది.. ప్రస్తుతం ఈపోస్ట్ తెగ వైరల్ అవుతోంది.. నెట్టింట ఆమె ఫాలోవర్స్ తోచిన సలహాలు ఇవ్వటం మొదలెట్టారు.. అమ్మడు కెరీర్‌విషయానికొస్తే,, ప్రస్తుతం పుష్ప2 సినిమాలో నటిస్తోంది.. ధనుష్, శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లోని సినిమాలో కూడా నటిస్తోంది.. ఇంకా రెండు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో కన్పించనుంది.ఇదిలా ఉండగా, యానిమల్ చిత్రం తర్వాత ఈ భామ బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది.




# నా దేశం కోసం.. నా ప్రజల కోసమే 'రజాకార్'

బాబీ సింహా. వేదిక, అనుష్య త్రిపాఠి , ప్రేమ తదితరులు నటించిన చిత్రం రాజాకార్.. మార్చి 15న విడుదల కానుంది. దక్షిణాది భాషల్లో ప్రేక్షకులను అలరించనుంది. నిర్మాత గూడూరు నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు.ఆయన మాటల్లోనే... నాచులర్‌గా జరిగిన కథ అని



అన్నారు. ఎవరు వ్యతికేస్తున్నారు.. రజాకార్ల వారసులువ్యతిరేకిస్తారు. అనేఅంశాలుంటాయని తెలిపారు. 2022 జనవరి 27న రేణిగుంట ఎయిర్‌పోర్టులో దిగాను నా పొలిటికల్ కెరీర్ అయిపోయిందని అన్నారు. ప్రతి పాత్రకు అరుదైన న్యాయం జరిగిందని తెలిపారు.

# 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం' లుక్

తెలుగు ప్రేక్షకులు మెచ్చిన నటుడు రావు రమేష్., తండ్రి రావుగోపాలరావుకు తగ్గ తనయుడిగా పేరుతెచ్చుకున్న నటుడు..ఇపుడు ఆయన హీరోగా , టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం మారుతి నగర్ సుబ్రహ్మణ్యం. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ



నటిస్తోంది.. అంకిత్ కొయ్య,రమ్య పసుపులేటి, హర్షవర్ధన్ కీలక పాత్రల్లో నటించారు. పీబీర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై ఈసినిమా రూపొందుతోంది. ఇందులో రావు రమేష్ పాత్ర చూస్తే హైలెట్‌గా నిలిచిందిన. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాతలు. ప్రేక్షకులే ముఖ్యఅతిథులుగా పిబిఆర్ సినిమాస్ లోకమాత్రే సినిమాటిక్స్ , సంస్థలపై ఈసినిమా రూపొందుతోంది. బుజ్జిరాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాత్కలు.మారుతి సుబ్రహ్మణ్యం టీం చేసిన కొత్త ప్రయత్నానికి మంచి స్పందన వస్తోందన్నారు. దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ, ఇప్పటి వరకు రావు రమేష్ చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్రలో ఉంటుందన్నారు. రావు రమేష్ తదితరులు మాట్లాడారు.

# ఫ్యామిలీ స్టార్ నుంచి సెకండ్ సింగిల్ రిలీజ్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీస్టార్ సినిమా నుంచి సెకండ్ సింగిల్ కళ్యాణి వచ్చా వచ్చా.. రిలీజైంది.. వెడ్డింగ్ సెలబ్రేషన్స్ సందర్భంగా వచ్చే ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. గోపీసుందర్ సంగీతం అందించారు. ఈపాటలో విజయ్, మృణాల్ ఠాకూర్ అప్పీరియన్స్ బ్యూటిఫుల్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. కళ్యాణి వచ్చా వచ్చా... లిరికల్ సాంగ్



ఆకట్టుకుంది. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ప్రొడ్యూసర్ వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈసినిమా ఏప్రిల్ 5న తెలుగు, తమిళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది.

# 'మార్కెట్ మహాలక్ష్మి' ట్రైలర్ లాంచ్

మార్కెట్ మహాలక్ష్మ ట్రైలర్ ఒక తండ్రి తన కొడుక్కి పెళ్లి కట్నంకోసమే చేయాలనుకోవటంతో స్టార్ట్ అవుతుంది.. ఈచిత్రం ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఎంతో విభిన్నంగా అందరినీ ఆకట్టుకునేలా ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్నాయి..తండ్రి కొడుకుకి తీసుకురావటం, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన పార్వతీశం వాటిని తిరస్కరించటం,. ఇలా ఉండగా, ఒక రోజు మార్కెట్‌లో



మహాలక్ష్మి ని చూసి ప్రేమలో పడతాడు హీరో. ఆ తర్వాత ఇంప్రస్ చేయటానికి జరిగిన సిచువేషన్స్ , కష్టాలు, చివరికి వీరెలా కలిశారన్నదే చిత్రమన్నారు,. ఈ చిత్రం త్వరలో విడుదల కాబోతోంది.

# త్రిషకి 'విశ్వంభర' కానుక



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. ఈచిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ భారీ సోషియో ఫాంటసీ సినిమాలో హీరోయిన్‌గా సీనియర్ స్టార్ భామ త్రిష నటిస్తోంది.. ఈచిత్రంలో జాయిన్ అయినప్పటి నుంచి త్రిష చాలా విషయాలను సోషల్‌మీడియాలో ఆసక్తికరంగా పోస్ట్‌చేస్తోంది..ఈసినిమాతో ఆమె ద్విపాత్రాభినయం అంటూ టాక్ విన్పిస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా త్రిష సోషల్‌మీడియాలో షేర్ చేసిన పోస్ట్ ఆసక్తికరంగా మారింది.. గత కొన్ని రోజులుగా విశ్వంభర సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్న ఆమెకు మెగాస్టార్ చిరంజీని నుంచి చిరుబహుమానం అందింది.. ఆ విషయాన్ని ఈ భామ సోషల్‌మీడియా ద్వారా పంచుకుంది.. చిరు సార్ తనకు టెంపరేచర్ కంట్రోల్స్ మగ్‌నుబహుమతిగా ఇచ్చారంటూ పేర్కొంది.. చిరు ఇచ్చిన అరుదైన ఫ్యాన్సీ మగ్‌ను త్రిష సోషల్‌మీడియా ద్వారాషేర్ చేసి కృతజ్ఞతలు తెలుపుతూ, తన ఆనందాన్ని పంచుకుంది.. ఇక విశ్వంభరసినిమా విషయానికొస్తే, యూవీ క్రియేషన్స్ సంస్థలో భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.. వచ్చేఏడాది సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# బాలయ్య సినిమా అదిరిపోయే లెవల్లో ఉంటుంది: ఊర్వశి రౌతేలా




నందమూరి నటసింహం నందమూబారి బాలకృష్ణ హీరోగా, దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న చిత్రం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. బాలకృష్ణ కెరీర్‌లో 109వ చిత్రంగా ఇది రాబోతోంది.. ఈచిత్రం నుంచి రీసెంట్‌గా వచ్చిన బ్లాస్టింగ్ ట్రీట్ ఫస్ట్ గ్లింప్స్‌తో మరిన్ని అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రంతో బాలకృష్ణ పాన్‌ఇండియా ఎంట్రీ ఇస్తున్నట్టుయంగ్ బ్యూటీ ఊర్వశి రౌటేలా రివీల్ చేసింది.. తాను ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నానని చెప్పుకొచ్చింది.. మరి తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో బాలయ్య109 పాన్‌ఇండియా సినిమా అంటూ కన్ఫర్మ్ చేసేసింది.. తన తదుపరి బిగ్గెస్ట్‌మూవీ పాన్‌ఇండియా సినిమా అంటూ, బాలయ్య 109 చిత్రమని, గ్లింప్స్ యూట్యూబ్‌లో నెంబర్ 1 స్థానంలో ట్రెండ్ అవుతోందని రివీల్ చేసింది.. ఈచిత్రానికి థమన్

# వేసవిలో ఇవి పాటిస్తే అందం..



వేసవికాలం వచ్చిందంటే, చెమట, ఉక్కపోత సమస్యలు మొదలు. విపరీతమైన ఎండ, చెమట కారణంగా చర్మ సమస్యలు, మొటిమలు, ముఖం ట్యాన్ మార్పులు కూడా చుట్టుముడతాయి.

**రోజంతా అధిక వేడి కారణంగా, తేమ తగ్గిపోతుందని చర్మ సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పాటించాలంటారు స్కిన్ కేర్ నిపుణులు.**



వాటర్ బేస్ట్ కూరగాయలు, పుచ్చకాయ, ద్రాక్ష లాంటి సీజనల్ పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. పుచ్చ, దోస, టమోటా వంటి నీరు అధికంగా ఉండే కూరగాయల వల్ల చర్మం తేమగా మృదువుగా ఉంటుంది ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మ సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. అలాగే కొబ్బరి నీళ్లు, పల్చని మజ్జిగ లేదా లస్సీ తీసుకుంటే దాహార్తిని తీర్చడమే కాదు, ఆరోగ్యానికి మంచిది.

వేసవిలో వచ్చే అత్యంత సాధారణ సమస్య మొటిమలు చర్మంలోని బాక్టీరియా, నూనెలు చెమటతో మిళితం కావడం వల్ల రంధ్రాలు మూసుకుపోయి మొటిమలు ఏర్పడటం వల్ల జిడ్డు చర్మం ఉన్నవారు వీటితో ఎక్కువగా బాధపడతారు. హానికరమైన యువి కిరణాలకు గురైనప్పుడు, మెలనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. మెలనిన్ ఫోటోప్రొటెక్టివ్ లక్షణాలను కలిగి ఉంది. దీంతో చర్మం టాన్డ్‌గా మారుతుంది. ఇంకా దురద, దద్దుర్లు, చెమట పొక్కులు ప్రిక్లీ హీట్, సన్ బర్న్ లాంటి సమస్యలొస్తాయి.

**.. ఫేస్ ప్యాక్స్ :** పాలు, తేనె, ఆలోవెరా, పుచ్చ, బొప్పాయి, టమాటా, పసుపు లాంటి సహజమైన పదార్థాలతో ఫేస్ ప్యాక్ వేసుకోవాలి. ఈ ప్యాక్‌ను ముఖంపై 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై మృదువుగా చేతులతో మసాజ్ చేయండి. కొద్ది సేపటి తర్వాత సాధారణ నీళ్లతో ముఖాన్ని కడుక్కుంటే మెరిసే చర్మాన్ని పొందవచ్చు.

.. నీళ్లు, నీరు ఎక్కువగా ఉండే కూరగాయలు, పండ్లు... వీటితోపాటు వేసవిలో అన్ని సమయాల్లో నీరు ఎక్కువగా తాగాలి. ఎండలోకి వెళ్లేడపుడు సన్ స్క్రీన్ వాడాలి. కనీసం వారానికి రెండుసార్లు ఫేస్ స్క్రబ్ ఉపయోగించండి. హెవీ మేకప్‌కు దూరంగా ఉండాలి. జిడ్డులేని మాయిశ్చరైజర్ వాడాలి. కళ్లు, పెదవులు, పాదాలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. హానికరమైన సన్‌రేస్ నుండి కళ్లను కాపాడుకునేందుకు ఎప్పుడూ సన్ గ్లాసెస్ ధరించండి.ఇంకా పెదాలు ఎండిపోకుండా ఉండాలంటే రాత్రిపూట పెదాలకు నెయ్యి, పగలు లిప్ బామ్, కళ్లు పొడిబారకుండా సురక్షితమైన జెల్ వాడాలి.

# మహిళలు సొంతకాళ్లపై నిలబడాలనే..

**పారిశ్రామిక వేత్తల కుటుంబంలో పుట్టలేదు. కానీ, ఓ కంపెనీని సమర్థంగా నిర్వహించే స్థాయికి ఎదిగారు. గ్రామీణ నేపథ్యమూ లేదు. అయితేనేం, సేంద్రియ వ్యవసాయం చేపట్టారు. చదివింది అకౌంటెన్సీ అయినా.. పాటలు కడతారు. సంగీతం సమకూరుస్తారు. రేపటితరం అంత్రప్రెన్యూర్స్‌కు దిశానిర్దేశం చేస్తారు. సామాజిక సేవకూ సమయం కేటాయిస్తారు. ఏకశిల కెమికల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ గొడవర్తి బహుముఖ ప్రజ్ఞకు మూలాలేమిటి? ఆమె మాటల్లోనే ఆ విజయ రహస్యం తెలుసుకుందాం.**



నాన్న వ్యవసాయ రంగంలో పనిచేశారు. దీంతో జగిత్యాల, మెట్‌పల్లి, నిజామాబాద్, నల్గొండ, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేశాను. కామర్స్‌లో మాస్టర్స్ చదివాను. డిగ్రీ చదువుతున్నప్పుడే.. టైపిస్ట్ ఉద్యోగంలో చేరాను. క్రమంగా సీనియర్ అకౌంటెంట్ స్థాయికి వెళ్లాను. పారిశ్రామిక నేపథ్యం ఉన్న కుటుంబం కాకపోయినా.. అంత్రప్రెన్యూర్‌షిప్ గురించి చర్చించుకునే వాతావరణంలో పెరిగాను. ఆడపిల్లల నాలుగు గోడలకు పరిమితం కాకూడదనేవారు అమ్మానాన్న. మహిళల అభిప్రాయాలకు పెద్దపీట వేసే కుటుంబానికి కోడలిగా వెళ్లడం నా అదృష్టం. అప్పటికే మా వారు హైదరాబాద్‌లో ఏకశిల కెమికల్స్ పేరుతో పరిశ్రమ ప్రారంభించారు. ఆయనకు చేదోడుగా నిలవాలనే ఉద్దేశంతో నేనూ ఫ్యాక్టరీకి వెళ్లేదాన్ని. నా నైపుణ్యాలు, అకౌంటింగ్ సామర్థ్యాలను గుర్తించి కంపెనీలో ముఖ్య బాధ్యతలు అప్పగించారు. ఆయన మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నప్పటికీ ఇండస్ట్రీ వ్యవహారాల్లో అన్నిటికీ నేనే అన్నట్టుగా బాధ్యతలు భుజాన వేసుకున్నాను. అప్పటికే ఉన్న మల్లాపూర్ యూనిట్‌కు అదనంగా వైజాగ్‌లో కొత్త శాఖ ప్రారంభించాం. దేవరయాంజల్ ప్రాంతంలో ఆర్గానిక్ ఫార్మింగ్ చేపట్టాం. అదే సమయంలో ఓ గృహిణిగా ఇంటి వ్యవహారాలనూ చక్కబెట్టుకుంటాను.

**మహిళలకే సాధ్యం...**

ఇంటికి ఇల్లాలిగా, బిడ్డకు తల్లిగా, ఆఫీసులో ఉద్యోగినిగా.. ఇలా అన్ని బాధ్యతలనూ ఏకకాలంలో చక్కబెట్టే నైపుణ్యం ఆడపిల్లకు పుట్టుకతోనే అబ్బుతుంది. పుట్టినింట, మెట్టినింట ప్రోత్సాహం దొరికితే నాయకురాలుగా ఎదుగుతుందామె. ఆ అనుభవసారాన్ని మరింత మందికి అందించాలని అనిపించేది. ఆ ప్రయత్నంలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ అంత్రప్రెన్యూర్స్‌తో అనుబంధం ఎంతో ఉపకరించింది. అప్పటికే నా క్లాస్‌మేట్ రమాదేవి..కొవె ప్రెసిడెంట్‌గా ఉండటంతో నేనూ ఈ సంస్థలో అడుగుపెట్టాను. నిజానికి ఇక్కడికి వచ్చిన తర్వాతే నాలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఎంతోమంది అంత్రప్రెన్యూర్ల స్ఫూర్తితో ఏకశిల కెమికల్స్‌ను పూర్తి స్థాయిలో భుజాన వేసుకునే ధైర్యం వచ్చింది. ఆమె నేతృత్వంలో మహిళా సాధికారతకు పనిచేస్తూనే, బంజారాహిల్స్ రోటరీ క్లబ్ సెక్రటరీగానూ సేవలు అందిస్తున్నాను.

**చిన్నతనంలోనే గజ్జెకట్టి.....**

భరతనాట్యం అంటే తెలియని రోజుల్లోనే మా అమ్మ గాత్రానికి నృత్యం చేసేదాన్ని దీంతో పాఠశాల దశలో నృత్యకారిణిగా గుర్తింపు వచ్చింది. ఆటపాటల్లోనూ ప్రతిభ చూపేదాన్ని. ఇవన్నీ నాకు నాయకత్వ పాఠాలే. కర్ణాటక సంగీతమూ నేర్చుకున్నాను. సొంతంగా రాసుకున్న పాటలకు బాణీకట్టడం ఇష్టమే. కాబట్టే, ఐదుపదుల వయసులోనూ ఉత్సాహంగా ఉండగలుగుతున్నా. ఒక కళాకారిణిగా, సేంద్రియ రైతుగా, సాహితీ వేత్తగా గుర్తింపు సాధించాను. గత ఏడాది డా. సరోజినీ నాయుడు ఇంటర్నేషనల్ అవార్డునూ గెలుచుకున్నాను.

**సవాళ్లెన్నో.....** మహిళలు పారిశ్రామిక రంగంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారు. సాధారణ గృహిణి కనుక ఈ మార్గాన్ని ఎంచుకుంటే మరింత శ్రమించాలి. సొంతకాళ్లపై నిలబడాలనే కృతనిశ్చయం ఉన్న మహిళలకు నా వంతుగా ప్రోత్సహిస్తాను. అందుకే, బంజారాహిల్స్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆంత్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపడుతున్నాం. విద్యార్థి దశలోనే యువతులను ఆంత్రప్రెన్యూర్‌షిప్ దిశగా నడిపించే ప్రణాళిక రూపొందిస్తున్నాం.

**చెలి చిట్కా**

కరెంటు పోయినప్పుడు ఎక్కువవెలుగు కావాలంటే వెడల్పయిన గిన్నెలో కొవొత్తిని అంటించి నిలబెట్టిన తర్వాత నీళ్లుపోయండి. ఆ గిన్నెను అద్దం దగ్గర ఉంచండి.

# చర్మం నిత్య యవ్వనంగా..



చర్మం ఎప్పటికి కాంతి మంతంగా ఉండాలంటే మన ఇంట్లో మనం నిత్యం ఉపయోగించే వాటితో ఈజీగా పొందొచ్చు. ముఖ్యంగా కాల్షియం కోసం తాగే పాలతో ముఖాన్ని నిత్య యవ్వనంగా ఉండేలా చేసుకోవచ్చు. అంతేగాదు వార్ధకధ్యపు లక్షణాలకు కూడా చెక్ పెట్టొచ్చు. పాలతో చర్మ సౌందర్యం పెంచుకునే సింపుల్ చిట్కాలేంటంటే..

**.. పాలతో చర్మ సౌందర్యం .** ◆. చర్మం కాంతిమంతంగా మెరవాలంటే క్రీమ్‌లు లోషన్‌లకు బదులు ఇంట్లో ఉండే పాలతో ప్రయత్నించి చూడండి.

◆. పచ్చి పాలలో దూదిని ముంచి మెడ, గొంతు, ముఖాన్ని తుడిస్తేచర్మం మీద పట్టేసిన మురికి (సబ్బుతో శుభ్రం చేసినప్పటికీ వదలని మురికి) వదిలిపోతుంది.

◆ రెండు టీ స్పూన్‌ల పచ్చిపాలలో టీ స్పూన్ శనగపిండి, రెండు చుక్కల తేనె కలిపి ముఖానికి పట్టించి ఆరిన తర్వాత కొద్దిగా నీటిని చల్లి వలయాకారంగా మసాజ్ చేస్తూ శుభ్రం చేయాలి.

◆ ముఖం మీద సన్నని గీతలతో చిన్న వయసులోనే వార్ధక్యపు లక్షణాలు కనిపిస్తుంటే రోజూ మిల్క్ ప్యాక్ చేయాలి. ముఖాన్ని సబ్బుతో శుభ్రం చేసిన తర్వాత పచ్చిపాలలో దూదిని ముంచి ముఖం మీద అద్దాలి. పాలు ఆరిన తర్వాత చన్నీటితో శుభ్రం చేసి పెసరపిండి ప్యాక్ చేయాలి.

◆ రెండు టీ స్పూన్‌ల పెసర పిండిలో రెండుచుక్కల తేనె వేసి తగినంత నీటితో కలిపి ముఖానికి పట్టించి ఆరిన తర్వాత చన్నీటితో శుభ్రం చేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తుంటే చర్మం నిత్య యవ్వనంతో ఉంటుంది. వార్ధక్య లక్షణాలు దూరమవుతాయి.


# పిసిఓఎస్ పరిష్కారానికి దాల్చిన చెక్క!

సుగంధ ద్రవ్యాల్లో కీలకమైనది దాల్చిన చెక్క వంటకాలకు రుచినీ, చక్కటి ఆరోమానూ అందించే దీని వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలతో పాటు ఔషధగుణాలూ ఎక్కువే. మరి దీన్ని తీసుకుంటే కలిగే ప్రయోజనాలు తెలుసుకుందామా..



- .దాల్చిన చెక్క వాతాన్ని తగ్గిస్తుంది. అజీర్తిని అదుపులో ఉంచుతుంది. ఇందుకోసం రోజూ ఉదయాన్నే కొద్దిగా తేనెలో చిటికెడు దాల్చిన చెక్క పొడి కలిపి తినండి. అజీర్తి తగ్గి, జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.
- . ఓ గ్లాసు గోరువెచ్చని నీళ్లలో చెంచా నిమ్మరసం, చెంచా తేనె, చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి తాగితే బరువు అదుపులో ఉంటుంది. వయసు పైబడిన మహిళల్లో ఎక్కువగా కనిపించే ఆర్థరైటిస్ సమస్య అదుపులో ఉంటుంది. కీళ్లనొప్పులూ తగ్గుతాయి.
- . దాల్చిన చెక్క శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. దీన్ని రోజువారీ ఆహారం లో కొన్నాళ్లు క్రమం తప్పకుండా తీసుకుంటే సరి. గుండె ఆరోగ్యంగానూ ఉంటుంది.
- మధుమేహంతో బాధపడేవారు ఆహారంలో దాల్చిన చెక్కను వాడితే మంచిది. ఇది రక్తంలోని చక్కెర నిల్వల్ని అదుపు చేస్తుంది. ఇందులోని అలనిన్ అనే ఎంజైమ్ ఆహారం తిన్న వెంటనే శరీరం గ్లూకోజ్‌ను గ్రహించకుండా చేయగలదు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు జలుబుని తగ్గిస్తాయి.
- దాల్చిన చెక్కలో ఉండే కౌమరిన్ అనే కాంపౌండ్‌కి సహజంగా రక్తాన్ని పలుచబరిచే గుణం ఉంది. దీన్ని తీసుకోవడం వల్ల రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే సమస్యలు అదుపులోకి వస్తాయి. నోట్లోని సూక్ష్మ క్రిముల్ని నాశనం చేసి దుర్వాసనను అరికడుతుంది.
- . పిసిఓఎస్ సమస్యతో బాధపడేవారు దీన్ని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు. నెలసరి సక్రమంగా వస్తుంది. ఆ సమయంలో వచ్చే వికారం, కడుపునొప్పి వంటివి తగ్గుతాయి. నెలసరి సక్రమంగా వస్తుంది. ఆ సమయంలో వచ్చే వికారం, కడుపు నొప్పి వంటివి తగ్గుముఖం పడతాయి. ముఖ్యంగా మహిళల్లో సంతానోత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. ఇందుకోసం రోజూ ఆహారంపై పొడిలా చల్లుకుని తిన్నా మంచిదే.

# బంగారు బ్లౌజు



**అపర కుబేరుడు ముఖేష్ అంబానీ ఇంట్లో..** పెళ్లంటే మాటలా? పెళ్లే కాదు.. ఆ ముందు జరిగే వేడుకలూ అంతే వైభోగంగా జరిగాయి మరి. ఈ కార్యక్రమంలో వధూవరుల సంగతి అంటుంచితే, అంబానీల యువరాని.. ఈషా ధరించిన నవరత్నాల పసిడి బ్లౌజు అందరినీ భలే ఆకట్టుకుంది. ఇదేదో గోల్డ్‌కలర్‌లో ఎంచుకున్న డ్రెస్ అనుకునేరు. సన్నటి దారపు పోగులతో చేసిన ప్రత్యేక వస్త్రం మీద బంగారంతో చేసిన పెండెంట్లను పేర్చి హ్యాండ్ ఎంబ్రాయిడరీ చేసిన డిజైనర్ ఇది. దీన్ని ప్రముఖ డిజైనర్లు అబుజానీ–సందీప్ ఖోస్లారూపొందించారు. గోల్డ్ జరీ ఎంబ్రాయిడరీ లెహెంగాకు ఎరుపు రంగు బ్లౌజుని జత చేశారు పోల్కీ, రూబీ, వజ్రాలు, పచ్చలు, కెంపులు పొదిగిన పెండెంట్లను ఎంబ్రాయిడరీకోసం వాడారు. వీటిల్లో ఎక్కువ శాతం ఈషా వద్ద ఉన్నవే. మిగిలినవి రాజస్థాన్, గుజరాత్‌ల నుంచి తెప్పించి వినియోగించారు. ఆర్ట్‌వర్క్‌ని ముందుగా పేపర్‌పై గీసుకుని తుదిరూపు వచ్చాక బ్లౌజుపై ఉంచి గోల్డ్, సిల్వర్ జరీతో జర్దోసీ వర్క్ చేశారు. దీంతో దాని అందం రెట్టింపు అయ్యింది. భలే ఉంది కదూ!

**భార్యాభర్తల అనుబంధానికి ప్రత్యేక నిబంధనలంటూ ఉండవు. పరిస్థితులకు అనుగుణంగా సర్దుకోవాలి. ఒకరి ఇష్టాలను ఒకరు పంచుకోవాలి. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలి. అప్పుడే జీవితం ప్రశాంతంగా ముందుకు నడుస్తుంది.**

# కలిసి నడుద్దాం..



✦ ఇరువురినీ వేరువేరు నేపథ్యాలు. భిన్న అలవాట్లు, అభిరుచులు ఉండొచ్చు. అలా అని నాకు నచ్చినట్లే ఉండాలంటే దాంపత్యంలో అవ్వదు. ముఖ్యంగా ఆర్థిక విషయాల్లో ఎక్కువ వివాదాలు జరుగుతుంటాయి. ఇద్దరి మధ్యా అలాంటివి రాకూడదంటే కలిసి ప్రణాళిక వేసుకోవాలి. అంటే.. అవసరం, ఆడంబరాల మధ్య తేడాలను గుర్తించి ఖర్చుల విషయంలో జాగ్రత్త పడాలి. అప్పుడు మాత్రమే చిన్న చిన్న సమస్యలను సులువుగా అధిగమించ గలుగుతాం. దీంతో ఆర్థిక అంశాలపై క్రమశిక్షణా పెరుగు తుంది.

✦ నమ్మకం, భరోసా.. ఒకరికొకరు జీవితాంతం ఈ రెండిటినీ సమన్వయం చేసుకుంటూ సాగాలి. కొన్నిసార్లు మనకు చిన్న విషయమే అనిపించొచ్చు. కానీ ఎదుటి వారిలో నమ్మకానికి భంగం కలిగే ప్రమాదం లేకపోలేదు. అందుకే పారదర్శకంగా ఉండాలి. అపార్థాలను అపోహలనూ తొలగించే ప్రయత్నం చేయాలి.

✦ కొన్నిసార్లు కోపంలో ఏవేవో నిర్ణయాలు తీసుకుంటా. అవి తీవ్ర అనర్థాలకు దారితీస్తాయి. కొన్ని విషయాలను ప్రేమతో మాత్రమే సాధించగలం. భాగస్వామిలోని తప్పులను చెప్పాలనుకుంటే కోపం, ఆవేశంతో కాకుండా సున్నితంగా చెప్పడానికి ప్రయత్నించండి. లేనిపోని పంతాలకు పోతే ఇద్దరి మధ్యా మరింత దూరం పెరుగుతుంది. ఇరువురు ప్రేమను పంచుకంటూ, అర్థం చేసుకుంటూ అడుగులేస్తే జీవితం ఆనందంగా సాగిపోతుంది.

# కిడ్డీపూల్ శుభ్రం చేయాలంటే..

స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్‌ని ఉపయోగిస్తుంటారు. వేసవికాలంలో పిల్లలు వేడి నుంచి తట్టుకోవడానికి, రకరకాల ఆటలు ఆడుకొని సేదతీరడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ క్రమంలో నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్స్‌ని శుభ్రం చేయడం చాలా అవసరం. లేదంటే ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపుతాయి.

పూల్‌ని శుభ్రం చేయకపోతే అందులో ఉండే క్రిములు, బ్యాక్టీరియా, నీటిలో ఉండే పాచి, చెత్త, దోమ గుడ్లు.. మొదలైనవి పిల్లల ఆరోగ్యానికి హాని కలగజేస్తాయి. అంతేకాకుండా చంటిపిల్లలు విసర్జించే వాటివల్ల కిడ్డీపూల్ అపరిశుభ్రంగా తయారవుతుంది. కాబట్టి పూల్‌ని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.

**బ్లీచ్‌తో క్రిములు నాశనం..**



కిడ్డీపూల్‌ని బ్లీచ్, బోరాక్స్‌తో శుభ్రం చేయవచ్చు. బ్లీచ్ దుస్తులపై ఉండే జిడ్డు మరకల్ని పోగొట్టి వాటిని తెల్లగా చేస్తుంది. దీన్ని బాత్‌రూమ్స్, కిచెన్‌ని కడగడానికి కూడా ఉపయోగిస్తారు. బ్లీచ్‌లో బలమైన బ్యాక్టీరిసైడల్ ధర్మాలుంటాయి. ఇవి కిడ్డీపూల్‌లో ఉండే హానికరమైన క్రిములను నాశనం చేస్తాయి. అవసరమైతే క్లోరిన్, ఆల్గేసైడ్ మొదలైనవి కలపచ్చు.

ప్రతివారం కిడ్డీపూల్‌ని శుభ్రపరచి, ఎండబెట్టి, తిరిగి నీరు నింపాలి. పెద్ద కిడ్డీపూల్స్‌లో అయితే.. నీరు నింపడానికి వాటి అవసరాన్ని బట్టి ఒక పంపు, ఫిల్టర్‌ను ఏర్పాటు చేయవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

- శుభ్రం చేయడానికి వాడే రసాయనాలను తగు మోతాదులో వాడాలి. పూల్ సరఫరా చేసే కంపెనీల సూచనలు పాటిస్తే మంచిది.
- పిల్లలు పూల్‌లో ఆడుకుంటున్నప్పుడు మీ పర్యవేక్షణ చాలా అవసరం.
- స్విమ్మింగ్ సీజన్‌కు ముందు పూల్‌ని చక్కగా శుభ్రపరచాలి. అలాగే పూల్‌లో అడుగుపెట్టే ముందు పిల్లల పాదాలను కూడా శుభ్రంగా కడగాలి.
- ఒకవేళ నీరు మరికిగా ఉంటే..ఆ నీటిని పారబోసి, పూల్‌ని ఎండబెట్టి మళ్లీ నీరు నింపాలి.

# దైవం తోడుంటే..


ఆధ్యాత్మికం



ఒక ధనికుడు తనకొక మంచి గురువును చూపమని రోజూ ప్రార్థించేవాడు. అతడోరోజు ఆలయం నుంచి వస్తుంటే చినిగిన బట్టలతో ఉన్న వ్యక్తి కనపించాడు. అతని ముఖంలో తేజస్సు, ప్రశాంతత చూసి.. ఇంత పేదవాడు ఎలాంటి అలజడీ లేకుండా శాంతంగా ఎలా ఉన్నాడని ఆశ్చర్యపోయాడు. అతడిలో ఏదో ప్రత్యేకత ఉంది, కొంత ధనమిచ్చి పేదరికం నుంచి బయటపడేస్తే సంతోసిస్తాడు అనిపించింది. ఇది నీకు చాలా మంచిరోజు. అందుకే నా కంట పడేలా చేశాడు దేవుడు. భగవంతుడు నా ద్వారా నీకు అదృష్టాన్ని ప్రసాదించదలచాడు అన్నాడు ధనికుడు కాస్త గర్వంగా. నాకు చెడు రోజంటూ ఎన్నడూ లేదే! నేను దురదృష్టవంతుణ్ని చెప్పానా? నాలో అలాంటి భావమే లేదు అని అతడంటే.. అది ప్రత్యేకంగా చెప్పాలా? నువ్వు బాధల్లో ఉన్నావని స్పష్టంగా తెలుస్తోంది. పోన్లే నీకిక భగవంతుడు నాద్వారా సంతోషాన్ని ప్రసాదిస్తాడు అన్నాడు ధనికుడు. దానికి పేదవ్యక్తి దైవాన్ని నమ్ముకున్నాను. నా జీవితంలో విషాదమనేది లేదు. అది నీ ఊహ మాత్రమే అన్నాడు. ధనికుడిలో సహనం నశించి, ఏం చూసుకుని నీకింత పొగరు? అన్నాడు. అతడు నవ్వి భగవంతుడు ఏం చేసినా.. అంతిమంగా అది మన మంచికే అని నమ్ముతాను. అందుకే నాకు కష్ట సమయంలోనూ సుఖమూ, అదృష్టమే అనిపిస్తుంది అన్నాడు. ధనికుడికి చిరాకేసి నీలాంటివాడు నరకానికే వెళ్తాడు అన్నాడు. అయితేనేం. వినయం, ప్రేమ అనే రెండు చేతులతో భగవంతుని ఆలింగనం చేసుకుంటాను. అప్పుడాయన కూడా నాతోపాటే ఉంటాడు. దైవం తోడుంటే నరకం కూడా స్వర్గమే. ఆయన లేకుంటే స్వర్గం కూడా నరకమే బదులిచ్చాడు పేద. దాంతో ధనికుడికి జ్ఞానోదయమైంది. భగవంతుడు నీ రూపంలో గురువును ప్రసాదించాడన్నమాట అన్నాడు.

# మనతో మనం..

**మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్.**



చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తున్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి వీటన్నింటినీ జయించాలంటే మనసు స్థిరంగా ఉంచుకోవాల్సి ఉందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగా ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగి, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం.



# భారత్ జట్టు పాకిస్థాన్ వెళుతుందా?

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇంటర్నేషన్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ జట్టు క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొనేందుకు పాకిస్థాన్ వెళుతుందా లేదా అనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ విషయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కొత్త ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ తొందరలో ఒక క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వచ్చే వరాం దుబాయ్‌లో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో 2025లో పాకిస్థాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడుతుందా లేదా అనే విషయం గురించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ జైషాను పీసీబీ ఛైర్మన్ అడగనున్నట్లు సమాచారం. ఐసీసీ షెడ్యూల్ ప్రకారం పాకిస్థాన్ వేదికగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది.

ఇప్పటికే దీనిపై ఐసీసీ స్పష్టతనిచ్చింది. పాకిసాథన్‌లోనే ఈ టోర్నీని నిర్వహిస్తామని తేల్చిచెప్పింది. అయితే బీసీసీఐ మాత్రం పాక్‌లో పర్యటించేది లేదని తెగేసి చెబుతోంది. ప్రధానంగా సరిహద్దు సమస్యలు ఒక కొలిక్కి వచ్చేంత వరకూ దాయాది పాకిస్థాన్‌కు వెళ్లేది లేదని ఖరాకండీగా చెప్తోంది. దీంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. టీమిండియా జట్టు లేకపోతే టోర్నీ కళ తప్పడమే కాకుండా, లాభాల్లో భారీగా గండి పడే అవకాశం ఉండటంతో ప్రత్యమ్నాయ ఏర్పాట్ల దిశగా దృష్టిసారించింది. 2023 ఆసియా కప్ టోర్నీ సమయంలోనూ భారత్, పాకిస్థాన్ దేశాల క్రికెట్ బోర్డుల మధ్య ఇదే గొడవ జరిగింది. పాక్ వేదికగా ఆసియా కప్ నిర్వహిస్తే భారత్ జట్టు పాల్గొనేది లేదని బీసీసీఐ తేల్చిచెప్పింది. దీంతో హైబ్రిడ్ మోడల్‌లో భారత్ మ్యాచ్‌లన్నీ శ్రీలకం వేదికగా జరిగాయి. అచ్చం 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ కూడా అలాగే జరుగుతుందా అనేది ఉత్కంఠత కలిగిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా జరుగుతాయని సమాచారం. మొత్తం టోర్నీని తరలించడం కంటే భారత్ మ్యాచ్‌లు మాత్రమే దుబాయ్‌లో నిర్వహిస్తే సరిపోతుందని పాకిస్థాన్ క్రికెట్ బోరుడన భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## మరో ఘనత సాధించిన భారత్ యువ ఓపెనర్ జైస్వాల్



**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మరో ఘనత సాధించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో ఇరగదీసిన ఈ చిచ్చర పిడుగు ఫిబ్రవరి నెలకు గాను ప్లేయర్ ఆఫ్ ది మంత్ ఐసీసీ అవార్డును అందుకున్నాడు. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా క్రికెటర్ అనాబెల్ నథర్‌లాండ్ విజేతగా నిలిచింది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఏకైక టెస్టులో నథర్‌లాండ్ డబుల్ సెంచరీతో చెలరేగింది. దాంతో ఆమె యూఏఈ క్రికెటర్లను దాటేసి అవార్డును అందుకుంది. ఇక ఇండ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో 22 ఏండ్ల యశస్వీ పరుగుల వరద పారించాడు. రెండు డబుల్ సెంచరీలతో ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఓటింగ్‌లో కేన్ విలియమ్సన్, శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిస్సంకలను వెనక్కి నెట్టి మరీ యశస్వీ విజేతగా అవతరించాడు. కాగా యశస్వీ ఈ మధ్యే టెస్టుల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. తద్వారా చిన్న వయస్సులోనే ఈ మైలు రాయికి చేరిన రెండో భారత క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈ చిచ్చర పిడుగు 16 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా, మాజీ ఆటగాడు వినోద్ కాంబ్లీ 14 ఇన్నింగ్స్‌ల్లో వెయ్యి రన్స్ కొట్టాడు. నయా వాల్‌గా పేరొందిన ఛతేశ్వర్ పూజారా 18 ఇన్నింగ్స్‌లో వెయ్యి పరుగులతో మూడో స్థానానికి పడిపోయాడు.

# ఐపిఎల్ నుండి సూర్య ఔట్

## రిషభ్ పంత్ రీ ఎంట్రీ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్ ప్రారంభం కాకుముందు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. మ్యాచ్‌లకు దూరంగా ఉన్న రిషభ్ పంత్ భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇస్తుండగా, ఇదే సమయంలో టీ 20ల స్పెష లిస్ట్ సూర్యకుమార్ యాదవ్ వైదొలగుతున్నాడు. టీ 20 నెంబర్ వన్ బ్యాటర్, టీమిండియా సూపర్ స్టార్ సూర్యకుమార్‌యాదవ్ ప్రారంభ ఐపీఎలన మ్యాచ్‌లకు దూరం కానున్నారు. మొదటి రెండు మ్యాచ్‌కు ఈ టీ20 స్పెషలిస్ట్



అందుబాటులో ఉండడని తెలుస్తోంది. దీని ప్రకారం 24న గుజరాత్ టైటాన్స్‌తో తొలి మ్యాచ్, 27న సన్ రైజర్స్ హైదరాబాద్‌తో రెండో మ్యాచ్‌కు బెంచ్‌కు పరిమితం కాక తప్పదు. ఈ రెండు మ్యాచ్‌ల తర్వాత సూర్య అందుబాటులో ఉంటాడా అంటే అదీ చెప్పలేని పరిస్థితి. ఐపీఎల్ తర్వాత జూన్ 1 నుండి టీ 20 వరల్డ్ కప్ జరగనుంది. ఈ మెగా టోర్నీని దృష్టిలో పెట్టుకుని ఈ ముంబై బ్యాటర్‌కు రెస్ట్ ఇచ్చే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. అదే జరిగితే ముంబై ఇండియన్స్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలడం ఖాయంగా కనిపిస్తోంది. చీలమండ గాయంతో ఇబ్బంది పడిన సూర్య 2024 జనవరిలో సర్జరీ చేయించుకున్నాడు. ప్రస్తుతం ఎన్‌సిఎలో పునరావాసం పొందుతున్నాడు. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్ ఆడుతూ సూర్య గాయపడ్డాడు. ఈ క్రమంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టీ20 సరీస్‌కు దూరమయ్యాడు. మరోపక్క భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ రీ ఎంట్రీ విషయంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకోవడంతో బరిలోకి దిగనున్నాడు. ఇప్పటి వరకూ అతని ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తం చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చిన బీసీసీఐ ఎట్టకేలకు రీ ఎంట్రీకి అవకాశం కల్పించింది. పంత్ ఫిట్‌నెస్ విషయమై నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సిఏ) వైద్య బృందం ఇచ్చిన నివేదికను పరిగణలోకి తీసుకుంది. ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్‌కు ఇచ్చిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను ఆధారంగా చేసుకుని ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భారత్ జట్టులో స్థానం కల్పించింది. దీంతో పంత్ త్వరలోనే విశాఖపట్నంలో జరిగే ఢిల్లీ శిక్షణా శిబిరంలో టీమిండియా జట్టుతో కలువనున్నాడు.



# ఐపిఎల్ 2025కు మారనున్న జట్ల రూపురేఖలు

## 22 నుండి ఐపిఎల్ 2024 ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 సీజన్ 17 ప్రారంభానికి ముందు ఐపీఎల్ 2025కు సంబంధించి కీలక పరిమాణం చోటు చేసుకోబోతోంది. ఈ మ్యాచ్‌ల్లో అన్ని జట్ల రూపు రేఖలు మారనున్నాయి. ఐపీఎల్ 2025లో రిటైన్ చేసేది కేవలం నలుగురినే కావడం విశేషం. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ ప్రీమియర్ లీగ్ అధ్యక్షుడు అరుణ్ ధుమాల్ ధృవీకరించారు. ఐపీఎల్ 2025 కోసం మెగా ప్లేయర్ వేలం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే మెగా వేలానికి ముందు ఒక్కో ఫ్రాంచైజీకి ముగ్గురు లేదా నలుగురు ఆటగాళ్ల రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అంటే మొత్తం 25 మంది ఆటగాళ్లలో 21 మందిని జట్టు నుండి తప్పించాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా రిటైన్ చేసుకోవడానికి కొన్ని నియమాలు వర్తిస్తాయి. గతంలో ఉన్న ఐపీఎలన మెగా వేలం నిబంధనల ప్రకారం ఒక జట్టు నలుగురు ఆటగాళ్లను ఇక్కడ ఉంచుకోవాలంటే 42 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ముగ్గురుని రిటైన్ చేసుకోవాలంటే 33 కోట్ల రూపాయలు ఖర్చు తప్పనిసరి అవుతుంది. కేవలం ఇద్దరు ప్లేయర్లఉ మాత్రమే రిటైన్ చేసుకుంటే 24 కోట్ల రూపాయలు వ్యయం చేయాలి. ?ఇలా ఒక్కో ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 14 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే జాతీయ జట్టులో ఆడని ఆటగాడిని అట్టిపెట్టుకుంటే 4 కోట్ల రూపాయలు తప్పనిసరిగా ఇవ్వానే నిబంధన ఉంది. తదుపరి మెగా వేలానికి కూడా ఇదే నిబంధన వర్తించే అవకాశం ఉంది. ఇక్కడ నలుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటే మొదటి ఆటగాడికి 16 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 12 కోట్ల రూపాయలు, 3వ ఆటగాడికి 8 కోట్ల రూపాయలు, నాల్గవ ఆటగాడికి 6 కోట్ల రూపాయలు లభిస్తాయి. దీని ప్రకారం మొత్తం 42 కోట్ల రూపాయలు అవుతుంది. అలాగే ముగ్గురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ఆటగాడికి 15 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 11 కోట్ల రూపాయలు, మూడో ఆటగాడికి 7 కోట్ల రూపాయలు దక్కుతాయి. దీని ప్రకారం మొత్తం 33 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. అదే ఇద్దరు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకుంటే మొదటి ఆటగాడికి 14 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 10 కోట్ల రూపాయలు, చొప్పున మొత్తం 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అతేకాకుండా జాతీయ జట్టులో ఆడని ఒక్క ఆటగాడిని రిటైన్ చేసుకుంగే 4 కోట్ల రూపాయలు ఇస్తారు. అట్టిపెట్టుకున్న ఆటగాళ్లకు అందచేసిన మొత్తం వేలం నుండి తీసివేస్తుంటారు. అందువల్ల ఈ సారి ఐపీఎల్ ప్రదర్శనను బట్టి వచ్చే ఏడాది జట్టు నుండి ఎవరు ఎలిమినేట్ అవుతారనేది తేలిపోయే అవకాశం ఉంది.

**ఈ నెల 22 నుండి ఐపీఎల్ 2024**

కాగా ఈ నెల 22వ తేదీ నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ ఆరంభం కానుండగా, తొలి పోరు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఆర్సీబీ, సీఎస్‌కే జట్ల మధ్య జరగనుంది. ఐపీఎల్ 2024 ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. తదుపరి ఢిల్లీ జట్టు ఈ నెల 23న పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. తదుపరి 28న రాజస్థాన్ రాయల్స్‌తోను, 31న చెన్నై సూపర్ కింగ్స్‌తోను, ఏప్రిల్ 3న కోల్‌కతా నైట్ రైడర్స్‌తోను, 7వ తేదీన ముంబై ఇండియన్స్‌తోను మ్యాచ్‌లు జరగనున్నాయి. ఢిల్లీ జట్టు ఈ నెల 23న పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. తదుపరి 28న రాజస్థాన్ రాయల్స్‌తోను, 31న చెన్నై సూపర్ కింగ్స్‌తోను, ఏప్రిల్ 3న కోల్‌కతా నైట్ రైడర్స్‌తోను, 7వ తేదీన ముంబై ఇండియన్స్‌తోను మ్యాచ్‌లు జరగనున్నాయి.

# పేటిఎం బ్యాంకు సేవలకు కొన్ని రోజులే గడువు

**ముంబై, మార్చి 12:** పేటిఎంపేమెంట్స్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షలు మార్చి 15 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో కొన్ని రకాల సేవలు నిలిచిపోనున్నాయి. ఈ గడువును పొడిగించే ఉద్దేశమేదీ లేదని ఇప్పటికే ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్ల డించారు. ఒకవేళ మీరు ఇప్పటికే పేటిఎం పేమెంట్స్ బ్యాంకు సేవలను వినియోగిస్తుంటే, గడువు ముగియనున్న వేళ త్వరపడా ల్సిందే. మార్చి 15 తర్వాత పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతాలో గానీ, వాలెట్‌గానీ నగదును జమ/లోడ్ చేయలేరు. క్యాష్‌బ్యాక్‌లు, రిఫండ్లు కాకుండా ఇతరుల నుంచి నగదును కూడా అందుకోలే రు. ఒకవేళఎవరైనా శాలరీ కోసం పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతా ఇచ్చి ఉంటే, మార్చి 15 తర్వాత జమ చేయడం వీలుపడదు. కాబట్టి గడువులోగా మీ యజమానికి కొత్త బ్యాంకు ఖాతా ఇవ్వడం మంచిది. ఎల్‌పిజి సబ్సిడీ లేదా ఇతర ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలకు పేటిఎం పేమెంట్స్ ఖాతా ను ఇచ్చి ఉంటే వెంటనే మార్చుకోండి మార్చి 15 తర్వాత రాయితీలు, నగదు బదిలీలుఅందుకోవడం వీలు పడదు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకులో ఒకవేళ ఏదైనా నగదు ఉంటే మార్చి 15 తర్వాత కూడా విత్‌డ్రా లేదా ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. డెబిట్ కార్డును కూడా వినియోగించు కోవచ్చు. రిఫండ్లు, క్యాష్‌బ్యాక్‌లు, పార్టనర్ బ్యాంకుల నుంచి స్వీప్-ఇన్ సేవలు, వడ్డీ మొత్తాలు మార్చి 15 తర్వాత కూడా అనుమతిస్తారు. మీ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతా ఆటో డెబిట్‌కు లింక్ అయి ఉంటే అందులో ఉన్న బ్యాలెన్స్ పూర్తయ్యే వరకు వినియోగించుకోవచ్చు. మార్చి 15 తర్వాత కొత్తగా డిపా జిట్లు మాత్రం అనుమతించరు. కాబట్టి ప్రత్యామ్నాయం చూసు కోవాల్సిందే. ఒటిటి సబ్‌స్క్రిప్షన్‌కూ ఇదే నియమం వర్తిస్తుంది.



బ్యాలెన్స్ ఉన్నంత వరకు మాత్రమే ఆటో డెబిట్‌కు అనుమతి స్తారు. మార్చి 15 తర్వాత కొత్తగా లోడ్ చేయడం కుదరదు కాబట్టి ఆటో డెబిట్ లు నిలిచిపోయే ప్రమాదం ఉంది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వాలెట్‌లో ఒకవేళ నగదు ఉంటే దాన్ని వినియోగించుకోవచ్చు. కావాలను కుంటే విత్‌డ్రా లేదా వేరే బ్యాంకు అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు జారీచేసిన ఫాస్టాగ్‌లను కూడా బ్యాలెన్స్ ఉన్నంతవరకు వినియోగించుకోవచ్చు. ఆ తర్వాత ఫాస్టాగ్ చెల్లుబాటు కాదు. కాబట్టి కొత్త ఫాస్టాగ్ తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ ఫాస్టాగ్‌ను మూసివేయాలని భావిస్తే పేటిఎం పేమెంట్స్ బ్యాంకును అభ్యర్థించొచ్చు. రిఫండ్ కోరవచ్చు.

# ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరోసారి గడువు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియనుండడంతో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' (ఉడాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్‌చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. తొలుత 2023 మార్చి 15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడి, కిసాన్ ఫోటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టిసి, మార్క్ సీట్, పాన్/ఇ-ప్యాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించుకోవచ్చుని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.




# బైజూస్ ఉద్యోగుల వర్క్‌ఫ్రమ్ హోం!

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ ఆర్థిక కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ నెల ఉద్యోగుల వేతనాలు కూడా పూర్తిగా చెల్లించలేకపోయింది. అద్దె భారం భరించలేక తాజాగా దేశ వ్యాప్తంగా ఆఫీసులను కూడా ఖాళీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దాదాపు 15వేల మంది ఉద్యోగులను పూర్తిగా ఇంటి నుంచి పనిచేయమని ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి బెంగళూరులోని ప్రధాన కార్యాలయం మాత్రమే పనిచేస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కంపెనీ వర్గాలు వెల్లడించాయి. నిధుల కొరతతో సతమతమవుతున్న బైజూస్ గత కొన్నినెలలుగా అదే ఒప్పందాలను పునరుద్ధరించడం లేదని తెలుస్తోంది. క్రమంగా ఆఫీసులన్నింటినీ ఖాళీచేస్తూ వస్తోందని సమాచారం. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థుల కోసం కేటాయించిన ట్యూషన్ సెంటర్లు మాత్రం యథావిధిగా పనిచేస్తాయని వెల్లడించాయి. గత కొన్ని నెలలుగా బైజూస్ నిధుల కొరత ఎదుర్కొంటున్న విషయం విదితమే. దాదాపు 1.2 బిలియన్ డాలర్ల లోన్ విషయంలో రుణ దాతలతో న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోంది. మరోవైపు కంపెనీ




ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ దిగజారుతుండడంతో పలువురు ఇన్వెస్టర్లు తమ వాటాలను ఉపసంహరించుకుంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కంపెనీ బోర్డు డైరెక్టర్లుగా సిఇఒ రవీంద్రన్, ఆయన కుటుంబ సభ్యులను తొలగించేందుకు గత నెల ఇజిఎంలో మెజార్టీ వాటాదార్లు ఓటేశారు. మరోవైపు రవీంద్రన్ దేశం విడిచి వెళ్లకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆంక్షలు విధించింది.

# టాప్‌గేర్‌లో ప్యాసింజర్ వాహనాల సేల్స్

**ముంబై, మార్చి 12:** స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండడం వల్ల ఫిబ్రవరి నెలలో దేశీయ ప్యాసింజర్ వాహన అమ్మకాలు సంవత్సరానికి 11 శాతం పెరిగాయని సియామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. గత 54,584 యూనిట్లకు పెరిగింది. పెరుగుతున్న ఆదాయ పరిస్థితులకు అనుగుణంగా వాహనాల అమ్మకాల్లో వృద్ధి కనిపిస్తుంది.

యేడాది ఇదే నెలతో పోలిస్తే 3.7లక్షల యూనిట్ల అమ్మకాలు జరిగాయని ఇది 10.8శాతం వృద్ధి అని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేష్ మీనన్ అన్నారు. ఫిబ్రవరి నెలలో డీలర్లకు మొత్తం 3,70,786 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను అందించగా, గత యేడాది కాలంలో ఇది 3,34,790 యూనిట్లుగా ఉంది. ద్విచక్ర వాహనాల విషయానికి వస్తే గత నెలలో అమ్మకాలు 35శాతం పెరిగి 15,20,761 యూనిట్లకు చేరుకున్నాయి. ఇది గత యేడాది ఫిబ్రవరి నెలలో 11,29,661 యూనిట్లుగా నమోదైంది. మూడు చక్రాల వాహనాల పంపిణీ గత యేడాది ఫిబ్రవరిలో 50,382 యూనిట్లు కాగా, ఇప్పుడు అది


2023-24 మూడవ త్రైమాసికంలో దేశం మొత్తం బలమైన జిడిపి వృద్ధి ఆటో రంగానికి సహాయపడింది. ప్యాసింజన్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాల అమ్మకాలు గత యేడాదితో పోలిస్తే ఫిబ్రవరి 2024లో వృద్ధిని నమోదు చేశాయి. అయితే ఇదే సమయంలో వాణిజ్య వాహనాల అమ్మకాలు స్వల్పంగా క్షీణించినట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (సియామ్) అధ్యక్షుడు వినోద్ అగర్వాల్ తెలిపారు.

# వాణిజ్యం

# మిశ్రమంగా ముగిసిన స్టాక్ సూచీలు

## భారీగా నష్టపోయిన రియాల్టీ

**ముంబై, మార్చి 12:** బెంచ్‌మార్క్ స్టాక్ సూచీలు మిశ్రమంగా ముగిసాయి. మంగళవారం స్టాక్ ట్రేడింగ్‌లో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 3.095 పాయింట్లు ఎగువన ట్రేడింగ్ ముగిస్తే ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 165.32 పాయింట్ల ఎగువన స్థిర పడింది. నిఫ్టీ 22,335.70 పాయింట్ల వద్ద ట్రేడింగ్ నిలిపివేస్తే సెన్సెక్స్ 73,667.96 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగిచింది. నిఫ్టీ 0.54శాతం పెరిగింది. ఇంట్రాడేలో గరిష్టంగా 22,452.55 పాయింట్లవద్దకు కూడా చేరింది. ఒకదశలో 0.68శాతంపెరిగి 74,004.16 పాయింట్లకుసైతం చేరుకుంది. ఎంపిక చేసిన రంగాల్లోనే స్టాక్ పెరగడం కనిపించింది. ఐటిరంగంలో ఎంపికచేసిన స్టాక్స్‌లో కొనుగోళ్లు ఇంట్రాడేలో కనిపించాయి. ఇంట్రాడేలో టెక్నికల్‌గా బౌన్స్‌బ్యాక్ అయిన నిఫ్టీ, సెన్సెక్స్‌లు ప్రతిఘటనను చవిచూసాయి. 22,450/74000 వద్ద కొంతమేర సవరణ జరిగింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ వంటివి నిఫ్టీ50 సూచీలో లాభాలు ఆర్జించాయి. ఐటిసి లిమిటెడ్, భారతీయ స్టేట్‌బ్యాంకు, ఎల్‌అండ్‌టి, యాక్సిస్‌బ్యాంకు, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లు బెంచ్‌మార్క్ సూచీపై ఒత్తిడిని పెంచాయి. ఎన్‌ఎస్‌ఇలో 12 సెక్టార్లలో పదివరకూ క్షీణించాయి. నిఫ్టీ ఐటి సూచి మాత్రం పెరిగింది. రియాల్టీ రంగం భారీ నష్టాలను చవి చూసింది. ఇక బెంచ్‌మార్క్ బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచి 1.3శాతం, స్మాల్‌క్యాప్‌సూచి 2.11శాతం క్షీణించాయి. బిఎస్‌ఇలో 20 సెక్టార్లలో 19 సెక్టార్లుక్షీణించాయి. బిఎస్‌ఇ రియాల్టీ మూడు శాతం క్షీణించి అత్యధికంగా నష్టపోయిన రంగంగా నిలిచింది. బిఎస్‌ఇ టెక్ సూచి కొంతమేర లాభాల్లోనే ముగిసింది. మొత్తం 3220 స్టాక్స్ క్షీణించగా 675 కంపెనీల స్టాక్స్ కొంత లాభాల్లో నడిచాయి. 72 స్టాక్స్ మాత్రం యధాతథంగా స్థిరంగా కొనసాగాయి.




# పాపులర్ వెహికల్స్ ఐపిఒ షురూ..

**ముంబై, మార్చి 12:** కొచ్చి కేంద్రంగా పనిచేస్తున్న వాహన డీలర్ల సంస్థ పాపులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల 14 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని కంపెనీ రూ.280-295గా నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.602 కోట్లు సమీకరించనుంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,750తో 50 షేర్లను సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పబ్లిక్ ఇష్యూ పాపులర్ వెహికల్స్ రూ.250 కోట్లు కొత్త షేర్ల జారీ ద్వారా మరో రూ.352 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ కింద సమకూర్చుకోనుంది. కంపెనీ ఎండి నవీన్ ఫిలిప్ నేతృత్వంలోని ప్రమోటర్లు, కుత్తుకరణ్ ఫ్యామిలీ, బన్యన్ ట్రీ గ్రోత్ కేపిటల్ ఒఎఫ్‌ఎస్‌లో తమ వాటాల్లో కొంతభాగాన్ని విక్రయిస్తున్నారు. ఐపిఒలో అందుబాటులో ఉన్న షేర్లలో 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15 శాతం సంస్థాగతేతరఇన్వెస్టర్లకు, అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు 20శాతం కేటాయించింది. ఉద్యోగులకోసం 37,453షేర్లను రిజర్వ్ చేసింది. వారికి ప్రత్యేకంగా ఒక్కో షేరుపై రూ.28 రాయితీ ఇస్తోంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు పాపులర్ వెహికల్స్ వెల్లడించింది. ఈ కంపెనీని 1983లో స్థాపించారు. దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ డీలర్‌షిప్‌లను నిర్వహిస్తోంది. వాహన సర్వీసులను అందిస్తోంది.విడిభాగాల విక్రయం,సెకండ్‌హ్యాండ్ వాహనాలఅమ్మకాలు, డ్రైవింగ్ స్కూళ్లు, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్‌పాలసీల పంపిణీ వంటి వ్యాపారాలను కూడా నిర్వహిస్తోంది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 40శాతం పెరిగి రూ.4,892 కోట్లుగా నమోదైంది. పన్నేతర లాభం 90 శాతం పుంజుకొని రూ.64 కోట్లకు చేరింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.